అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 09-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 221 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



రజత నీరజ్

- జావెలిన్ త్రోలో మరో పతకం

పారిస్: భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్‌లో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. గురువారం అర్ధరాత్రి జరిగిన ఫైనల్‌లో నీరజ్ మొత్తం ఆరు ప్రయత్నాల్లో భాగంగా రెండో ప్రయత్నంలో జావెలిన్‌ను 89.45 మీటర్లు విసిరాడు. ఐదు ప్రయత్నాల్లో విఫలమయ్యాడు. పాక్ అథ్లెట్ నదీమ్ అర్షద్ 92.97 మీటర్లు విసిరి స్వర్ణం సాధించాడు. ఈ ఒలింపిక్స్‌లో ఇప్పటివరకు భారత్ మొత్తం ఐదు పతకాలు సాధించింది.

ప్రయివేటు స్కూళ్లు రెండోశనివారం సెలవివ్వాలి



- టీపీటీఎల్ఎఫ్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ డిమాండ్
- విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్యకు వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్ల రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ప్రయివేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్యను గురువారం హైదరాబాద్‌లో టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్‌కుమార్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్, నాయకులు సాయికిరణ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్ల రెండో శనివారం సెలవు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులను వాటిలో చేర్చుకోవద్దని పేర్కొన్నారు. వాటిలో ఉపాధ్యాయులు విరామం లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర పనులు ఇంటివద్ద కూడా చేస్తారని పేర్కొన్నారు. అధిక సిలబస్, హోం వర్క్‌తో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం సెలవును ప్రకటించాలని కోరారు.

కొన్ని పాఠశాలల యాజమాన్యాలు శనివారం రోజే పేరెంట్, టీచర్ సమావేశాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. అదనపు సంచాలకులు లింగయ్య సానుకూలంగా స్పందించారనీ, ఉత్తర్వులను జారీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

మానవ తప్పిదాల వల్లే ప్రకృతి విపత్తులు

- అభివృద్ధి పేరుతో అడవుల విధ్వంసం
- మైనింగ్, గాడి తప్పిన పర్యాటకంతోనే వాయనాడ్ విపత్తు
- పర్యావరణానికి లోబడే మూసీ ప్రాజెక్ట్ చేపట్టాలి
- ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి : రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానవ తప్పిదాల వల్లే, పర్యావరణ సమతుల్యం దెబ్బతిని ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "ప్రకృతి వైపరీత్యాలు, మానవ వైఫల్యాలు" అనే అంశంపై కోయ వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల నివారణకు ఏర్పాటు చేసిన గాడ్గిల్ కమిటీ నివేదికను అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కో ఆర్డినేటర్ ఎస్. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ఇష్టారాజ్యంగా చెట్లు నరికివేత, గుట్టలు, కొండలను ధ్వంసం చేయడం లాంటి చర్యల వల్ల అకాల వర్షాలు, భూ కంపాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ముందస్తు చర్యలు చేపట్టకుంటే ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, వాయనాడ్ లాంటి విపత్తులు పునరావృతమవుతాయని హెచ్చరించారు. పౌర సమాజం సైతం పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ లుబ్నా సర్వత్ మాట్లాడుతూ నాగరికత పేరుతో మనిషి సృష్టిస్తున్న విధ్వంసం పర్యావరణానికి పెను సవాలుగా మారిందని పేర్కొన్నారు. మూసీ రివర్ ప్రాజెక్ట్ నగరానికి శాపంగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. పర్యావరణానికి లోబడి మూసీ అభివృద్ధిని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దామగుండంలో చేపట్టనున్న నేవీ రాడార్ కేంద్రం కోసం 11 లక్షల చెట్లను నరికేయనున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రాడార్ కేంద్రం నిర్మాణంతో తెలంగాణకు నష్టమని చెప్పారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సోమ మార్ల మాట్లాడుతూ మనుషులు చేస్తున్న తప్పిదాల వల్ల వాతావరణంలో అనేక మార్పులొచ్చాయని వ్యాఖ్యానించారు. 60 ఏండ్ల క్రితం 281 శాతం ఉన్న కార్బండయాక్సైడ్, 2022 కల్లా 421 శాతానికి పెరిగిందని తెలిపారు. ఫలితంగా భూతాపాలు పెరిగి సముద్రాలు వేడెక్కడం వల్ల మంచు పర్వతాలు కరిగి పోతున్నాయని పేర్కొన్నారు.

ఈ పరిణామం భవిష్యత్ ప్రపంచానికి ప్రమాదంగా మారే అవకాశముందని హెచ్చరించారు. పర్యావరణ పత్రిక సంపాదకులు డాక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ అభివృద్ధి, మైనింగ్ కోసం అడవులను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేయడం లాంటి చర్యలతో ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని విశ్లేషించారు. రాజ్యాంగం ప్రకారం 1/3 ఉండాల్సిన అడవులు క్రమంగా తగ్గుతున్నాయని పేర్కొన్నారు. వాయనాడ్ లాంటి విపత్తులు సంభవించినప్పుడే ప్రభుత్వాలు కంటి తుడుపు చర్యలు చేపడుతున్నాయని విమర్శించారు. ప్రముఖ పర్యావరణ వేత్త టి. ఇంద్రసేనారెడ్డి, ప్రొఫెసర్ బిఎన్. రెడ్డి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

'వాయనాడ్'కు అండగా డీవైఎఫ్ఐ

- సేవాగుణంతో ముందుకెళ్తున్న సభ్యులు
- నిధుల సేకరణకు కూలీ పనులు
- నిర్వాసితులకు ఇండ్లు నిర్మించేందుకు ప్రత్యేక డ్రైవ్
- సాయం, సహాయంలో ఆదర్శంగా నిలుస్తున్న కార్యకర్తలు

తిరువనంతపురం : ప్రకృతి ప్రకోపానికి బలైన కేరళలోని వాయనాడ్‌కు డీవైఎఫ్ఐ కార్యకర్తలు అండగా నిలుస్తున్నారు. సేవాభావంతో ముందుకెళ్తున్నారు. గతనెల 30న కొండచరియలు విరిగిపడిన మరుసటి రోజు నుంచే సహాయక చర్యల్లో డీవైఎఫ్ఐ రంగంలోకి దిగింది. 'వాయనాడ్ పునర్నిర్మాణ' డ్రైవ్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా నిర్వాసితులకు ఇండ్లు నిర్మించటం కోసం నిధుల సేకరణకు దిగింది. ఇందు కోసం డీవైఎఫ్ఐ కార్యకర్తలు కూలీ పనులు చేస్తున్నారు. పలు కష్టమైన పనులు చేస్తూ నిధుల సేకరణ నిర్వహిస్తున్నారు. ఈ డ్రైవ్‌కు కేరళలో మంచి ఆదరణ లభించింది.గతనెల 30న వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన మరుసటి రోజు నుంచే డీవైఎఫ్ఐ సభ్యులు డ్రైవ్‌ను ప్రారంభించారు. వాస్తవానికి 25 ఇండ్ల నిర్మాణానికి తగినంత డబ్బును సేకరించాలని డీవైఎఫ్ఐ ప్రణాళిక వేసింది. "కానీ ఆశ్చర్యకరంగా, కనీసం 50 ఇండ్లు నిర్మించటానికి తగినంత డబ్బు సమకూరింది. మా కార్యకర్తలు కూడా విరాళాలు ఇస్తున్నారు. కూలి పనులకు వారి వద్దకు వెళ్ళినప్పుడు అదనపు వేతనాలు చెల్లిస్తున్న సాధారణ ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనకు ధన్యవాదాలు" అని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వి.కె. సనోజ్ అన్నారు. కోవిడ్ -19 మహమ్మారి సమయంలోనూ డీవైఎఫ్ఐ పలు పనులు చేసి నిధులను సేకరించింది. "కానీ ఈసారి మేము ఇండ్లు శుభ్రం చేయటం, కార్లు కడగటం, టీ దుకాణాలు నడపటం వంటి పనులనూ చేయటం ద్వారా నిధుల సేకరణ మార్గాలను అన్వేషించాం" అని సనోజ్ చెప్పారు. చాలా మంది డీవైఎఫ్ఐ కార్యకర్తలు అధీకృత కలప లాగర్‌లలో కూడా పని చేస్తున్నారు. "ఇది పనికి సంబంధించినది కాదు. ఇది వయనాడ్‌లోని నిర్వాసితులకు వీలైనన్ని ఎక్కువ ఇండ్లను నిర్మించటానికి నిధులు సేకరణ మాత్రమే"అని ఆయన వివరించారు. ఉత్తరాన ఉన్న కాసర్‌గోడ్ జిల్లాలోని కన్హంగాడ్‌లోని ఒక టీ దుకాణం మంచి అందరినీ ఆకర్షిస్తున్నది. అయితే పలువురు బస్సు ఆపరేటర్లు తమ రోజువారీ సేకరణను డీవైఎఫ్ఐ వయనాడ్ పునర్నిర్మాణ డ్రైవ్‌కు విరాళంగా అందిస్తున్నారు. "మేము వయనాడ్ కోసం నిధులను సేకరిస్తున్నామని చెప్పినప్పుడు చాలా మంది బస్సు ప్రయాణికులు టిక్కెట్ ధర కంటే ఎక్కువ ఆఫర్ చేస్తున్నారు. చిన్న పిల్లలు తమ కిడ్డీ బ్యాంకులను విరాళంగా ఇస్తుండగా, చాలా మంది మహిళలు తమ బంగారు ఆభరణాలను విరాళంగా ఇచ్చారు. ఒక వ్యక్తి చనిపోయిన తన తల్లి ఆభరణాలను విరాళంగా ఇచ్చాడు"అని సనోజ్ తెలిపాడు.

కొనసాగుతున్న మలయాళ మాసం కర్కిడకలో ప్రధానంగా కన్నూర్, కాసర్‌గోడ్ జిల్లాల్లో కనిపించే తెయ్యం వేషధారణలో ఉన్న పిల్లలు కూడా స్థానికులు తమకు సమర్పించిన కానుకలను విరాళంగా అందించారు. "చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల పుట్టినరోజు వేడుకల కోసం కేటాయించిన డబ్బును విరాళంగా ఇచ్చారు. మరికొందరు తమ పిల్లల బంగారు ఉంగరాలను విరాళంగా ఇచ్చారు. వయనాడ్‌లో బాధప డుతున్న మా సోదరులకు సహాయం చేయటానికి కేరళ ఎలా స్పందిం చిందో చూడటం చాలా హృదయ పూర్వకంగా ఉన్నది "అని ఆయన అన్నాడు. దీంతో డీవైఎఫ్ఐ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తూ అందరి మన్ననలనూ పొందుతున్నదని సామాజిక కార్యకర్తలు అభినందిస్తున్నారు.

ఆ కాంట్రాక్టు అధ్యాపకులకు మరో కాలేజీలో వకాశమివ్వాలి

- ఇంటర్ విద్యా డైరెక్టర్ శృతి ఓజాకు టీజీజేఎల్ఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యలో అధ్యాపకులు, ఉద్యోగుల సాధారణ బదిలీలను పారదర్శకంగా నిర్వహించినందుకు ఇంటర్ విద్యా డైరెక్టర్ శృతిఓజాను టీజీజేఎల్ఏ-475 ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ నేతృత్వంలో గురువారం హైదరాబాద్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. డిస్టర్బ్ అయిన కాంట్రాక్ట్ అధ్యాపకులకు తిరిగి వేరే కళాశాలలో అవకాశం కల్పించాలని కోరారు.

గెస్ట్ లెక్చరర్లకు రెన్యూవల్‌ను వెంటనే పొడిగించాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చరిత్ర, పౌరశాస్త్రం సబ్జెక్టులను ప్రత్యేకంగా బోధించడానికి మంజూరు చేయాలని పేర్కొన్నారు. సాధారణ బదిలీల్లో అవకాశం రాని అధ్యాపకులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేయడానికి పోర్టల్ సౌకర్యం కల్పించాలని సూచించారు. సమస్యలు పరిష్కారానికి డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీజేఎల్ఏ నాయకులు రజియా సుల్తానా, సిలువేరు లింగమూర్తి, గణపతి, పాతూరు రాజిరెడ్డి,

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

9వ వార్షికోత్సవం

శుక్రవారం 09-08-2024

సంపుటి : 10 | సంచిక : 221 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

నిబద్ధత గల పత్రిక

దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ



సమాజంలో మార్పులు చోటు చేసుకుంటున్నట్టుగానే మీడియా రంగంలోనూ మార్పులు జరుగుతున్నాయి. ఇప్పుడంతా మీడియా గ్రూపులుగా విడిపోయింది. కొందరికే పరిమితమవుతోంది. ఇలాంటి సమయంలో ఇప్పటికీ ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ. అప్పుడు, ఇప్పుడు ఒకే విధానాన్ని, ఒకే సిద్ధాంతాన్ని నమ్మి పని చేస్తోంది. ప్రజల పక్షాన, ప్రజల కోసం, ప్రజలతో పని చేస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అయితే మీడియా కూడా చాలా విషయాలకు ప్రభావితమవుతున్న ప్రస్తుత తరుణంలో...15లో





అస్తమించిన అరుణతార

ముగిసిన బుద్ధదేవ్ ఎనభై ఏండ్ల ప్రస్థానం

- నిబద్ధత, నిరాడంబరతకు నిలువెత్తు రూపం
- రాష్ట్రపతి, ప్రధాని సహా ప్రముఖుల నివాళి
- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో విప్లవాంజలి
- సంతాప సూచికంగా సెలవు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం
- అధికార లాంఛనాలతో నేడు తుది వీడ్కోలు



కొల్‌కతా : ఓ శకం ముగిసింది. భారత రాజకీయ వినీలాకాశం నుండి ఓ ధృవతార రాలిపోయింది. ఐదు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితాన్ని గడిపి, 11 సంవత్సరాల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన సీపీఐ (ఎం) సీనియర్ నేత, బుద్ధదేవ్ భట్టాచార్య (80) ఇక లేరు. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన బుద్ధదేవ్ గురువారం ఉదయం 8.20 గంటలకు కొల్‌కతాలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధాప్య సంబంధమైన ఆరోగ్య సమస్యలతో, శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడుతున్నారు. అనేకసార్లు ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. రెండుసార్లు కోవిడ్ మహమ్మారి బారిన పడ్డారు. అనారోగ్యం కారణంగానే కొంతకాలం నుండి ప్రజా జీవితానికి దూరంగా ఉండిపోయారు. బుద్ధదేవ్‌కు భార్య మీరా, కుమార్తె సుచేతన ఉన్నారు. బుద్ధదేవ్ మరణ వార్తను సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సలీం ధృవీకరించారు. బుద్ధదేవ్ భౌతికకాయాన్ని పరిశోధనల నిమిత్తం ఆయన కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఎన్‌ఆర్‌ఎస్ వైద్య కళాశాల, ఆస్పత్రికి అందజేస్తారు. బుద్ధదేవ్ 2000వ సంవత్సరం నుంచి 2011 వరకూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ఏడవ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. బెంగాల్‌ను పాలించిన చిట్టచివరి వామపక్ష ముఖ్యమంత్రి భట్టాచార్యే. అప్పటి వరకూ ఆ రాష్ట్రాన్ని 34 సంవత్సరాల పాటు వామపక్ష ప్రభుత్వమే పరిపాలించింది. వయోభారం కారణంగా బుద్ధదేవ్ 2015లో సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో నుంచి, కేంద్ర కమిటీ నుండి తప్పుకున్నారు. ఆ తర్వాత మూడు సంవత్సరాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ బాధ్యతలను కూడా వదులుకున్నారు. గత కొంతకాలంగా ఆయన ప్రజల్లోకి కూడా రావడం లేదు. దక్షిణ కొల్‌కతాలోని పామ్ అవెన్యూలో రెండు గదుల ప్రభుత్వ ఫ్లాటులోనే కాలం గడిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆయన చిట్టచివరిసారిగా ప్రజల ముందుకు వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. బ్రిగేడ్ పరేడ్ మైదానంలో జరిగిన లెఫ్ట్ ఫ్రంట్ ర్యాలీకి ఆక్సిజన్ సాయంతో వచ్చి పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరిచారు.

పార్టీలో కీలక బాధ్యతలు

బుద్ధదేవ్ 1944 మార్చి 1వ తేదీన ఉత్తర కొల్‌కతాలోని బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. శైలేంద్ర ...8లో

విలువలతో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం



విలువలతో కూడిన రాజకీయాలకు బుద్ధదేవ్ నిలువెత్తు నిదర్శనం. బెంగాల్ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరకాలం గుర్తుంటుంది.

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అంకితభావంతో సేవలు



రాష్ట్రానికి బుద్ధదేవ్ అంకితభావంతో సేవలు అందించారు.ఆయన లేని లోటు తీరనిది.

- ప్రధాని మోడీ

నిబద్ధత కలిగిన నేత

బుద్ధదేవ్ భట్టాచార్యకు సీపీఐ(ఎం) విప్లవాంజలి

న్యూఢిల్లీ : సీపీఐ(ఎం) నేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది. ఆయన వయస్సు 80 సంవత్సరాలు, కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. 1966లో ...8లో

తమ్మినేని సంతాపం



బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం ప్రకటించారు. బెంగాల్ సీఎంగా ప్రజలకు మేలు చేసేందుకు అనేక సంస్కరణలను అమలు చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం కమ్యూనిస్టులకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.



హాకీలో అదరహో..

- వరుసగా రెండో ఒలింపిక్స్‌లోనూ కాంస్యం
- ఉత్కంఠపోరులో స్పెయిన్‌పై 2-1గోల్స్‌తో భారత్ గెలుపు..గోల్‌కీపర్ శ్రీజేశ్ గుడ్‌బై

వివరాలు 16లో..

వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

ప్రతిపక్షాల ఆందోళనతో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి..



- లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- ముక్తకంఠంతో వ్యతిరేకించిన ప్రతిపక్ష ఇండియా ఫోరం
- బిల్లుకు మద్దతిస్తాం : టీడీపీ ఎంపీ జీఎం హరీశ్
- బిల్లుకు వ్యతిరేకం : వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధ, ముస్లీం వ్యతిరేక, విభజన రాజకీయాల్లో భాగమని ప్రతిపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. దీంతో ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపింది. ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీ పరిశీలిస్తుంది. గురువారం లోక్‌సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్య కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, ముస్లీంవ్యాస్ వక్ఫ్ (రీఫిల్) బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాల ఇండియా ఫోరం ముక్తం కంఠంతో వ్యతిరేకించాయి. ఏపీకి చెందిన వైసీపీ బిల్లును వ్యతిరేకించగా, టీడీపీ బిల్లుకు మద్దతునిచ్చింది. "ఈ బిల్లు రాజ్యాంగాన్ని ఉల్లం ఘిస్తోంది. సమాఖ్య వాదానికి వ్యతిరేకం. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపాలి. భూమి రాష్ట్ర జాబితాకు సంబంధించినది. కానీ కేంద్రం బిల్లు ప్రవేశపెడుతోంది. అలాగే బిల్లు ప్రకారం ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డులో ముస్లీం యేతరులు కూడా సభ్యులుగా ఉంటారని పేర్కొన్నాయి. ఇది దారుణం" అని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించలేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అందరికీ ఒకేలా ఉండాలని, మతాలవారీ న్యాయం ఉండదని అన్నారు. ఈ బిల్లుతో ఎవరి హక్కులను హరించడం లేదని, ముస్లిం సమాజంలో అందరికీ హక్కులు కల్పించే ఉద్దేశంతో ఈ సవరణ బిల్లు తీసుకొస్తున్నామన్నారు. బిల్లుపై సంప్రదింపులు చేయకుండా, ఏకపక్షంగా తీసుకొచ్చారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2014 తరువాత వక్ఫ్ బోర్డు ...7లో

హైదరాబాద్‌లో చార్లెస్ స్క్వాబ్

నూతన టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్



- సీఎం రేవంత్‌తో డల్లాస్‌లో కంపెనీ ప్రతినిధుల చర్చలు
- ఇప్పటి వరకూ పది సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు సంబంధించి ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో తన టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. మన దేశంలో ఆ కంపెనీ నెలకొల్పబోయే మొదటి సెంటర్ ఇదే కానుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో ఈ మేరకు ఆ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా, ఇతర ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వారు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఆ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి హామీనిచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని తెలిపారు. కాగా టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన తుది అనుమతుల కోసం చార్లెస్ స్క్వాబ్ ఎదురు చూస్తోంది. ఇందుకోసం త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపిస్తామని హోవార్డ్, రామ బొక్కా తెలిపారు. తమ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని దృష్టిని ఆకర్షిస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. సంస్థకు సహాయ సహకారాలను అందిస్తామంటూ హామీనిచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్ తన అమెరికా పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటి వరకూ మొత్తం పది సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు.

ఒప్పందాల వివరాలు

1) కాగ్నిజెంట్‌తో.. అమెరికా తర్వాత హైదరాబాద్‌లోనే అతి పెద్ద క్యాంపస్, దాదాపు 15 వేల ఉద్యోగాలు
2) వాల్ష్ కార్రా హోల్డింగ్స్‌తో... టీ-హబ్‌లో ఐదు మిలియన్ డాలర్ల పెట్టుబడులు, అభివృద్ధి చెందుతున్న తెలంగాణ స్టార్టప్‌లలో 100 మిలియన్ల పెట్టుబడి
3) ఆర్సీసీఎంతో... దాదాపు 500 హై-ఎండ్ టెక్ ఉద్యోగాలు
4) స్వచ్ఛ్ బయోతో...రూ.1000 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు
5. ట్రైజిన్ టెక్నాలజీస్‌తో... హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్ డెలివరీ సెంటర్ ఏర్పాటు, దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు
6) హెచ్‌సీఏ హెల్త్‌కేర్‌తో... నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరణ
7) కార్నింగ్‌తో...గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే...15లో

నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందివ్వాలి

పెట్టుబడుల రాకలో మెరుగైన విద్యుత్ సరఫరా



త్వరలో విద్యుత్ శాఖలో పదోన్నతులు, బదిలీలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో విద్యుత్ శాఖలో పదోన్నతులు, బదిలీలు చేపడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. విద్యుత్ శాఖలో ఏడెనిమిదేండ్లుగా పదోన్నతులు లేక చాలా మంది ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. ఈ విషయంలో చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్టు వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్‌లో అన్ని రంగాలకు నిరంతర విద్యుత్ అందివ్వాలని ఆదేశించినట్టు చెప్పారు. హైదరాబాద్‌కు అనేక మల్టీలెవల్ సంస్థలు వస్తున్నాయని అన్నారు. ఆ కంపెనీలతో పాటు ప్రజలకు అంతరాయం లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అమెరికా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,...15లో

సుంకిశాలలో పెను ప్రమాదం

కుప్పకూలిన రక్షణ గోడ

- సొరంగాన్ని ఓపెన్ చేయడంతో ఘటన
- గేటును తన్నుకొని ఉవ్వెత్తున దూసుకొచ్చిన సాగర్ జలాలు
- నీటిలో మునిగిన రూ.25 కోట్ల మిషన్లు
- రూ.100 కోట్లకు పైగా నష్టం!..
- తప్పిన పెను ప్రమాదం
- ఈ నెల ఒకటిన జరిగినా గుట్టుగా ఉంచిన జలమండలి



వివరాలు 6లో

దంగల్‌కు అల్విదా

రెజ్లింగ్‌కు వినేశ్ ఫొగట్ వీడ్కోలు
11 ఏండ్ల ఉజ్వల కెరీర్‌కు గుడ్‌బై

నవతెలంగాణ-పారిస్ : ప్రపంచ రెజ్లింగ్ శిఖరం, భారత క్రీడా దిగ్గజం వినేశ్ ఫొగట్ (29) అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికింది. రికార్డు స్థాయిలో మూడోసారి ఒలింపిక్స్‌లో పోటీపడిన వినేశ్ ఫొగట్.. పారిస్‌లో పసిడి స్వప్నం విషాదాంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. 100 గ్రాముల అధిక బరువు కారణంగా మహిళల 50 కేజీల విభాగం ఫైనల్లో తలపడేందుకు వినేశ్ ఫొగట్‌పై అనర్హత వేటు పడగా.. ఆ మరునాడు సోషల్ మీడియా వేదికగా వీడ్కోలు నిర్ణయాన్ని వెల్లడించింది. 11 ఏండ్ల సుదీర్ఘ రెజ్లింగ్ కెరీర్‌లో అసమాన విజయాలు సొంతం చేసుకున్న వినేశ్ ఫొగట్.. ఒలింపిక్ పసిడి స్వప్నం ఛిద్రం కావటంతో గుడ్‌బై నిర్ణయాన్ని తీసుకుంది. మూడు ఒలింపిక్స్‌లో పోటీపడిన భారత తొలి మహిళా రెజ్లర్‌గా, ఆసియా క్రీడల్లో పసిడి నెగ్గిన భారత తొలి మల్లయోధురాలిగా, ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో మల్టిపుల్ పతకాలు సాధించిన ఏకైక భారత కుస్తీ యోధురాలిగా అసమాన ఘనతలు సాధించిన వినేశ్ ఫొగట్.. కెరీర్ భీకర దశలో వీడ్కోలు ప్రకటించటం బాధాకరం.



వినేశ్ ఫొగట్ మెడల్స్

ఒలింపిక్స్ : పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో అడుగు (స్పోర్ట్స్ ఆర్బిట్రేషన్ కోర్టు జోక్యంతో సిల్వర్ లభించే అవకాశం)
ప్రపంచ చాంపియన్‌షిప్స్ : 2019, 2022 వరల్డ్స్‌లో కాంస్య పతకాలు
ఆసియా క్రీడలు : 2018లో స్వర్ణం, 2014లో కాంస్య పతకం
కామన్‌వెల్త్ క్రీడలు : 2014, 2018, 2022లలో పసిడి పతకాలు ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్ : 2014, 2016, 2019, 2020లో కాంస్యం. 2015, 2017, 2018లో సిల్వర్. 2021లో స్వర్ణం.



అవార్డులు

- 2016లో అర్జున అవార్డు
- 2020లో ఖేల్‌రత్న పురస్కారం
- 2019 లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డు
- 2022 బిబిసి స్పోర్ట్స్‌ఉమెన్ ఆఫ్ ది ఇయర్‌గా నామినేట్

ప్రజా రవాణా పెంచాలి

బస్సుల కొనుగోలుకు వెంటనే బడ్జెట్ కేటాయించాలి

- మెట్రో రైలు బోగీలు, ఎంఎంటీఎస్ రైళ్ల ట్రిప్పుల పెంచాలి, సమయపాలన పాటించాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్‌భవన్ ఎదుట ధర్నా
- ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌కు వినతిపత్రం

వివరాలు 15లో





దళిత సమస్యలపై పోరు..

రాష్ట్ర అసెంబ్లీ, గవర్నర్ల కార్యాలయాలకు మార్చ్

సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు ఆందోళన : దళిత హక్కుల సమన్వయ కమిటీ పిలుపు 8లో..

అడవి బతుకుల్లో వెలుగులేవీ..?

ఏండ్లు గడుస్తున్నా అవే జీవన స్థితిగతులు

కాలం మారుతున్నా..ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసీల జీవితాల్లో మాత్రం మార్పులు రావడం లేదు. ఈ దేశ మూలవాసులుగా పిలిచే ఆదివాసీల ఆర్థిక స్థితిగతులు మారడం లేదు. అప్పటికీ.. ఇప్పటికీ ఆదివాసీ గూడేలు కనీస వసతులకు నోచుకోవడం లేదు. వారి అభివృద్ధి కోసమే ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటు చేసినా పురోగతి కనిపించడం లేదు. అత్యవసర సమయాల్లో కనీసం అంబులెన్స్ వెళ్లలేని దుస్థితి ఉంది. ఆదివాసుల జీవనోపాధి కోసం అందించే ట్రైకార్ నిధులు పైరవీకారులకే చెందుతున్నాయి తప్ప అర్హులదరికీ చేరడం లేదని ఆదివాసీ సంఘాల నేతలు ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీల స్థితిగతులపై ప్రత్యేక కథనం..

- గ్రామాలకు రోడ్లు, వంతెనలే లేవు
- అత్యవసరంలో అంబులెన్సులూ వెళ్లలేని దుస్థితి
- ఐటీడీఏ ఉన్నా అభివృద్ధిలో కనిపించని పురోగతి
- చట్టాల అమల్లోనూ తీవ్ర అలసత్వం
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అడవులతోపాటు అత్యధికంగా ఆదివాసులు ఉన్నారు. ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వం 1970లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించడం, గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులతో...15లో



మధ్య ప్రాచ్యంలో ఆయుధ మోహరింపు!

సంపాదకీయం

ఇజ్రాయిల్ దాని దుర్మార్గాలకు నిస్సిగ్గుగా వత్తాసు పలకటమే కాదు, సాయుధ రక్షణకు నౌకా, వైమానిక దళాలను రప్పిస్తూ ఆయుధాలను తరలిస్తున్న అమెరికా చర్యలతో మధ్య ప్రాచ్యంలో ఎప్పుడైనా ప్రాంతీయయుద్ధం తలెత్తే ప్రమాదం కనిపిస్తోంది.ఈ దుష్ట కూటమిని ఎదుర్కొనేందుకు ఇరాన్ దానికి మద్దతుగా ఉన్న సాయుధశక్తులు కూడా సిద్ధంగాక తప్పని స్థితి. హమాస్ నేత హనీయేను ఇరాన్ గడ్డమీద, హిజబుల్లా కమాండర్ ఫాద్ షుకుర్‌ను లెబనాన్‌లో హత్య కావించటం రెచ్చగొట్టే కుట్రలో భాగం తప్ప మరొకటి కాదు. దానికి తగిన ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్, హిజబుల్లా ప్రకటించింది. తమ మీద దాడి చేసి పౌరులను హతమార్చిన హమాస్ సాయుధులను అణచివేసి కొద్ది గంటల్లోనే బంధీలుగా ఉన్న తమవారిని విడిపించుకు పోతామని ఇజ్రాయిల్ ప్రకటించి పది నెలలు దాటింది. రోజు రోజుకూ ఆసుపత్రులు, శరణార్థి శిబిరాలలో తలదాచుకుంటున్న నిరాయుధుల మీద మారణ కాండ సాగించటం తప్ప హమాస్ సాయుధులను పట్టుకున్న జాడలేదు. 'ఒక వీరుడు మరణిస్తే ఉద్భవింతురు వేయిమంది' అన్నట్లుగా కొంత మంది హమాస్ నేతలను హతమార్చినా నాయకులు పుట్టుకువస్తూనే ఉన్నారు.

తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడు వస్తాడు. గాజా, లెబనాన్, ఎమెన్ వైపుల నుంచి ఒకేసారి పాలస్తీనా మద్దతుదారులు దాడులకు దిగితే తమ పరిస్థితి ఏమిటని ఇజ్రాయిల్ సాధారణ పౌరులు కూడా నిద్రపట్టని రాత్రులు గడుపుతున్నారు. దానికి నెతన్యాహు ఆ నరరూపరాక్షసుడికి మద్దతు ఇస్తూ కొట్టండి, చంపండి అంటున్న జో బైడెన్ వంటి అపరమానవతావాదులు తప్ప మరొకరు కాదు. అందువలన ఇజ్రాయిలీలు కూడా తమ మిలిటరీ జరుపుతున్న దారుణాలను ఖండించాల్సిన అవసరం ఉంది.



హనియే హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రకటించినప్పటి నుంచి మధ్యధరా సముద్రం, ఎర్ర సముద్రం ప్రాంతాల్లోకి అమెరికా విమానవాహక యుద్ధ నౌకలు, ఖండాంతర క్షిపణులను ప్రయోగించే ఆధునిక యుద్ధనౌకలు, ఫైటర్ జెట్లను పెద్దఎత్తున తరలిస్తున్నది. అందువలన ఇరాన్ కూడా తన జాగ్రత్తల్లో తానుంది. రక్షణరంగంతో సహా గతంలో రష్యాతో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు ఆయుధాలు, రక్షణ వ్యవస్థలను దిగుమతి చేసుకుంటున్నది. గతంలో ఇరాన్‌కు అందచేసిన రక్షణ వ్యవస్థలను ఇజ్రాయిల్ వమ్ము చేసిందని, మరోసారి వాటిని ఇచ్చి ఎందుకు పరువును ఫణంగా పెట్టుకుంటారంటూ పశ్చిమ దేశాల వ్యాఖ్యాతలు కొందరు రష్యా మంచిని కోరుకుంటున్నట్లు ఫోజు పెడుతున్నారు. పదినెలలైనా హమాస్‌ను పట్టుకోలేక పసిపిల్లల ను, మహిళల మీద ప్రతాపం చూపుతున్నారు. వారికి తానతందానా అంటు న్నారు సిగ్గులేదా, మానవత్త కబుర్లు చెబుతున్నారు, మీకేం పోయేకాలం వచ్చిందని అదే వ్యాఖ్యాతలు ఇజ్రాయిల్‌కు, అమెరికాకు ఎందుకు గడ్డిపెట్టటం లేదు.పాలస్తీనాపౌరుల న్యాయమైన డిమాండ్లకు గతంలో మద్దతిచ్చిన కొన్ని ఇరుగుపొరుగు దేశాలు మధ్యలో వదిలేసి అమెరికా చంకనెక్కి ఇజ్రాయిల్‌తో యుగళగీతాలు పాడుతున్నప్పటికీ మాతృభూమి కాంక్ష తగ్గలేదు.

యూదు దురహంకారులు, మిలిటరీ దాడుల మధ్య పుట్టి పెరుగుతున్న వారికి శాంతియుత పరిస్థితి అంటే ఎలా ఉంటుందో తెలియదంటే అతిశయోక్తి కాదు. ఆత్మగౌరవంతో మాతృభూమిలో బతకటమా లేక వీరమరణం పొందటమా అన్నదే తప్ప వారికి మరొకటి తెలియదు. గాజాలో తమ పిల్లలు, మహిళలను హతమారుస్తున్నా, నివాసాలను నేలమట్టం గావిస్తున్నా వెన్ను చూపటం లేదు, వెనక్కు తగ్గటం లేదు.తమ నేతలు కొందరిని దొంగదెబ్బతీసి చంపినా పిరికిబారటం లేదు.

పాలస్తీనా మహత్తర లక్ష్యం కోసం పోరాడుతున్నవారికి మద్దతుగా ఉన్న ఇరాన్ మీద, దానికి వెన్నుదన్నుగా ఉంటున్న రష్యా మీద పశ్చిమదేశాలు ఏదో ఒకసాకుతో ఆంక్షలు అమలు చేస్తున్నప్పటికీ అవి వెంట్రుకతో సమానమన్నట్లుగా ఆ దేశాల నేతలు ముందుకు పోతున్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దగ్గర ఆధునిక ఆయుధాలు ఉండవచ్చు. గాజాలో హమాస్ దాదాపు ఆరువందల కిలోమీటర్ల మేర సొరంగాలు తవ్వుతున్నా, నలభైవేల మంది విముక్తి యోధులను తయారు చేస్తున్నా పసిగట్టలేకపోయారు. ఆ సొరంగాల్లో బందీలుగా ఉన్న తమ వారి ఆచూకీ కనుగొనేందుకు అవేమీ పనికిరాలేదు. తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడు వస్తాడు. గాజా, లెబనాన్, ఎమెన్ వైపుల నుంచి ఒకేసారి పాలస్తీనా మద్దతుదారులు దాడులకు దిగితే తమ పరిస్థితి ఏమిటని ఇజ్రాయిల్ సాధారణ పౌరులు కూడా నిద్రపట్టని రాత్రులు గడుపుతున్నారు. దానికి నెతన్యాహు ఆ నరరూపరాక్షసుడికి మద్దతు ఇస్తూ కొట్టండి, చంపండి అంటున్న జో బైడెన్ వంటి అపరమానవతావాదులు తప్ప మరొకరు కాదు. అందువలన ఇజ్రాయిలీలు కూడా తమ మిలిటరీ జరుపుతున్న దారుణాలను ఖండించాల్సిన అవసరం ఉంది. మధ్య ప్రాచ్యంలో మంటలు చెలరేగితే వాటికి వారూ మాడి మసికావాల్సిందేనని గుర్తించటం అవసరం.

వాన బుగులు

వానొస్తుందంటేచాలు
మా వాడల పొంటి
గుడిసెకున్న తాటాకు మట్టలు
కొట్టుకపోతాయని దిగులు
తడిసిన మట్టిగోడలు కూలిపోయి
పసికందులు మరణిస్తారనీ బుగులు

వానొస్తే..మట్టిమిద్దెలమీద గడ్డినిదీసి
కొట్టుకపోయిన మట్టిని
గంపలకొద్ది మోసుకొచ్చి
ఒరిగిన కట్టెవాట్లకు
దూలాలను అనిచ్చి
ఇంటిని కాపాడుకోవాలనే పేదోడి
కన్నీటి కావ్యం

మధ్యరాత్రి వానకు
బొట్లు బొట్లుగా ఇల్లు కారుతుంటే
తలెలు, గ్లాసులు,
గిన్నెలు నిండిపోయినాక



దోసిలినింపి వాననీటిని
పారబోస్తుంటే
నిద్రబోని దినంగా మా గుండెల్లో
గుర్తుండే రాత్రి కథ

వానలో పచ్చికట్టెలను
మట్టిపొయ్యిలపెట్టి
ఊది ఊది ఊపిరంత పొగొట్టుకొని
పిడికెడు బువ్వవండి ఇంటంతమంది
కడుపు నింపాలని పడే ఎందరో
తల్లుల దీనత్వం

జడివానలోనే
గోనె కొప్పెరను తగిలించుకొని
సేన్ల తుమ్మకొమ్మలకింద కట్టేసిన
ఎద్దులకు ఏ ఉరుము పడి
ఏమౌతుందోననీ
భయపడి ఇంటికి
తీసుకొచ్చే రైతన్నల వేదన

వాన..బయటొక్కటే కాదు
పేదోడి లోపల, లోలోపల
ఎప్పటికీ ఎడతెగని వాన
కురుస్తనే ఉంటది...

-అవనిశ్రీ
9985419424

2014-2024 రాజ్యాంగ విధ్వంసక దశాబ్ది



డాక్టర్ దేవరాజు మహారాజు

మాజీ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గతంలో ఎమెర్జెన్సీ ప్రకటించిన రోజును, అంటే జూన్ 25ను రాజ్యాంగ హత్యాదినం (సంవిధాన్ హత్యా దివస్) అని అంటున్నాడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బీజేపీ పాలనలో జరిగిన అరాచకాలను గుర్తుచేసుకుంటూ 'రాజ్యాంగ విధ్వంసక దశాబ్ది (2014-2024)గా ఈ దేశ ప్రజలు గుర్తించారు. ఇక రోడ్డు మీదికి వచ్చి నిరసనలు తెలియజెయడమే తరువాయి. అది త్వరలో జరుగుతుందని ఆశిద్దాం! గోది మీడియాలో హెడ్ లైన్స్ కోసం మోడీ-షాలు తాపత్రయపడడం ఈ ప్రకటనలో కనిపిస్తుంది తప్ప, 'సంవిధాన్ హత్యాదివస్'లో పసలేదు. పైగా 'హత్య' అనేది మోడీ, షాలకే కాదు, బీజేపీ-ఆరెస్సెస్ వారికి చాలా ఇష్టమైన పదం. ఒక్కసారి గతంలోకి చూడండి తెలుస్తుంది. జాతిపిత గాంధీని హత్యచేసిన వారెవరూ? వారి నాయకుడే అయిన దీన్ దయాళ్ ముఖోపాధ్యాయను మట్టుబెట్టింది ఎవరో తెలుసుకోండి. జస్టిస్ లోయ హత్య గురించి తెలుసుకోండి. కొన్ని కొన్ని హత్యల వివరాలు బయటపడవు కానీ, హత్య అనేది ఆరెస్సెస్-బీజేపీలకు చాలా ప్రీతిపాత్రమైన పదం. అలాంటిది నిర్వహించడం కూడా బహుశా వారికి వారి శాఖల్లో తర్ఫీదు ఇస్తారేమో! సంవిధాన్ హత్యా దివస్ - ప్రకటించగానే, ఉద్ధవ్ ఠాక్రే గ్రూపు శివసేన నాయకుడు సంజయ్ రౌత్ ఇలా అన్నారు- "ఎమర్జెన్సీ అంటే ఏమిటో ఈ దేశ గృహమంత్రికి తెలియదనుకుంటా. దేశంలో ఎవర్జెన్సీ విధించ బడ్డప్పుడు ఆయన వయసు ఎంతోనాకు తెలియదు. బాలా సాహెబ్ ఠాక్రే పార్టీ శివసేనను చీల్చి ఒక నకిలీ శివసేన ముఠాతో చేతులు కలిపి సయ్యాటలాడే వారికి బాలాసాహెబ్ ఠాక్రే దార్శనికత ఏం అర్థమవుతుందీ? అంతటి ఆ బాలాసాహెబ్ ఠాక్రేనే ఆనాడు ఎమర్జెన్సీకి ఇందిరాగాంధీకి పూర్తి మద్దతు ప్రకటించాడు. ఆ మాత్రం పరిజ్ఞానం లేనివారు ఈ రోజు ఏం మాట్లాడుతున్నారో ఆలోచించుకోవాలి!" అని.

పార్లమెంట్‌లో విపక్షం - ఇండియా కూటమి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని బలంగా నొక్కిచెప్పింది.బీజేపీ విధానాలను ఎండగట్టింది. ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఎల్లవేళలా రాజ్యాంగం - ప్రతిని పట్టుకుని తిరుగుతున్నాడు. తనను కలవడానికి వచ్చిన ప్రతిఒక్కరికీ రాజ్యాంగం ప్రతిని బహుకరిస్తున్నాడు. దేశ ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుతున్నాడు. దానితో ప్రజల్లో ఒక చైతన్యం పెల్లుబుకుతోంది. నైతికంగా దిగజారిన మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చామని విర్రవీగనక్కరలేదు. వాస్తవంగా వారికి వచ్చినవి 130 సీట్లే. మోసపూరితంగా ఈవీఎంల టాంపరింగ్‌తో మరో వంద పెరిగాయి. ఇది బహిరంగ రహస్యం. అయినా కూడా పార్లమెంట్‌లో (జూన్ 2024) తగినంత బలం లేదు. వెన్నుపోటుదారుల్ని మోసకారుల్ని ఊతకర్రల్లాగా చంకలో వేసుకుని, మోడీ ప్రభుత్వం కుంటుతూ నడుస్తోంది. ఇది ఎప్పుడైనా కూలిపోవచ్చని విజ్ఞులైన విశ్లేషకులు చెపుతున్నారు. కార్పోరేట్లు, దొంగ బాబాలు కూడా మోడీ ప్రభుత్వానికి ఊతకర్రలే.

దేశంలో ప్రధాన మీడియా ఎంతగా దిగజారిపోయిందో చెప్పడానికి ఒక సంఘటనను పరిశీలిద్దాం. అంబానీ కొడుకు అనంత్ అంబానీ పెళ్ళి, రాధిక మార్చంట్‌తో 12 జులై 2024న జరిగింది. అందుకోసం దాదాపు రూ.1300కోట్లు ఖర్చు చేశారని వార్తలొచ్చాయి. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపడిందని, రాహుల్‌గాంధీ బలమైన ప్రతిపక్షనేతగా ఎదిగాడని గ్రహించిన అంబానీ, పెండ్లిపత్రిక పట్టుకుని ఢిల్లీలోని 10, జనపథ్‌కు వెళ్లాడు. సోనియాగాంధీని కలిశాడు. గంటసేపు కూర్చుని పిచ్చాపాటి మాట్లాడాడు కానీ, అక్కడ రాహుల్ గాంధీ జాడ కనబడలేదు. అంబానీని కలవడం ఇష్టం లేని రాహుల్ గాంధీ ఇంట్లో లేకుండా అక్కడికి 50 కి.మీ. దూరంలో తాపీ మేస్త్రీలతో నిర్మాణ పనులకు సంబంధించిన విషయాలు తెలుసుకుంటూ, వారితో కలిసి పనులు చేస్తూ గడిపాడు. దీనిలో స్పష్టంగా ఆయన ఈ దేశ ప్రజలకు చెప్పదలుచుకున్న విషయమేమంటే - రాజకీయ నాయకులు జనంలో ఉండాలి, జనం కోసం ఉండాలి! మోడీ,షాల వలె కార్పోరేట్లకు ఊడిగం చేస్తూ వారి ఇండ్ల ముందు పాలేర్లుగా బతకొద్దు అని! దీనిలో మరో విషయం కూడా ఉంది. అంబానీ ఇంట్లో జరిగిన పెండ్లిని ప్రధాన మీడియా ఒక జాతీయ కార్యక్రమంలా చూపించింది. అంబానీని పట్టించుకోకుండా ప్రజలతో కలిసి, తన పని తాను చేసుకుపోయిన రాహుల్ గాంధీని ఏ టి.వి. ఛానలూ చూపించలేదు దేనికి ప్రాధాన్యత ఇవ్వాలో, దేనికి ఇవ్వగూడదో ఇక ఇప్పుడైనా ప్రధాన మీడియా నేర్చుకోవాలి.లేదా పంథా మార్చు కోవాలి. రాహుల్ గాంధీ చర్య కార్పోరేట్ల అహం కారం మీద దెబ్బ కొట్టినట్లయ్యింది. బీజేపీ ఏర్పరిచిన ఒక తప్పుడు విధానాన్ని మార్చి తనకై తాను ప్రజల పక్షాన నిలబడ్డట్టయ్యింది.

'నఫ్‌రత్‌కి రాస్తోంపే మొహబ్బత్ కి దుకాన్ ఖోల్ తే జాయేంగే' (మీ విద్వేషపు రహదారుల్లో మేం ప్రేమ దుకాణాలు తెరుచుకుంటూ వెళతాం) - అని చెప్పినట్లే రాహుల్‌గాంధీ రెండుసార్లు దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేశాడు. జనాల నాడి తెలుసుకున్నాడు. వారి అవసరాలేమి టో అర్థం చేసుకున్నాడు. ఇది గొప్ప పరిణామం కదా? ఇతర నాయకులం దరికీ భిన్నంగా ప్రవర్తిస్తూ తన ప్రత్యేకతను తను నిలుపుకున్నాడు కదా? ప్రజాస్పందన ఎన్నికల ఫలితాలు అన్నీ అనుకూలంగా వస్తున్నాయి. దేశంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధించడం మనం చూశాం. విద్వేషాలు

"ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యపు దేశాధినేత మాస్కో వెళ్లి అక్కడి రక్తపిపాసి(పుతిన్)ని కౌగిలించుకోవడం నిరాశ కలిగించింది" అని ఇంకా తీవ్రపదజాలంతో విమర్శించాడు. అయితే ఇదే జెలెన్‌స్కీని నరేంద్రమోడీ ఆ మధ్య ఇటలీలో కలిసినపుడు ఇలాగే కౌగిలించుకున్నాడు. ఒక ఆలోచనా విధానమేమీ లేనివారి ప్రవర్తన ఇలాగే ఉంటుంది. ఉక్రెయిన్ పిల్లల ఆసుపత్రి మీద రష్యా బాంబులు పడి అనేక మంది చనిపోయిన కొన్ని గంటల వ్యవధిలోనే మోడీ రష్యా నేలమీద కాలు మోపాడు. "యుద్ధం-శాంతికి పరిష్కారం కాదు" - అని ఒక గొప్ప విషయం పుతిన్‌కు హితబోధ చేశాడు. అతిధిగా వచ్చినవారిని అవమాన పరచడం సభ్యత కాదని పుతిన్ మౌనంగా ఉండిపోయాడేమో గానీ, అతను గనక గుజరాత్, మణిపూర్ మారణహోమాల్ని గుర్తు చేసి ఉంటే మోడీ ముఖం ఎక్కడ పెట్టుకునేవారో తెలియదు.



రెచ్చగొట్టిన బీజేపీకి ప్రజలు అంచెలంచలుగా బుద్ధి చెపుతూ వస్తున్నారు. రాహుల్‌గాంధీ మణిపూర్‌లో రెండుసార్లు పర్యటించి, తను వారికి అండగా ఉన్నానని భరోసా ఇచ్చాడు. గుజరాత్ లోనూ విస్తృతంగా పర్యటించాడు. మోడీషాలను వారి గుజరాత్‌లోనే ఓడించి బుద్ధి చెపుతామని పార్లమెంటులోనే ప్రకటించాడు. ఇక ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదు. దేశ ప్రజల విశ్వాసం కోల్పోతూ, క్రమంగా బలహీన పడడానికి అదీ ఒక కారణం!

మరో ముఖ్యమైన విషయమేమంటే ఇటీవల (జులై2024) రష్యా వెళ్లిన ప్రధాని మోడీ దేశానికున్న పరువూ గౌరవం తీసేసి వచ్చాడు. 2014 వరకు దేశంలో శాంతి భద్రతలు లేవని, దేశ ప్రజలు భయభ్రాంతులై గడిపేవారని అక్కడి భారతీయ సమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చెప్పారు. పదేండ్లుగా తాను చేసిన నిర్వాకందంచీశీఅవగ అక్కడివారికి తెలియదనుకున్నాడు పాపం! ప్రపంచం కుగ్రామమైంది. ఎక్కడా ఏం జరిగినా ప్రపంచమంతా తెలిసే సాంకేతిక యుగంలో మనమున్నామన్న సంగతి కూడా మరిచి, నోటి కొచ్చింది మాట్లాడితే ఎలా? చదువూ విజ్ఞతాలేని వాడి ఆలోచనలు ఇలాగే దిగజారి ఉంటాయి. ప్రధాని స్థానంలో ఉండి దేశానికున్న పరువు మంటగలిపే విధంగా మాట్లాడొచ్చా? హుందాతనం ఏదీ? దేశంలో మీడియాను మోడీ తన ఆధీనంలో ఉంచుకుంటే ఉంచుకున్నాడు గాక - విదేశీ మీడియా ఊర్కోదు. శక్తి పుంజుకున్న యూట్యూబ్ ఛానళ్లూ ఊరుకోవు. ఉక్రెయిన్ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ- మోడీ రష్యా పర్యటనను తీవ్రంగా నిరసించాడు."ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యపు దేశాధినేత మాస్కో వెళ్లి అక్కడి రక్తపిపాసి(పుతిన్)ని కౌగిలించుకోవడం నిరాశ కలిగించింది" అని ఇంకా తీవ్రపదజాలంతో విమర్శించాడు. అయితే ఇదే జెలెన్‌స్కీని నరేంద్రమోడీ ఆ మధ్య ఇటలీలో కలిసినపుడు ఇలాగే కౌగిలించుకున్నాడు. ఒక ఆలోచనా విధానమేమీ లేనివారి ప్రవర్తన ఇలాగే ఉంటుంది. ఉక్రెయిన్ పిల్లల ఆసుపత్రి మీద రష్యా బాంబులు పడి అనేక మంది చనిపోయిన కొన్ని గంటల వ్యవధిలోనే మోడీ రష్యా నేలమీద కాలు మోపాడు. "యుద్ధం-శాంతికి పరిష్కారం కాదు" - అని ఒక గొప్ప విషయం పుతిన్‌కు హితబోధ చేశాడు. అతిధిగా వచ్చినవారిని అవమాన పరచడం సభ్యత కాదని పుతిన్ మౌనంగా ఉండిపోయాడేమో గానీ, అతను గనక గుజరాత్, మణిపూర్ మారణహోమాల్ని గుర్తు చేసి ఉంటే మోడీ ముఖం ఎక్కడ పెట్టుకునేవారో తెలియదు. మణిపూర్ మహిళల్ని నగ్నంగా ఊరేగిస్తే ఉలుకూ పలుకూ లేనివాడికి శాంతి వచనాలు పలికే అర్హత ఉందా? విదేశాల్లో పర్యటిస్తున్నప్పుడు 'యుద్ధ దేశం నుండి కాదు, బుద్ధుడి దేశం నుండి వచ్చానని చెప్పుకునే మోడీకి అసలు బుద్ధుడి పేరెత్తే అర్హత ఉందా? మత విద్వేషాలు రేపి, దేశంలో మారణహోమాలు సృష్టించే ఒక అహంకారికి బుద్ధుడి పేరెత్తే అర్హత ఎలా ఉంటుందీ?

మోడీ రష్యాలో పుతిన్ ఎదురుగా కూర్చుని శాంతి వచనాలు వల్లిస్తున్నప్పుడే, రష్యా ఉక్రెయిన్‌పై మిస్సైల్స్ ప్రయోగించింది - అంటే పుతిన్ మోడీని గౌరవించినట్టా? అవమానించినట్టా? ఇక్కడ ఇంకొక విషయం కూడా ఉంది. భారతీయ సనాతన ధర్మాన్ని అభిమానించి, ఆరాధించే భారత ప్రధానికి రష్యా సనాతన మతబోధకుడైన సెయింట్ ఆంద్రూ పేరున ఉన్న పురస్కారం లభించింది. అది చూసుకుని మోడీ తనకు తాను సంతోషించాల్సిందే! భారతీయులెవరూ గర్వించలేదు. ప్రధాని మోడీ తనస్థాయి ఏమిటో ఆలోచించుకోకుండా లోక్‌సభ ఎలక్షన్ సభల్లో (2024) ప్రసంగిస్తూ. "అదానీ, అంబానీలు రాహుల్‌గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి బస్తాల్లో డబ్బు కుక్కి కుక్కి ట్రక్కులు నింపి పంపారని" - అన్నాడు. అంటే ఏమిటీ? అదానీ, అంబానీలు దోషులని, దేశ ద్రోహులని ఆరోపించనట్టే కదా? మరి అలాంటి ముఖేష్ అంబానీ ఇంట్లో పెండ్లికి మోడీ తగుదునమ్మా అని వెళతాడా?- అని ఈ దేశ ప్రజలు అడగడం కాదు, మండిపడుతున్నారు. సమాధానం చెప్పుకోవాలి కదా? ఎందుకు చెప్పుకోలేదూ? మోడీ ప్రభుత్వం, ఈ దేశ ప్రజల సొమ్మును కార్పోరేట్లకు ముఖ్యంగా అదానీ, అంబానీలకు దోచిపెడుతూ ఉందని ఈ దేశ ప్రజలకు తెలుసు. చదువులేనివారని అనుకున్నారే గాని, కనీసం ఇంగితజ్ఞానం కూడా లేనివారు తమకు ప్రధానిగా ఉన్నాడా? ఇలాంటి వారికా తాము అంతటి ఉన్నత స్థాయినిచ్చాం? - అని ప్రజలు తమలో తాము కుమిలిపోతున్నారు.

బుద్ధుడు, బ్రూనో, డార్విన్, మార్క్స్, పూలేలు చేసిన త్యాగాల ముందు అంబానీ పెండ్లి పేరుతో ఆర్భాటంగా, అసహ్యంగా, వికృతంగా చేసిన బిలియన్ల డబ్బు ఖర్చు ఎందుకు పనికొస్తుందీ? ఆ మహనీయుల కాలిగోటితో కూడా సమానం కాదు. అసలు పోలికే అసమంజసం-నిజమే! కానీ, అన్ని బిలియన్ల డబ్బు ఖర్చు చేయడం వల్ల దేశానికి గానీ , సమాజానికి గానీ ఏ మాత్రం ఉపయోగం జరుగలేదు. వృధా! వృధా!! అదేమైనా నిజాన్ని నిలుపడానికా? మానవీయ విలువల్ని నిలుపడానికా? పేదల సంక్షేమం కోసమా? పర్యావరణ పరిరక్షణకా? ఎందుకు అంత డబ్బు ఖర్చు చేసినట్టూ? అతని డబ్బూ- అతని సంతోషం కోసం ఖర్చు చేసుకున్నాడని- అంటారేమో, అన్యాయంగా ప్రజల్ని కొల్లగొట్టి సంపాయించిందే కదా? కార్పోరేట్ల దగ్గర ఉన్నదయినా, ప్రభుత్వాల దగ్గర ఉన్నదైనా అంతా ప్రజల సొమ్మేనన్న - విషయం ఎవరూ మరిచిపోకూడదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అతని కుటుంబ సభ్యులు తప్ప, మిగతా రాజకీయ పార్టీ నాయకులంతా అంబానీ ఆర్భాటంలో భాగస్వాము లయ్యారు. ఆయన మాత్రం అంబానీ, మోడీల అహంకారంపై దెబ్బతీస్తూ, సామాన్యుల ప్రతినిధిగా ఒంటరిగా నిలబడ్డాడన్నది, ఈ దేశ ప్రజలు గమనించారు!

- కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త: మెల్బోర్న్ నుంచి

హక్కుల ఉల్లంఘనలో 'గిరిజన హక్కుల దినం'

గిరిజన తెగలు ఆగస్టు 9న ప్రపంచ గిరిజన హక్కుల దినంగా జరుపుకోవాలని 1994లో ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసింది. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, సమాజ పరిణామ క్రమంలో తెగలు నిర్వహించిన పాత్రను గుర్తించడం, పర్యావరణ పరిరక్షణకు వారి మద్దతును కోరడం, స్వయం పాలనాధికారంలో భాగస్వాములుగా చేయడం, ఉమ్మడి సంస్కృతి, జీవన విధానం, భాష ఆచార వ్యవహారాలను గౌరవించడం విద్యా, ఆరోగ్యంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని చెబుతూ, గిరిజన తెగలు తమ హక్కులను సాధించుకునేందుకు ఈ దినోత్సవాన గళమెత్తాలని ఐ.రా.స తీర్మానంలో పేర్కొన్నది. భారతదేశంతో పాటు 90 దేశాలు తీర్మానంపై సంతకాలు చేశాయి. గిరిజన తెగల హక్కులను కాపాడుతామని ప్రతిజ్ఞ కూడా చేశాయి. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా బాధ్యత నుండి తప్పుకోవడం బాధాకరం.



ఆర్.శ్రీరాం నాయక్
9440532410

2011 జనాభా లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 50కోట్ల మంది ఆదివాసీ గిరిజన తెగల జనాభా ఉన్నది. మనదేశంలో 720 తెగలు 8.6 శాతంతో 10 కోట్ల 43 లక్షల మంది ఉన్నారు. 2021 జనాభా లెక్కలు తీస్తే 15 కోట్లకు చేరే అవకాశం ఉంది. వివిధ దేశాల్లో రకరకాల పేర్లతో గిరిజన తెగలను పిలుస్తున్నారు. వివిధ తెగల సమూహాలన్నిటినీ ఇండిజినెస్ పీపుల్, స్థానిక తెగలుగా ఐక్యరాజ్యసమితి నిర్వచించింది. భారత రాజ్యాంగంలో షెడ్యూల్ ట్రైబ్‌గా గుర్తించారు. వాడుక భాషలో ఆదివాసీలుగా పిలుస్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గిరిజన తెగలుగా అధికారికంగా పిలవబడుతున్నారు. దేశంలో షెడ్యూల్ ప్రాంతాల్లో కొన్ని తెగలు, మైదాన ప్రాంతాల్లో మరికొన్ని తెగలు నివసిస్తున్నాయి.స్వాతంత్ర్యానంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఏర్పడిన రాజ్యాంగ కమిటీ గిరిజన తిరుగుబాట్ల స్ఫూర్తితో హక్కులను గుర్తించింది.1950 జనవరి 26న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంలో షెడ్యూల్ ప్రాంతాలు, గిరిజన తెగలకు ప్రత్యేక హక్కులు, చట్టాలు, వెసులుబాట్లను కల్పించింది.

పోరాట ఫలితం..అటవీ హక్కుల గుర్తింపు చట్టం

గిరిజన తెగలు అధిక సాంద్రత కలిగిన రాష్ట్రాలలో ఆరవ షెడ్యూల్ ప్రాంతాలుగా, దిగువ సాంద్రత కలిగిన రాష్ట్రాలలో ఐదవ షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించింది. ఇక్కడ భూములపై గిరిజన తెగలకు మాత్రమే హక్కులుంటాయి. గిరిజనేతర ప్రజలకు హక్కులను నిషేధించింది. భూ బదలాయింపు నిషేధ చట్టం 1/70 ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల షెడ్యూల్ ప్రాంతాల్లో సైతం అమల్లో ఉన్నది. షెడ్యూల్ ప్రాంతంలో ఏదైనా అభివృద్ధి పేరుతో జరిగే ప్రాజెక్టులు, కాలువలు, పరిశ్రమలు, మైనింగ్ కార్యకలాపాలన్నీ స్థానిక గిరిజన పంచాయతీల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం కూడా ప్రయివేటు సంస్థగా పరిగణించాల్సి ఉంటుందని బాక్సైట్ తవ్వకాల కేసులో సమతా అనే సంస్థ వేసిన కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశంలో అడవులున్న అన్ని ప్రాంతాల్లో అటవీ, పోడు భూములపై హక్కులు కల్పించాలని వామపక్ష పార్టీల అండతో సుదీర్ఘకాలం గిరిజనులు పోరాడిన ఫలితంగా చారిత్రాత్మకమైన అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006ను పార్లమెంటు ఆమోదించింది. 2005 డిసెంబర్ 13కు ముందు గిరిజనులు సాగు చేస్తున్న అటవీ, పోడు భూములకు పదెకరాల్లోపు హక్కులు కల్పించాలన్నది. ఈ చట్టం వలనా దేశంలో లక్షలాది గిరిజన కుటుంబాలకు లబ్ధి జరిగింది. ఇంకా లక్షలాది ఎకరాల అటవీ భూములపై హక్కులు కల్పించాల్సి ఉంది.

ఎన్నిడూ లేనివిధంగా గిరిజన హక్కులపై దాడి

గిరిజన తెగలకు ఇంతటి ప్రాధాన్యత కలిగిన రాజ్యాంగ హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ నియమాల చట్టం-2023ను తీసుకొచ్చింది. దీనివల్ల గిరిజనుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదమున్నది. అటవీ భూములను వాణిజ్య అవసరాలకు ఎంత భూమినైనా ఇవ్వవచ్చు, అడవుల పెంపకానికి ప్రయివేటు భాగస్వామ్యం కల్పించాలనేది చట్టం ముఖ్య ఉద్దేశం. అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదను అంబానీ, ఆదానీ వంటి కార్పోరేట్లకు కట్టబెట్టడం కోసం కనీసం చర్చకు కూడా అవకాశం ఇవ్వకుండా హడావిడిగా పార్లమెంట్లో చట్టాన్ని ఆమోదించుకున్నది. చట్టం అమలుతో గిరిజన ప్రాంతాల్లో జరిగే అటవీ విధ్వంసం వలన కోట్లాది మంది గిరిజనులు అడవుల నుండి బలవంతంగా గెంటివేయబడతారు.దేశంలో మొదటిసారిగా గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసి మరీ గిరిజన హక్కులపై దాడి చేయడం ఆశ్చర్యం. ఆర్టికల్ 332, 335 ప్రకారం గిరిజన తెగలకు రిజర్వేషన్లు, పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించారు. రాష్ట్రాల్లో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం ఆర్టికల్ 16 ద్వారా పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చింది. అందులో భాగంగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు నుండి పది శాతానికి రిజర్వేషన్ పెంచుతూ జీవో నెంబర్ 33ను విడుదల చేసింది. న్యాయస్థానాల్లో అడ్డంకులు లేకుండా రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి భద్రత కల్పించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పెడచెవిన పెట్టింది. 'రాష్ట్ర ప్రభుత్వం పెంచితే మేము భద్రత కల్పిస్తామని' కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆనాడు స్పష్టం చేశారు. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. పెంచిన రిజర్వేషన్లపై హైకోర్టులో కేసులు వేస్తూ ఇబ్బందులు కలిగించాలనే కుట్రలు కూడా ప్రారంభమయ్యాయి. గిరిజన తెగల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా కేంద్రం ఏకంగా 15 ఇతర కులాలను 2022లో గిరిజన జాబితాలో చేర్చింది.



రాష్ట్రాల్లో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం ఆర్టికల్ 16 ద్వారా పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చింది. అందులో భాగంగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు నుండి పది శాతానికి రిజర్వేషన్ పెంచుతూ జీవో నెంబర్ 33ను విడుదల చేసింది. న్యాయస్థానాల్లో అడ్డంకులు లేకుండా రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి భద్రత కల్పించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పెడచెవిన పెట్టింది. 'రాష్ట్ర ప్రభుత్వం పెంచితే మేము భద్రత కల్పిస్తామని' కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆనాడు స్పష్టం చేశారు. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. పెంచిన రిజర్వేషన్లపై హైకోర్టులో కేసులు వేస్తూ ఇబ్బందులు కలిగించాలనే కుట్రలు కూడా ప్రారంభమయ్యాయి. గిరిజన తెగల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా కేంద్రం ఏకంగా 15 ఇతర కులాలను 2022లో గిరిజన జాబితాలో చేర్చింది.

పదేండ్లుగా బడ్జెట్‌లో కోతలు

కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయింపులు తప్పనిసరిగా చేయాలి. ఈ నిధులు నేరుగా గిరిజనులకు లబ్ధి చేకూర్చే వాటిలోనే ఖర్చు చేయాలని రాజ్యాంగ నిబంధనలున్నాయి. వాటిని పరిగణలోకి తీసుకోకుండా కేంద్రం గత పదేండ్లుగా లక్షల కోట్లు ఇతర పథకాలకు దారి మళ్లిస్తున్నది. అరకొర కేటాయింపుల్లో సైతం 20 శాతం నిధులు కూడా ఖర్చు చేయడం లేదు.ఆర్టికల్ 275 ద్వారా షెడ్యూల్ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్రం ప్రతి యేటా బడ్జెట్లో కేటాయిస్తున్న నిధులను సైతం గత పదేళ్లుగా క్రమక్రమంగా కోత విధిస్తూ వస్తున్నది. ఒకే దేశం-ఒకే చట్టం ఉండాలనే వాదనను కేంద్రం బలంగా వినిపిస్తోంది. పౌరులకు దేశంలో ఎక్కడైనా భూములు కొనుక్కునే హక్కు ఉండాలని చెబుతోంది. ఈ వాదన గిరిజనుల పాలిట శాపం. కేంద్రం 370 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగం గిరిజనులకు భూమిపై కల్పించిన ప్రత్యేక హక్కులను రద్దు చేస్తుందనే భయాందోళనలు కలుగుతున్నాయి. 1/70 చట్టం, పెసా చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్‌లు ముందుకొస్తున్నాయి.వీటిని నిజం చేస్తూ తెలుగు రాష్ట్రాల షెడ్యూల్ ప్రాంతంలో గత 25ఏండ్లుగా స్థానిక గిరిజనులకే వందశాతం విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేస్తూ వచ్చిన జీవో3 పై గిరిజనేతరులు సుప్రీంకోర్టుకు వెళ్లి రద్దు చేయించారు. ఫలితంగా వేలాదిమంది గిరిజనులకు తీవ్రనష్టం జరిగింది.

మణిపూర్‌లో గిరిజన ప్రాంతాలకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 371 (సి) ను ఉల్లంఘిస్తూ గిరిజనేతర మెయితీలకు గిరిజన తెగ హోదా ఇచ్చి షెడ్యూల్ ప్రాంతంలో భూమిపై హక్కులు కల్పించాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో బీజేపీ ప్రభుత్వం తీర్మానం చేసింది. దీనిని వ్యతిరేకించిన అక్కడి గిరిజన తెగలపై మారణకాండ సాగించి వందల మందిని హత్య చేసింది. గిరిజన మహిళలను నగ్నంగా నడి బజార్లో ఊరేగించి సామూహిక హత్యాచారం చేసి హత్య చేసిన ఘటన యావత్ భారతదేశాన్ని ఉలికిపాటు గురిచేసింది. ఇప్పటివరకు దేశ ప్రధాని మణిపూర్‌లో పర్యటించడం లేదంటే గిరిజనుల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏంటనేది అర్థమవుతున్నది. ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాల్సిన ప్రభుత్వం గిరిజన తెగలపైనే విద్వేషాన్ని ప్రచారం చేస్తోంది. ఉగ్రవాదులని, గంజాయి పండిస్తారని, బయటదేశాల నుండి వచ్చిన ఆక్రమణదారులని, దేశద్రోహులని, మతం మారిన వారికి ఇటువంటి శిక్ష జరగాల్సిందేనని తమ నిజ స్వరూపాన్ని బయటపెట్టింది.

గిరిజన సంస్కృతికి గొడ్డలిపెట్టు 'యుసిసి'!

మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన యూనిఫాం సివిల్ కోడ్ (యుసిసి) గిరిజన తెగల ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చే ప్రమాదం ఉన్నది. గిరిజన తెగల సంస్కృతి, భాష ,ఆచార వ్యవహారాలు ఏతెగకు ఆ తెగ ప్రత్యేకంగా ఉన్నాయి. వివాహ వ్యవస్థ నియమాలు, పండుగలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. యుసిసి అమలు చేయాలంటే షెడ్యూల్ 5,6 లో ఉన్న గిరిజన స్వయం పాలిత మండళ్లు, సలహా మండలి, ఈశాన్య రాష్ట్రాల్లో 371 అధికరణ ప్రకారం అంగీకారం తప్పనిసరి. గిరిజన తెగలు భూమి వనరులు ఉమ్మడి ఆస్తిగా పరిగణిస్తారు. సమిష్టి సాగు, అనుభవించే విధానం నుండి గిరిజన తెగలను ఎలా వేరు చేస్తారు? దేశంలో అనేక గిరిజన తెగలు ఇంకా వేట దశలోనే ఉన్నాయని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయి.తెగ సంస్కృతిని క్రమంగా నిర్వీర్యం చేసి హైందవీకరణ చేయాలనే లక్ష్యంతోనే యుసిసి తీసుకొచ్చిందనే ఆరోపణలు దేశంలో అనేక ఆదివాసీ గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే ఝార్ఖండ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో గిరిజనులు ఉద్యమాలను నిర్వహిస్తున్నారు. గిరిజన తెగలను ఏ మతంతో సంబంధం లేకుండా ప్రకృతి ఆరాధికులుగా జనాభా లెక్కల్లో ప్రత్యేక కాలాన్ని పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

(నేడు ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం)

వంద శాతం హాస్టల్ మాకే కేటాయించాలి

నిజాం కళాశాల డిగ్రీ విద్యార్థినుల డిమాండ్

- వంటావార్పు చేపట్టి నిరసన
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమణ
- తామెక్కడికెళ్లాలని పీజీ విద్యార్థినుల ప్రశ్న
- ఓయూలోనే హాస్టల్ భవనంకోసం వీసీతో మాట్లాడతానన్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీలో డిగ్రీ విద్యార్థినుల కోసం నిర్మించిన హాస్టల్‌ను 100 శాతం తమకే కేటాయించాలని వారు చేపట్టిన ఆందోళన కార్యక్రమం ఆరో రోజు కొనసాగింది. గురువారం విద్యార్థినులు వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హామీ మేరకు విద్యార్థినులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

విద్యార్థినుల ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో నిజాం కళాశాలకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వచ్చి వైస్-ప్రిన్సిపాల్, ఇతర అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ వరకు పీజీ విద్యార్థుల అకడమిక్ ఇయర్ పూర్తవుతుందని, ఆ తరువాత పీజీ విద్యార్థినులను పంపించి హాస్టల్‌లో 100 శాతం డిగ్రీ విద్యార్థినులకే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రెండ్రోజుల్లో అధికారికంగా సర్క్యులర్ వస్తుందని తెలిపారు. విదేశాల్లో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు తాను ఇక్కడకు వచ్చినట్టు చెప్పారు. గత ప్రభుత్వం విద్యపై నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులకు ఈ సమస్యలు వచ్చాయన్నారు. ఈ హాస్టల్‌లో ప్రస్తుతం 300 మంది విదార్థులకు మాత్రమే వసతి సౌకర్యం ఉందని, కానీ 400 మందికి వసతి కల్పించాలంటే మరొక అంతస్తు యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామన్నారు. విద్యార్థినులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దాంతో డిగ్రీ విద్యార్థినులు ఆందోళనను విరమించారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ.. సోమవారంలోగా డిగ్రీ విద్యార్థినులకే హాస్టల్‌లో 100 శాతం వసతి సౌకర్యం కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తిరిగి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

ఎమ్మెల్సీని చుట్టుముట్టిన పీజీ విద్యార్థినులు

మరోవైపు నిజాం కళాశాల పీజీ విద్యార్థినులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను చుట్టుముట్టారు. తాము ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. పీజీ విద్యార్థినులు ఓయూ క్యాంపస్ నుంచి నిజాం కళాశాలకు రావాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల ప్రాంగణంలోనే మరొక హాస్టల్ భవనం నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని ఎమ్మెల్సీకి వివరించారు. దాంతో ఈ విషయంపై ఓయూ వీసీతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని పీజీ విద్యార్థినులకు ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.

నాదర్‌గుల్ రైతులకు న్యాయం చేస్తాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాదర్‌గుల్ రైతులకు న్యాయం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ప్రగతిభవన్లో మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాదర్‌గుల్, కస్రా రైతులు ఆయనను కలిశారు. తమ భూములను ఆక్రమించేందుకు భూ కబ్జాదారులు చేస్తున్న ప్రయత్నాలను వారు భట్టికి వివరించారు. ఇందిరమ్మ కాలంలో తమకు సంక్రమించిన అసైన్డ్ భూములను ఫేక్ జీపీఏలు, కోర్టు ఉత్తర్వుల ద్వారా భూములు కాజేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని రైతులు తెలిపారు. తప్పుడు పత్రాలతో బలవంతంగా భూముల నుంచి తమను ఖాళీ చేయించాలని గతంలోనే ప్రయత్నించగా, అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఆ తర్వాత పోలీసుల సాయంతో రైతులను భూమి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెయ్యి కుటుంబాలు ఈ భూమిపై ఆధారపడి ఉన్నాయని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన నిరుపేదలమైన తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితుల విజ్ఞప్తిని విన్న డిప్యూటీ సీఎం స్పందిస్తూ ఇందిరాగాంధీ సర్కార్ హయాంలో పేదలకు పంచిన భూములను తిరిగి అర్హులైన వారికే చెందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు చట్ట ప్రకారం ప్రక్రియ ప్రారంభిస్తారని రైతులకు హామీ ఇచ్చారు.

కొత్త రేషన్ కార్డుల జారీ కోసం

క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛైర్మన్‌గా, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు సభ్యులుగా నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో విడుదల చేశారు. ఈ కమిటీ కొత్త రేషన్ కార్డుల జారీకి అర్హులను గుర్తించేందుకు అవసరమైన ప్రాతిపదికలను ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నది.

రెగ్యులర్, ఆర్టిజన్

ఉద్యోగులకు ప్రమోషన్‌లివ్వాలి

- టీజీయుఈఈయు (సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.గోవర్ధన్
- ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో-జెన్‌కో సీఎండీలకు వినతిపత్రం


నవతెలంగాణ - ధూల్‌పేట్

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్, ఆర్టిజన్ ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని టీజీయుఈఈయు (సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.గోవర్ధన్ అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, రాష్ట్ర ట్రాన్స్‌కో-జెన్‌కో సీఎండీ ఇన్‌చార్జి సందీప్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టిజన్ సర్వీస్ నిబంధన ప్రకారం పై గ్రేడ్‌కు ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలన్నారు. ఇప్పటికే యాజమాన్యం తీరు వల్ల చట్ట ప్రకారం రావాల్సిన ప్రమోషన్‌లు రాక దాదాపు 3 సంవత్సరాలకు పైన కార్మికులు నష్టపోయారన్నారు. ఈ నష్టానికి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని, ఈ విషయమై యాజమాన్యాన్ని కలిసిన సందర్భంలో ప్రమోషన్స్ ఇచ్చాకనే ట్రాన్స్‌ఫర్స్ ఉంటాయని చెప్పినట్టు తెలిపారు. తీరా పరిస్థితి చూస్తే ప్రమోషన్స్‌పై ఎటువంటి స్పష్టత ఇవ్వకుండా కార్మికులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కార్మిక వ్యతిరేక చర్యగా భావిస్తున్నామన్నారు. ప్రస్తుతం సర్వీసులకు తగ్గ నియామకాలు లేక పని భారంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. 24 గంటల కరెంటు సరఫరాను విజయవంతంగా నిర్వహించాలంటే వెంటనే ప్రమోషన్‌లు ఇచ్చి.. ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ముఖ్యంగా జేఎల్‌ఎం, ఏఎల్‌ఎం, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఆర్టిజన్‌లకు గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వటంలో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు లేకున్నా ప్రమోషన్స్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమోషన్స్ ఇచ్చే విషయంలో యాజమాన్యానికి చిత్తశుద్ధి లేదన్నారు. అన్ని అర్హతలు ఉన్నా ప్రమోషన్ రాకుండానే రిటైర్ కావాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ ఉద్యోగులకు ప్రమోషన్, ఆర్టిజన్లకు పై గ్రేడ్ ప్రమోషన్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్, అన్ మెన్ కార్మికులను కూడా రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేసే ప్రక్రియను పరిశీలించాలని కోరారు. రెగ్యులర్, ఆర్టిజన్, అన్‌మెన్, పీస్ రేట్ తదితర ఉద్యోగుల ముఖ్యమైన సమస్యలపై ఇదివరకే వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. వాటిని పరిశీలించి పరిష్కరించాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున కార్మిక ఉద్యోగులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఐదుగురు సీనియర్ ఐపీఎస్‌లకు

డీజీపీలుగాపదోన్నతి

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి



రాష్ట్రంలో ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ)లుగా పదోన్నతులిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు డీజీపీ స్థాయిలో ఉన్న నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఇంటెలిజెన్స్ అదనపు డీజీ బి. శివధర్‌రెడ్డి, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా, ఆర్‌బీవీఆర్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సీఐడీ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం అదనపు డీజీ షికా గోయెల్‌లకు ఈ పదోన్నతులు లభించాయి. ఈ ఐదుగురు అధికారులు 1994 ఐపీఎస్ క్యాడర్‌కు చెందినవారు.

పోలీస్ శాఖలో కె.శ్రీనివాస్‌రెడ్డి మహబూబ్‌నగర్ ఎస్పీగా, హైదరాబాద్ నగర ట్రాఫిక్ డీసీపీగా, గ్రేహౌండ్స్, అక్టోపస్ విభాగాల అధిపతిగా పని చేసి ప్రస్తుతం నగర పోలీస్ కమిషనర్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియమితులయ్యారు. నిజాయితీ, ముక్కుసూటిగా వ్యవహరించే అధికారిగా పేరు పొందిన శ్రీనివాస్‌రెడ్డికి ప్రతిష్టాకరమైన ప్రెసిడెంట్ పోలీస్ మెడల్(పీపీఎం), ఇండియన్ పోలీస్ మెడల్స్(ఐపీఎం) లభించాయి.

అలాగే, రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శివధర్‌రెడ్డి గతంలో నగర దక్షిణ మండలం డీసీపీ, నల్గొండ ఎస్పీ, వైజాగ్ కమిషనర్‌గా పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర తొలి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు. అనంతరం కొద్ది కాలం పాటు ఆర్గనైజేషన్స్ అదనపు డీజీగా పని చేసిన ఆయనను.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా తిరిగి బాధ్యతలను అప్పగించింది. చిత్తశుద్ధి, నిజాయితీ, సమర్థుడైన పోలీస్ అధికారిగా పేరు పొందిన శివధర్‌రెడ్డికి ప్రతిష్టాకరమైన ఐపీఎం, పీపీఎం పతకాలు లభించాయి. ప్రస్తుత జైళ్ల శాఖ అధిపతిగా ఉన్న డాక్టర్ సౌమ్య మిశ్రా.. గతంలో వరంగల్ ఎస్పీగా, సీఐడీ ఐజీగా రాష్ట్ర కోఆర్డినేషన్ అదనపు డీజీగా పని చేశారు. నిజాయితీ పరురాలైన అధికారిగా పేరు పొందిన సౌమ్యమిశ్రాకు రాష్ట్రపతి పోలీస్ పతకాలు వచ్చాయి.

రాష్ట్ర సీఐడీ డీజీగా విధులు నిర్వర్తిస్తున్న షికా గోయెల్.. గతంలో నగర ఉత్తర మండలం డీసీపీగా, నగర అదనపు పోలీస్ కమిషనర్(క్రైమ్స్)తో పాటు డీఐజీ, ఐజీగా పలు బాధ్యతలు నిర్వహించారు. చిత్తశుద్ధి, సమర్థురాలైన అధికారిగా పేరు పొందిన షికా గోయెల్.. పలు సందర్భాల్లో కీలకమైన నిర్ణయాలు తీసుకున్న అధికారినిగా పేరు సంపాదించారు. ఆమె నిర్వహించిన విధులకు గానూ రాష్ట్రపతి పోలీసు పథకాలు కూడా పొందారు. రాష్ట్ర ఆర్‌బీవీఆర్ పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా ఉన్న అభిలాష బిస్త్ సైతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్పీ నుంచి ఐజీ స్థాయి వరకు పలు కీలకమైన బాధ్యతలను నిర్వర్తించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రత్యేక పోలీసు బెటాలియన్ డీజీగా బాధ్యతలు నిర్వర్తించిన ఆమె.. రాష్ట్ర పోలీసు, సంక్షేమ, భద్రత విభాగాల అదనపు డీజీగా బాధ్యతలు నిర్వహించారు. ఈమెకు చిత్తశుద్ధి, సమర్థురాలైన అధికారిగా పేరున్నది. తాను చేసిన అత్యుత్తమ విధి నిర్వహణకు గానూ రాష్ట్రపతి పోలీసు పతకాలను అభిలాష బిస్త్ పొందారు. పోలీసు శాఖలోనే అత్యుత్తమమైన డీజీపీ స్థాయి అధికారులుగా పదోన్నతి పొందిన ఈ ఐదుగురు అధికారులు రాష్ట్ర హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిగుప్తా, డీజీపీ డాక్టర్ జితేందర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను గౌరవ పూర్వకంగా ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి కలిశారు.

స్థానికత కోల్పోతున్న

విద్యార్థులకు న్యాయం చేయండి

- మంత్రి రాజనర్సింహకు చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం ప్రభుత్వం జారీ చేసిన 33 జీవో ప్రకారం స్థానికత కోల్పోతున్న విద్యార్థులకు న్యాయం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు గురువారం ఆయన లేఖ రాశారు. తెలంగాణలో పుట్టి, పెరిగి ఇక్కడే నివసిస్తున్న స్థానిక అభ్యర్థులకు 33 జీవో ప్రకారం తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఆ జీవో రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి నీట్‌లో ర్యాంకు సంపాదిస్తే స్థానికేతరులుగా మారడం వల్ల సీటు కోల్పోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. 33 జీవో వల్ల వారు మానసిక క్షోభకు గురవుతున్నారని తెలిపారు. ఆరు నుంచి 12వ తరగతి వరకు ఏడేండ్లలో నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడ స్థానికులుగా పరిగణించే వారని గుర్తు చేశారు. తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు వరుసగా నాలుగేండ్లు తెలంగాణలో చదివితేనే స్థానికులుగా పరిగణిస్తామంటూ 33 జీవోను తేవడం వల్ల తెలంగాణ విద్యార్థులు స్థానికతను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఆ జీవోకు సవరణ చేసి స్థానికత కోల్పోయే విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

హ్యాండీక్యాప్డ్ సంస్థకు కేంద్రం

గ్రాంట్ నిలిపేయడం అన్యాయం

- వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నో ఏండ్లుగా కేంద్రం భాగస్వామ్యంతో రాష్ట్రంలో నిర్వహిస్తున్న టీసీటీ వీహెచ్ సంస్థకు కేంద్ర సంస్థ గ్రాంట్‌ని నిలిపి వేయటం అన్యాయమని వికలాంగుల సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. సుమారు 900మందిని స్పెషల్ డీఈడిలుగా తీర్చిదిద్దిన సంస్థకు గ్రాంట్‌ను నిలిపివేయటంతో పాటు ఉన్న ఇద్దరు లెక్చరర్లని సెప్టెంబర్ ఒకటినాటికి డెహ్రాడూన్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించటం హేయమైనచర్య అని విమర్శించారు. రాష్ట్రంలో ట్రెనింగ్ పొందుతున్న 70మంది విద్యార్థుల భవిష్యత్‌పై గొడ్డలి వేటు పడినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు.

మల్లన్నసాగర్ పంపుహౌస్ నుంచి..
నీటి పంపింగ్ ప్రారంభం

వివరాలు వెల్లడించిన డీఈఈ చెన్ను శ్రీనివాస్



నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లోకి నీటి పంపింగ్ ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని డీఈఈ చెన్ను శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సీజన్ పంపింగ్ ప్రారంభానికి ముందు మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో 8.543 టీఎంసీల నీరు ఉందన్నారు. ఈ పంపింగ్‌లో ప్రస్తుతం ఆమోదించబడిన షెడ్యూల్ ప్రకారం 4 పంపులను నడపడానికి ప్రతిపాదించామని తెలిపారు. 4 పంపుల ద్వారా మొత్తం 5200 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తామని, మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లోకి రోజుకు 0.45 టీఎంసీల (శతకోటి ఘనపుటడుగులు) చొప్పున నీటిని లిఫ్టింగ్ చేస్తామన్నారు. తదనంతరం ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు 2 పంపులను నడపడానికి ప్రతిపాదించినట్టు చెప్పారు. 2 పంపుల ద్వారా మొత్తం 2600 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తామని చెప్పారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లోకి రోజుకు 0.225 టీఎంసీల చొప్పున నీటిని లిఫ్టింగ్ చేస్తామని వివరించారు. 2020లో మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో మొట్ట మొదటిసారిగా పంపింగ్ ప్రారంభించామని, ఈ నాలుగేండ్లలో ఇప్పటివరకు మొత్తం 41.35 టీఎంసీల నీటిని ఎత్తిపోసినట్టు తెలిపారు. 12వ ప్యాకేజీలో భాగమైన ఒక్క దుబ్బాక కాలువ ద్వారానే నాలుగేండ్లలో 7.45 టీఎంసీల నీటిని గొలుసుకట్టు చెరువుల ద్వారా ప్రతి ఏడాది 95 ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు నింపినట్టు తెలిపారు. దుబ్బాక ప్రధాన కాలువ 46.675 కి.మీ పొడవుతో 16 డిస్ట్రిబ్యూటరీల నెట్‌వర్క్‌ను కలిగి ఉందని, వీటి మొత్తం పొడవు 103 కి.మీ ఉందని తెలిపారు. ఈ 12వ ప్యాకేజీ కింద దుబ్బాక, సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలున్నాయన్నారు. ఈ నియోజకవర్గాల్లో 1,25,000 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించారని తెలిపారు.

హైదరాబాద్‌లో పరిశ్రమలు స్థాపించండి

- బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెట్ విన్ ఓవెన్‌తో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అన్ని రకాల వసతులు ఉన్న హైదరాబాద్‌లో పరిశ్రమలు స్థాపించాలని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెట్ విన్ ఓవెన్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. అందుకోసం అవసరమైన సంపూర్ణ సహకారాన్ని ప్రభుత్వ పక్షాన అందిస్తామని తెలిపారు. గురువారం ఉదయం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెట్, బ్రిటిష్ హై కమిషన్ పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ నళిని రఘురామన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీ, అర్బన్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించడానికి హైదరాబాద్ స్వర్గధామం లాంటిదని వివరించారు. అందరికీ అనుకూలమైన వాతావరణం, తక్కువ ధరలో మానవ వనరులు, నిరంతరాయం నాణ్యమైన విద్యుత్ సరఫరా, తాగునీటి కొరత లేని పరిస్థితి వంటి సదుపాయాలున్నాయని వివరించారు. వీటికి తోడు రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టిన కార్యాచరణను వివరించారు.

కూకట్‌పల్లిలో
యునిమోని కొత్త శాఖ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్



నగరంలో కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన యునిమోని కొత్త శాఖను సంస్థ సీఈఓ కృష్ణన్.ఆర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మా కొత్త శాఖ ఖాతాదారుల ఆర్థిక అవసరాలను అత్యుత్తమ సేవా ప్రమాణాలతో అందించడానికి మరింత సులభంగా, సౌకర్యంగా అనుభవాన్ని అందించడానికి రూపొందిం చబడింది. విలువలకు అంకితబద్ధంగా ఉంటాము. దీర్ఘకాలిక సంబంధా లను నిర్మించడం, అపరిమిత ఆర్థిక పరిష్కారాలను అందించడానికి ప్రయత్నిస్తాము" అని కృష్ణన్ అన్నారు. ఈ శాఖ ప్రారంభోత్సవంలో ఆ సంస్థ ఉన్నతాధికారులు మన్జో వి మాథ్యూ, బి సతీష్ కుమార్, రతీష్ ఆర్, ప్రకాష్ భాస్కర్ (ఫారెక్స్), జాన్ జార్జ్ (ట్రావెల్ అండ్ హాలిడేస్), టైటస్ కే (గోల్డ్ లోన్) పాల్గొన్నారు. దీన్ని టి శ్రీనివాస్ రెడ్డి, కె శ్రీనివాస్, బి శ్రీకాంత్ నిర్వహించారు.

నేడు 'కార్పొరేట్ లూటర్స్ క్విట్ ఇండియా'

ఎస్‌కేఎం పిలుపు


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలనీ, కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కార్పొరేట్ లూటర్స్ క్విట్ ఇండియా పేరుతో శుక్రవారం హైదరాబాద్‌లోని నారాయణగూడ ఫ్లైఓవర్ వద్ద కార్యక్రమం నిర్వహిస్తామనీ, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతులకు నోటీసులు

- గడువు తేదీ తర్వాతి వడ్డీ కడితేనే మాఫీ వర్తింపట..!
- అసలు కన్నా వడ్డీ ఎక్కువైందని మరో తిరకాసు
- అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు
- ప్రభుత్వం చెప్పేదానికి భిన్నంగా క్షేత్రస్థాయి స్థితిగతులు

బ్యాంకర్ల తీరుతో అన్నదాతల గగ్గోలు



Dt: 01-08-2024

వివరములు :

(శ్రీ/శ్రీమతి)	MAMINDLA SUDHKER REDDY	తండ్రి/భర్త పేరు (శ్రీ/శ్రీమతి)	NAV
	KHAMMAM	చిరునామా	- 0.,
సంఖ్య	xxxx-xxxx-7239	సెల్ నెం.	8897657980
ఐడి	2670-388	కుటుంబంలో ఉన్న రుణఖాతాల సంఖ్య	1

రుణ వివరములు :


2	3	4	5	6	7	8
MAMINDLA SUDHKER REDDY Male	xxxx-xxxx-7239	INDIAN OVERSEAS BANK Naidupet IOBA0001704	1704020000002286 Crop Loan	101546		మంజూరు అయిన రుణం కన్నా 9.12.2023 నాటికి బకాయి ఉన్న వడ్డీ ఎక్కువగా ఉన్నది.
				101546		

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రుణమాఫీ పథకం విషయంలో రైతులకు బ్యాంకుల నుంచి నోటీసులు అందుతున్నాయి. ఒక్కో నోటీసు సారాంశం ఒక్కో విధంగా ఉంటోంది. రెన్యువల్ చేయించుకోవట్లేదు కాబట్టి మార్గదర్శకాల ప్రకారం మాఫీ వర్తించదని రైతులను బ్యాంకర్లు ఆందోళనకు గురిచేస్తున్నారు. పంట రుణాలు మూడేండ్లుగా రెన్యువల్ చేయించుకోకపోతే బ్యాంకులు డిఫాల్టర్‌గా పరిగణిస్తాయని, రుణమాఫీ వర్తించదని హెచ్చరిస్తున్నారు. ఆ నోటీసులు అందుకున్న రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బ్యాంకర్లు ఇచ్చే నోటీసు, రుణమాఫీ స్థితిని పరిశీలిస్తే పొంతన లేకుండా ఉంటున్నాయి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో కొంతమంది ఖాతాదారుల విషయంలో ఇలా ఉంటే, మరో బ్యాంకు కెనరాలో మరో స్థితి ఉంది. రుణమాఫీ జాబితాలో పేరు వచ్చినా వడ్డీ చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని తిరకాసు పెడుతున్నారు. ఇలాంటి పరిస్థితి మరికొన్ని బ్యాంకుల్లోనూ ఉన్నట్టు బాధితులు చెబుతున్నారు.

బ్యాంకర్ల నోటీసులు.. పొంతనలేని మాఫీ స్థితి

ఓ వైపు బ్యాంకర్లు తిరకాసు పెడుతుంటే మరోవైపు పొంతలేని రుణమాఫీ స్థితితో రైతులు గందరగోళానికి గురవుతున్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో ఆగస్టు 15వ తేదీ నాటికి రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అదే క్రమంలో సాంకేతిక కారణాలతో 30వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. అయితే కొందరు రైతుల రుణమాఫీ స్థితిని వ్యవసాయ అధికారుల వద్ద పరిశీలిస్తే బ్యాంకర్లు ఇచ్చే నోటీసుకు.. రుణమాఫీ స్టేటస్‌కు పొంతన లేకుండా ఉంటోంది. ఉదాహరణకు ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురానికి చెందిన మామిండ్ల సుధాకర్‌రెడ్డి 11.8.2021న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నాయుడుపేట బ్రాంచీలో రూ.85 వేల లోన్ తీసుకున్నారు. 12.07.2024 నాటికి ఆ రుణం అసలు+ వడ్డీ కలిపి రూ.1,11,959 అయిందని ఆ మొత్తాన్ని జులై 17వ తేదీ నాటికి చెల్లించకపోతే ఆగస్టు 10వ తేదీ నాటికి ఎన్‌పీఏ అవుతుందని నోటీసు పంపారు. అలా జరిగితే రికవరీ చర్యను ప్రారంభించాల్సి వస్తుందని, అందుకయ్యే ఖర్చు కూడా సుధాకర్‌రెడ్డే భరించాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ నోటీసు ఇచ్చారు. దాంతో ఆ రైతు రుణమాఫీ స్థితిని వ్యవసాయ అధికారులు పరిశీలిస్తే 9.12.2023 నాటికి రుణబకాయి మొత్తం రూ.1,01,546 ఉందని సూచించారు. రుణమాఫీ స్థితిని చూడగా మంజూరైన రుణం కన్నా బకాయి ఉన్న వడ్డీ ఎక్కువగా ఉందని స్టేటస్ ఉంది. ఇలా బ్యాంకుకు.. స్టేటస్‌కు పొంతనలేకుండా పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇదే గ్రామానికి చెందిన మరో రైతు జైపాల్‌రెడ్డికి రుణమాఫీ జాబితాలో పేరు వచ్చినా సరే వడ్డీ చెల్లించాల్సిందేనని ఐవోబీ బ్యాంకు నుంచి నోటీసులు అందాయి. ఇలా ఈ ఒక్క గ్రామంలోనే పలువురు రైతులు ఇలా నోటీసులు అందుకోవడంతో ఆందోళనకు గురవుతున్నారు.



రైతు సంక్షేమానికి, వికాసానికి కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వం. "రైతు ఋణ మాఫీ - 2024" క్రింద శ్రీ CHEREDDY MOU గారు,రూ142783/- బ్యాంక్ ఖాతా నంబర్ XXXXXX5685 CB Khammam బ్రాంచ్ యందు తేది 30.07.2024 న జమ చేయబడినది. వివరాలకు మీ బ్యాంక్ అధికారిని/ మండల వ్యవసాయ అధికారిని సంప్రదించగలరు. మీ ఈ ఆనందంలో పాలుపంచుకోవడం నాకెంతో సంతోషంగా ఉంది.

మీ ముఖ్యమంత్రి
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి.

7:53 PM


రైతుల మేలు కోరే చెబుతున్నాం

మూడేండ్ల పాటు రెన్యువల్ చేయకపోతే లోన్ ఎన్‌పీఏ కింద పడుతుంది. కాబట్టి వారికి రుణమాఫీ వర్తిస్తుందో లేదోనని.. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాం. మొండి బకాయి కింద పేర్కొంటే రుణమాఫీ వర్తించదని స్కీమ్ మార్గదర్శకాల్లో కూడా ఉంది. కాబట్టి అసలు+వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేయించుకుంటే మాఫీ వర్తిస్తుందని రైతుల మేలు కోరి చెబుతున్నాం.

హరిబాబు, ఐవోబీ బ్యాంక్ మేనేజర్

మాఫీ అయినా వడ్డీ చెల్లించాల్సిందేనట..!

తిరుమలాయపాలెం మండలం మేడిదపల్లి గ్రామానికి చెందిన చేరెడ్డి మౌనిక పేరిట రూ.1.42 లక్షలు మాఫీ అయ్యాయని ఆమె సెల్‌ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. జాబితాలోనూ పేరు ఉంది. అయితే వడ్డీ రూ.40వేలు కడితేనే మాఫీ వర్తిస్తుందని ఖమ్మంలోని కెనరా బ్యాంకు అధికారులు చెబుతున్నారు. 2019లో లోన్ తీసుకున్న మౌనిక 2020లో రెన్యువల్ చేయించారు. ఇదే గ్రామానికి చెందిన తిరుమల్ అనే రైతుకూ ఇదే బ్యాంకులో రూ.30వేల లోన్ ఉంటే.. రూ.16వేలు వడ్డీ చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందనడంతో చేసేదీ లేక ఆ మొత్తం చెల్లించాడు. తిరిగి 15 రోజుల తర్వాత కొత్తలోన్ ఇస్తామని బ్యాంకు అధికారులు చెప్పారు. ప్రభుత్వ విధివిధానాల ప్రకారం అసలు+వడ్డీ మాఫీ చేసినప్పుడు ఇలా రూ.వేలకు వేలు వడ్డీలు ఎందుకు చెల్లించాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. డీసీసీబీ బ్యాంకులో మాత్రం డిసెంబర్ 9, 2023 తర్వాత తేదీ నుంచి వడ్డీ లెక్కగట్టి ఆపైన ఎనిమిది నెలల వడ్డీ వసూలు చేస్తున్నారు. మరి మిగతా బ్యాంకుల్లో ఈ రకంగా తిరకాసులు పెట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బ్యాంకర్లను సంప్రదిస్తే వడ్డీలు చెల్లించాల్సిందేనని తెగేసి చెబుతుండటంతో గత్యంతరం లేక రైతులు ప్రయివేటు వడ్డీలకు తెచ్చి చెల్లిస్తున్నారు.



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ - NAIDUPET BRANCH.
Khammam, తెలంగాణ - 507 003

MAMINDLA SUDHAKAR REDDY
MUTHAGUDEM
EDULAPURAM
KHAMMAM RURAL
Telangana 507 163

రుణం తిరిగి చెల్లించే నోటీసు
విషయం : లోన్ నెం : 170402000002286 తేదీ : 11.08.2021
రూపాయలు : 85 000/-

Rs.1,11,959-37Ps మరియు వడ్డీతో కలిపి

మీ లోన్ 10.08.2024 నాటికి NPA అవుతుంది.

మేనేజర్

కేంద్ర బడ్జెట్‌లో దళితులకు ద్రోహం

- పదేండ్లలో ఏటా సగటున నిధుల ఖర్చు 3.2 శాతమే
- జాతీయ స్థాయిలో ఎస్సీ సబ్‌ప్లాన్ తేవాలి : సామాజిక, ప్రజా సంఘాల నేతల డిమాండ్



20 శాతం జనాభాకు 11 శాతం నిధులేనా?

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో మరోమారు దళితులకు ద్రోహం చేసిందని సామాజిక, ప్రజా సంఘాల నేతలు విమర్శించారు. దేశంలో 20 శాతం ఉన్న దళితులకు 11 శాతం నిధుల కేటాయింపు ఏంటని ప్రశ్నించారు. పదేండ్లలో కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే దళితులకు ఏటా సగటున 3.2 శాతం నిధులే ఖర్చుపెడుతున్న తీరును ఎండగట్టారు. షెడ్యూల్డ్ కులాలకు న్యాయం చేసేందుకు జాతీయ స్థాయిలో ఎస్సీ సబ్‌ప్లాన్ తేవాలని డిమాండ్ చేశారు. జాతీయ దళిత కో-ఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, డీబీఎఫ్ జాతీయ కో-ఆర్డినేటర్ కొరివి వినయ్‌కుమార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య, ఏఐఏఆర్ఎల్ఏ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేశ్‌రాజా, సీడీఎస్ కన్వీనర్ రామ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడారు. ఆర్థిక మంత్రి నిర్మలాసీతామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని విమర్శించారు. సామాజిక అభివృద్ధికి, దళిత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఏటా తగిన బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. నిటి అయోగ్ సిఫార్సుల ప్రకారం దళితుల జనాభాకు నిధులు కేటాయించలేదన్నారు. ఎస్సీలకు కేటాయించినది కేవలం రూ. 1,65,493 కోట్లు మాత్రమేననీ, ఇది దాదాపు మధ్యంతర బడ్జెట్‌కు సమానంగా ఉందని తెలిపారు. లక్ష్యం లేని కేటాయింపుల ట్రెండ్ కొనసాగుతున్నదని విమర్శించారు. దళితులకు న్యాయం చేసేందుకు దేశవ్యాప్తంగా సబ్‌ప్లాన్ తేవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలనీ, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ప్రమోషన్లలో రిజర్వేషన్లను రాజ్యాంగ ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై అఘాయిత్యాలు జరగకుండా నిరోధించడానికి ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. కృపాసాగర్, ఎస్‌బాలపీరు, బి.పవన్, డీహెచ్‌పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.కుమార్, రాష్ట్ర నాయకులు ఏ.రాజు, డీబీఎఫ్ రాష్ట్ర నాయకురాలు పులి కల్పన, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఆంజనేయులు, ఐర్లా రాష్ట్ర నాయకులు షేక్ హసన్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అవకతవకలపై విచారణ జరపాలి

- అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి : తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పంట రుణాలపై వ్యవసాయ శాఖకు తప్పుడు వివరాలను పంపడంపై విచారణ జరిపించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. అర్హులైన రైతులకు రుణాలన్నీ మాఫీ చేయాలని కోరింది. ఈమేరకు గురువారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు రుణమాఫీ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలోని 157 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు వ్యవహరించాయి. ప్రభుత్వానికి అందించే నివేదిక తప్పుల తడకగా ఉండడంతో అర్హులైన రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పీఏసీఎస్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే ఇది జరిగింది. దీనిపై వ్యవసాయ శాఖ సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. అర్హులైన రైతులు నష్టపోకుండా వివరాలను సరి చేయాలి' అని వారు డిమాండ్ చేశారు.

ఇండియన్ బ్యాంక్
రిటైల్ డిపాజిట్ క్యాంపెయిన్

- పలు చోట్ల వాకథాన్‌తో ప్రచారం

నవతెలంగాణ - హైదరాబాద్



ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల నుంచి డిపాజిట్ల సేకరణపై కీలక దృష్టి సారించింది. ఇందుకోసం ప్రత్యేకంగా క్యాంపెయిన్ చేపడుతోంది. ఈ క్రమంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ఐమాక్స్, అంబేద్కర్ విగ్రహం వద్ద రిటైల్ డిపాజిట్ ప్రొడక్ట్స్‌పై అవగాహన పెంచేందుకు వాక్‌థాన్‌ను నిర్వహించింది. ఆగస్టు 15న ఆ బ్యాంక్ 118 ఏండ్ల ఫౌండేషన్ డే సందర్భంగా డిపాజిట్ క్యాంపెయిన్‌కు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ సుధాకర రావు కెవెస్, హైదరాబాద్ ఎఫ్‌జిఎం జి రాజేశ్వర రెడ్డి, జోనల్ మేనేజర్ ఎస్ శ్రీనివాస రావు, ఇతర ఎగ్జిక్యూటివ్‌లు, బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బంది ఆసక్తిగా పాల్గొన్నారు. ఇంతక్రితం రోజు ఉస్మానియా యూనివర్సిటీ, వరంగల్ హంటర్ రోడ్‌లోనూ రోడ్‌షో ఏర్పాటు చేసి ప్రచారం కల్పించారు. నడకకు వచ్చిన వారికి తమ బ్యాంక్ పథకాల గురించి సిబ్బంది వివరించారు.

'సుంకిశాల'లో పెను ప్రమాదం



నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ జలాశయం డెడ్ స్టోరేజీ ఆధారంగా హైదరాబాద్‌కు కృష్ణాజలాల తరలింపు కోసం చేపట్టిన సుంకిశాల పథకంలో పెద్ద ప్రమాదం జరిగింది. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం మల్లవానికుంట తండా సమీపంలో సుంకిశాల నిర్మాణం ఉంది. అక్కడ సొరంగాల్లోకి సాగర్ జలాలు రాకుండా ఉండేందుకు రక్షణగా నిర్మించిన కాంక్రీట్ గోడ (రిటెయినింగ్ వాల్) ఒక్కసారిగా కుప్పకూలడంతో పంపుహౌస్ నీట మునిగింది. మూడు షిఫ్టుల్లో వంద మందికిపైగా కూలీలు పని చేసే ఆ ప్రదేశం క్షణాల్లో జలదిగ్బంధమైంది. సుమారు రూ.100కోట్లకు పైగా నష్టం జరిగింది. రూ.25కోట్ల విలువైన మిషన్లు నీటమునిగాయి.

కూలీలు షిఫ్ట్ మారే సమయంలో..

సరిగ్గా కూలీలు షిఫ్ట్ మారే సమయంలో ఈ ప్రమాదం జరగడంతో ఎలాంటి ప్రాణ నష్టమూ వాటిల్లలేదు. ఈ నెల ఒకటో తేదీన ఉదయం 6గంటలకు జరిగిన ఈ ఘటనను జలమండలి అధికారులు గోప్యంగా ఉంచారు. అర గంట ముందు, అర గంట తర్వాతగానీ ఈ ప్రమాదం జరిగి ఉంటే భారీగా ప్రాణనష్టాన్ని చవిచూడాల్సి వచ్చేదని ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు. నాగార్జునసాగర్‌కు పెద్దఎత్తున వరద వస్తుండటం, నీటిమట్టం భారీగా ఉన్న సమయంలో రక్షణ గోడ వెనుక గేటును ఏర్పాటు చేసి, సొరంగాన్ని పూర్తిస్థాయిలో ఓపెన్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. గేటు ఏర్పాటు పనులు పూర్తిస్థాయిలో చేయలేదని తెలుస్తున్నది. సాగర్‌లో నీటిమట్టం భారీగా తగ్గిన తర్వాతగానీ సుంకిశాల పనులు మొదలయ్యేలా లేవు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం జలమండలి రోజుకు 270 మిలియన్ గ్యాలన్ల కృష్ణాజలాలను తరలిస్తోంది. ఇందుకోసం నాగార్జునసాగర్ నుంచి ఏఎమ్మార్పీ ద్వారా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని ఎత్తిపోస్తారు. అక్కడి నుంచి కోదండాపూర్ వద్ద నిర్మించిన నీటిశుద్ధి కేంద్రంలో శుద్ధి చేసిన తర్వాత పైప్‌లైన్ల ద్వారా నగరానికి తరలిస్తారు. అయితే, నాగార్జునసాగర్‌లో కనీసంగా 510 అడుగుల నీటిమట్టం ఉంటేనే ఏఎమ్మార్పీ మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోయడం సాధ్యమవుతుంది. అందుకే వేసవిలో అత్యవసర మోటర్ల ద్వారా నీటిని పంపింగ్ చేయాల్సిన పరిస్థితి ఉంటుంది.

హైదరాబాద్‌కు తాగు నీళ్లందించే పథకం

నాగార్జునసాగర్ జలాశయ డెడ్ స్టోరేజీ సుమారు 492 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు కూడా హైదరాబాద్‌కు తాగునీటిని తరలించేందుకు వీలుగా సుంకిశాల పథకాన్ని చేపట్టారు. వాస్తవానికి 1980వ దశకంలో రూపొందించిన ఈ పథకాన్ని స్థానిక రైతుల ఆందోళనలతో పక్కన పెట్టారు. 2001-03లో చంద్రబాబు హయాంలో రూ.350కోట్లు విడుదలైనా సుంకిశాల పథకాన్ని పక్కనపెట్టి, ఏఎమ్మార్పీ ద్వారా నగరానికి కృష్ణాజలాల తరలింపు పథకం మొదటి దశ పనులను పూర్తి చేశారు. అనంతరం కాలక్రమేణా మరో రెండు దశలు పూర్తయినా సుంకిశాల పట్టాలెక్కలేదు. దాదాపు 21 ఏండ్ల తరువాత అంచనా వేసి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.2,215 కోట్లతో ఈ పథకం పనులు మొదలయ్యాయి. అయితే, కొద్ది నెలలుగా పనుల్లో జాప్యం జరుగుతోంది.

నీటిమట్టం పెరిగేకొద్దీ పెరిగిన ఒత్తిడి

సాగర్ డెడ్‌స్టోరేజీ నుంచి సొరంగ మార్గం ద్వారా సుంకిశాల వద్ద నిర్మించిన పంపుహౌజ్ వరకు నీటిని తరలించి, అక్కడ మోటార్లతో లిఫ్టు చేసి, పైప్‌లైన్ల ద్వారా కోదండాపూర్ వరకు జలాలను తరలించడం ఈ పథకం స్వరూపం. సాగర్‌లో నీటిమట్టం ఆధారంగా తెరిచేందుకుగాను మూడు స్థాయిల్లో (ఒక్కో లెవల్‌లో ఒక్కోటి చొప్పున) మూడు సొరంగ మార్గాలను నిర్మించారు. అయితే మొత్తం పథకం పనులు పూర్తై, మోటార్లను బిగించిన తర్వాత సొరంగాలను వంద శాతం పూర్తి చేస్తారు. అప్పటివరకు నాగార్జునసాగర్ వైపు కొంతమేర తవ్వకుండా వదిలివేస్తారు. తద్వారా సాగర్‌లోని నీళ్లు సొరంగంలోకి రాకుండా ఉంటాయి. అదేవిధంగా సొరంగాల ద్వారా పంపుహౌజ్‌లోకి నీళ్లు వచ్చే ప్రాంతంలో ముందు జాగ్రత్త చర్యగా భారీస్థాయి రక్షణ గోడ (రిటెయినింగ్ వాల్) నిర్మించారు. ఇప్పటికే పథకంలో భాగంగా సుంకిశాల నుంచి కోదండాపూర్ వరకు పైప్‌లైన్ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఎనిమిది మీటర్ల డయా (వ్యాసం)తో సొరంగ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. 82 మీటర్ల లోతులో ఉన్న పంపుహౌజ్‌లో మోటార్ల ఏర్పాటుకుగాను ప్రాథమిక పనులను ఇటీవల మొదలుపెట్టారు. సుమారు రెండు నెలల్లోనే కొన్ని మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోయాలనే ఉద్దేశంతో అధికారులు పది, పదిహేను రోజుల కిందట మధ్యస్థాయిలో ఉన్న సొరంగంలో రక్షణగోడకు వెనుక భాగాన గేట్‌ను అమర్చారు. ఎలాగూ గేటు, రక్షణ గోడ ఉన్నదనే భావనతో ఆ సొరంగాన్ని పూర్తిస్థాయిలో ఓపెన్ చేశారు. కానీ, సాగర్ నిండటంతో గేటుపై ఒత్తిడి తీవ్రమైంది. ఈ పరిణామాన్ని ఇంజినీర్లు సరిగ్గా అంచనా వేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అంచనా లోపంతోనే ప్రమాదమా?

ప్రమాదానికి ఇంజినీర్ల అంచనా లోపమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. సాగర్‌కు పెద్దఎత్తున వరద వస్తున్న సమయంలో సొరంగం పూర్తిస్థాయిలో ఓపెన్ చేయకుండా ఉండాల్సిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆ సమయంలో సాగర్‌లో సుమారు 528 అడుగుల నీటిమట్టం ఉండటంతోపాటు శ్రీశైలం నుంచి రెండు లక్షల క్యూసెక్కులకుపైగా వరద వచ్చి చేరుతున్నది. ఈ సమయంలో దాదాపు 462-580 అడుగుల స్థాయిలో ఉండే సొరంగంలో గేటు అమర్చి, పూర్తిస్థాయిలో ఓపెన్ చేయడం వల్లే జలాల ఒత్తిడికి అవి తాళలేకపోయాయని ప్రత్యక్షసాక్షులు చెప్పారు. మరోవైపు మిడిల్ టన్నెల్‌లో రక్షణ గోడ వెనుక గేటు అమర్చిన అధికారులు పంపుహౌజ్ స్లాబ్ పూర్తయిన తర్వాత దాని నుంచి గేటుకు టైబీమ్స్ నిర్మించాల్సి ఉన్నదని, ఆ పనులు పూర్తయిన తర్వాత సొరంగం పూర్తిస్థాయిలో ఓపెన్ చేస్తే బాగుండేదని మరికొందరు ఇంజినీర్లు అభిప్రాయపడుతున్నారు.

క్షణాల్లోనే కుప్పకూలిన గోడ

సుంకిశాల పంపుహౌజ్‌లో ప్రస్తుతం మోటార్ల బిగింపునకు సంబంధించిన సివిల్ పనులు జరుగుతున్నాయి. ఇందుకోసం ఒక్కో షిఫ్ట్‌లో వందమందికిపైగా మూడు షిఫ్టుల్లో కార్మికులు పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల ఒకటో తేదీన ఉదయం ఆరు గంటలకు కార్మికులు షిఫ్టు ముగించుకొని పంపుహౌజ్ నుంచి వాహనంలో బయటికి వచ్చారు. ఆ సమయంలోనే పెద్ద పెద్ద శబ్దాలతో ఒక్కసారిగా రక్షణ గోడ కుప్పకూలింది. సొరంగంలో నుంచి కృష్ణాజలాలు ఉవ్వెత్తున ఎగిసి వచ్చి గేటును తన్నుకొని, రక్షణ గోడను కూల్చి పంపుహౌజ్‌లోకి వచ్చాయి. షిఫ్టు మారే సమయం కావడంతో అప్పటివరకు పని చేసిన కార్మికులు వెళ్లిపోతున్నారు. వచ్చే వారు ఇంకా రాలేదు. అర గంట ముందైనా, తర్వాతనైనా ఈ ఘటన జరిగి ఉంటే ప్రాణ నష్టం భారీగా ఉండేదని ప్రత్యక్షసాక్షి ఒకరు చెప్పారు. అందులో భారీ క్రేన్, టిప్పర్లు, ఇతర పరికరాలు ఉన్నట్టు తెలిసింది. దీంతో కోట్లల్లోనే నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది.

ఎండా కాలానికి ఆగాల్సిందే..

వచ్చే ఎండాకాలానికిగానీ ప్రాజెక్టులో నీటిమట్టం 510 అడుగులకు దిగిరాదు. ఆ సమయంలో మాత్రమే పంపుహౌజ్‌లో నీటిని ఖాళీ చేసే అవకాశం ఉంటుందని ఇంజినీర్లు భావిస్తున్నారు. ఇలా కాకుండా అధునాతన పద్ధతుల్లో భారీ మోటార్ల ద్వారా నీటిని తోడాలన్నా ముందుగా సొరంగంలోకి నీళ్లు రాకుండా అడ్డుకట్ట వేయడమనేది పెను సవాల్ వంటిదని అంటున్నారు. దీంతో ఈ ప్రాజెక్టు మరో మూడేండ్ల వరకైనా పూర్తయ్యే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా, ఘటన జరిగి వారం రోజులైనా జలమండలి అధికారులు మాత్రం విషయాన్ని బయటికి పొక్కనీయకుండా గోప్యంగా ఉంచారు.

ప్రపంచబ్యాంకు ఒప్పందాలు ప్రజలముందుంచాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా ప్రపంచబ్యాంకు అధ్యక్షుడితో కొన్ని ఒప్పందాలు చేసుకున్నట్టు వార్తలు వెలు వడ్డాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య తెలిపారు. పెట్టుబడుల కోసం విదేశీ పర్యటనకు వెళ్లిన విషయం ప్రజలకు ముందే తెలిసినప్పటికీ ప్రపంచబ్యాంకుతో ఒప్పందాలు మీడియాలో చూ సేవరకు ఎవరికీ తెలియదని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రపం చబ్యాంకుతో చేసుకున్న ఒప్పందాలు, ఆ తర్వాత వాటి పర్యవసానాలు ప్రజల ముందున్నాయని గుర్తు చేశారు. ప్రపంచబ్యాంకు అప్పుల స్వభావం, అది పెట్టే షరతులు ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకమని తెలిపారు. ప్రపం చబ్యాంకుతో ఒప్పందం అనగానే ప్రజలకు ఆందోళన సహజమని పేర్కొ న్నారు. అందువల్ల ఇప్పుడు ప్రపంచబ్యాంకుతో చేసుకునే ఒప్పందాల పూర్తి వివరాలను ప్రజలముందుంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

- 26 గేట్ల ద్వారా నీటి విడుదల



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద కొనసాగుతోంది. గురువారం శ్రీశైలం జలాశయం నుంచి 3,52,158 క్యూసెక్కుల వరద వస్తుండటంతో నాగార్జునసాగర్ డ్యామ్ అధికారులు 26 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. 26గేట్లను 5అడుగులు, 4గేట్లను 10అడుగుల మేర ఎత్తి 2,25,462 క్యూసెక్కుల నీటిని మొత్తం 26గేట్ల ద్వారా వరద నీటిని దిగు వకు విడుదల చేస్తున్నారు. బుధవారం ఉదయానికి ఎగువ నుంచి వరద తగ్గుముఖం పట్టడంతో 18 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల గురువారం ఉదయం మళ్లీ వరద ప్రవాహం పెరగటంతో మిగతా 8గేట్లను ఎత్తారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా, ప్రస్తుతం 585.90 అడుగుల వద్ద నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 300.0315 టీఎం సీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడు తూ 28,420 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 8144 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 8193 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 2,72,019 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల సందడి

కృష్ణా నది బిరా బిరామంటూ పరిగెడుతూ సందడి చేస్తోంది. నాగార్జునసాగర్ జలాశయం 26 క్రస్ట్ గేట్ల నుంచి కిందకు పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీ లాంచీ స్టేషన్, డ్యామ్, జలవిద్యుత్ కేంద్రం, కొత్త వంతెన, పాత వంతెన వద్ద పర్యటకులతో కిక్కిరిసిపోయాయి. డ్యామ్ భద్రత కారణంగా పర్యాటకులను ఎవరినీ అనుమతించక పోవడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

11న సీతారామ ట్రయల్ రన్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సీతారామా ప్రాజెక్ట్ ఈనెల 15న ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందుగా ఈనెల 11న ట్రయల్ రన్ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ సన్నాహాలు చేస్తున్నది. ఆగస్ట్ 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్‌ను స్థానిక రైతులు, ప్రజలకు అంకితం చేయనున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలోనే రెండు, మూడు పంపులను ట్రయల్ రన్ ద్వారా మంత్రి, నీటిపారుదల శాఖ ఇంజినీర్లు పరీక్షించనున్నారు. అనంతరం మంత్రి వైరాకు వెళ్లి సీఎం పాల్గొనే బహిరంగసభ ఏర్పాట్లను సైతం మంత్రి పరిశీలిస్తారు. అలాగే నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవి దేవులపల్లి మండలం దున్నపోతుల గండికి చేరుకుని అక్కడ నిర్మించ తలపెట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలిస్తారు. ఆ తర్వాత మిర్యాల గూడలో నీటిపారుదల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్ పాల్గొంటారని ఆయన కార్యాలయం గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ప్రత్యేక అనుభూతితో వెళ్తున్నా

- సీ.ఎన్.రఘు ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్‌భవన్ పరివార్ సభ్యులతో కలిసి పని చేయడం సంతోషం కలిగించిందని గవర్నర్ జాయింట్ సెక్రెటరీ సీ.ఎన్.రఘు ప్రసాద్ తెలిపారు. ఆయన తన మాతృ సంస్థ జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బదిలీ అయిన నేపథ్యంలో గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన వీడ్కోలు అభినందన కార్యక్రమంలో మాట్లాడారు. రాజ్ భవన్ నుంచి ప్రత్యేక అనుభూతితో వెళ్తున్నట్టు తెలిపారు. రాజ్‌భవన్‌లో ఐదేండ్ల పాటు విధులు నిర్వహించిన రఘు ప్రసాద్ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవానీ శంకర్ తదితరులు మాట్లాడుతూ రఘు ప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రఘు ప్రసాద్ కు శాలువ కప్పి జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

పీసీసీ పీఠంపై 'పీటముడి'

- రేసులో ఆ 'నలుగురు' నేతలు
- అధ్యక్షుని ఎంపికలో ఆలస్యానికి కారణమిదే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర కాంగ్రెస్ నూతన సారథి ఎంపికపై పీటముడి పడింది. అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమయ్యే కొద్దీ పార్టీలో ఉత్కంఠ నెలకొంది. సీఎం రేవంత్‌రెడ్డి తర్వాత అధ్యక్షులు ఎవరనే చర్చ పార్టీలో కొంత కాలంగా జరుగుతున్నది. అయినప్పటికీ అధిష్టానం ఇంకా తేల్చడం లేదు. అధ్యక్ష రేసులో నలుగురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అందులో ఎవర్ని ఎంపిక చేయాలనే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన, సలహాలకు అధిష్టానం అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మాదిగ, గిరిజన సామాజిక తరగతికి చెందిన నాయకులకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సరైందిగా సీఎం భావిస్తున్నట్టు తెలిసింది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రావడం వెనుక తెలంగాణ, పంజాబ్ ప్రభుత్వాలు కీలక పాత్ర పోషించాయనేది టాక్. అందులో ముఖ్యంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ ప్రదర్శించినట్టు శాసనసభలో చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్లలో అవసరమైతే ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామంటూ శాసనసభలో సీఎం ప్రకటించారు. తద్వారా ఆయా వర్గాలను దరి చేర్చుకునేందుకు ప్రయత్నించారు. వర్గీకరణ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించిన సీఎం...ఆ పరంపరంలో అధ్యక్ష పదవిని ఆ సామాజిక తరగతికి చెందిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు అప్పగించాలని భావిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఆ పదవి సంపత్‌కు ఇవ్వడం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రేవంత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే, పార్టీకి కీలకమైన అధ్యక్ష పదవి కూడా అదే జిల్లాకు చెందిన నేతకు అప్పగించడం ద్వారా తప్పుడు సంకేతాలు పోతాయన్న వాదన వినిపిస్తున్నది. లేకపోతే ఎస్సీ వర్గీకరణను గంపగుత్తగా బీజేపీ ఖాతాలో వేసుకునే ప్రమాదముందనేది సీఎం అంచనా. అయినా సరే ఆయన్ను నియమించడం ద్వారా బీజేపీకి దగ్గరవుతున్న నేతకు చెక్ పెట్టొచ్చని రేవంత్‌రెడ్డి ఆలోచన ఉంది. కాంగ్రెస్ అధిష్టానం మాత్రం అందుకు భిన్నంగా ఆలోచిస్తున్నట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. బీసీ సామాజిక తరగతికి చెందిన నేతలకు పీఠం అప్పగించాలని భావిస్తున్నది. ఆ సామాజిక తరగతిలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహేష్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. ఆయనకు మరో పదవి ఎందుకనే వాదన అధిష్టానం వద్ద వినిపిస్తున్నట్టు సమాచారం. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా మహేష్ ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారనే పేరుంది. పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఆయనకు మంచి పట్టు ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ప్రచార కమిటీ చైర్మెన్‌గా ఉన్న తనకు ఆ పదవి ఇవ్వాలని మధుయాష్కీ కోరుతున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి ఆయనకు కాంగ్రెస్ బీఫామ్ ఇచ్చిందనీ, కానీ ఆయన విజయం సాధించలేదు. ఓడిపోయిన నాయకుడికి అధ్యక్ష పదవి ఎందుకని పార్టీలో మరో చర్చ జరుగుతున్నది. తానొక్కడినే ఓడిపోలేదనీ, హైదరాబాద్ పరిధిలోని కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారని మధుయాష్కీ అంటున్నారు. ఎన్నికల ప్రచార కమిటీ చైర్మెన్‌గా ఉన్న ఆయన తన నియోజకవర్గం దాటి ఎక్కడా ప్రచారం చేయలేదనీ, ఆ బాధ్యతలను పెద్దగా పట్టించు కోలేదనే విమర్శలున్నాయి. టీపీసీసీ పీటముడి విప్పేందుకు సీఎం రేవంత్‌రెడ్డి గిరిజన నేత, ఎంపీ బలరాం నాయక్ పేరును తెరపైకి తీసుకొస్తున్నారు. ఆయన కేంద్ర మంత్రిగా పని చేశారు. పార్టీకి అత్యంత లాయలిస్ట్‌గా పేరుంది. అధిష్టానంతో మంచి సంబంధాలు కూడా ఉన్నాయి. అధ్యక్షుడు ఎవరనే చర్చకు ఆగస్టు 20 తర్వాత శుభం కార్డు పడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందో వేచి చూడాల్సిందే.

ఉద్యమాలతోనే రైతు సమస్యలు పరిష్కారం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్
- విత్తనోత్పత్తి రైతు సంఘం రాష్ట్ర సదస్సు
- నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - జమ్మికుంట


ఐక్య ఉద్యమాలు, పోరాటాల ద్వారానే రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విత్తన రైతుల సంఘం రాష్ట్ర సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ.. దేశంలో రైతు ఆత్మహత్యలు ప్రతి ఏటా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మోడీ ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించడం లేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం మూలంగా పెట్టుబడులు కూడా రావడం లేదని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. కానీ కార్పొరేట్, బహుళజాతి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వ్యవసాయం రైతుకు లాభసాటి అయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధివిధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. విత్తనోత్పత్తి రైతుల సంఘం నూతన కమిటీ రాష్ట్రవ్యాప్తంగా విత్తన రైతుల సమస్యలను అధ్యయనం చేసి, రైతులను ఐక్యం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.

సదస్సు తీర్మానాలు :

- పంట నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలి.
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదు కోవాలని, ప్రతి రైతు కుటుంబానికీ ఉద్యోగం, రూ.20లక్షల పరిహారం చెల్లించాలి.
- రైతులతో కంపెనీ ఉత్పత్తి ఒప్పందం చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలి.
- విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయి.. అందువల్ల రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.
- సమగ్రమైన రైతు రక్షణ చట్టం చేయాలి.
- రైతుల నుంచి సేకరించే విత్తనాలకు శాస్త్రీయంగా ధర నిర్ణయించి అమలు చేయాలి.
- నకిలీ విత్తనాలను అరికట్టాలి. అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- విత్తన రైతుకు సాంకేతిక సలహాలు, వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలి.
- ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించి, విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం చెల్లించాలి.
- శాస్త్రవేత్తలతో విత్తన రైతులకు శిక్షణ ఇప్పించాలి. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలి.

ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు మిల్కూరి వాసుదేవరెడ్డి, నాయకులు శీలం అశోక్, గుండేటి వాసుదేవ్, కాగిత లింగారెడ్డి, బి.రాజు, అశోక్‌రెడ్డి, రాజిరెడ్డి, యుగంధర్, మల్లయ్య, తిరుపతి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా వర్గ వెంకట్‌రెడ్డి



విత్తనోత్పత్తి రైతు సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్‌గా వర్గ వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా చల్లారపు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, బాసిర సంపత్‌రావు, చెలుపూరి రాములు, వి.చంద్రమౌళి, రమాదేవి, రాయిశెట్టి రమేష్ ఎన్నికయ్యారు.

గ్రామీణాభివృద్ధిపై సీతక్క నజర్

- 13 నుంచి ఉమ్మడి జిల్లాల్లో మంత్రి పర్యటన
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలపై సమీక్షలు
- మంత్రితో పాటు వెళ్లనున్న ఆయా శాఖల ఉన్నతాధికారులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) మరింత నజర్ పెట్టారు. ఇప్పటివరకూ హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లు, రాష్ట్ర స్థాయి సమీక్షలు నిర్వహించిన ఆమె క్షేత్రస్థాయి సమస్యలపై మరింత అధ్యయనం చేసేందుకు ఉమ్మడి జిల్లాల బాట పట్టనున్నారు. మంత్రితో పాటు ఆ రెండు శాఖలకు చెందిన కార్యదర్శులు, ఉన్నతాధికారులు కూడా వెళ్లనున్నారు. 13వ తేదీ నుంచి ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక్కో రోజు సమయం కేటాయించనున్నారు. ఉదయం పూట ఒక శాఖపై, మధ్యాహ్నం పూట మరో శాఖపై సమీక్ష నిర్వహించనున్నారు. అలా వీలుకాకపోతే ఒక్కో శాఖకు 2 గంటలు కేటాయించనున్నారు. ప్రధానంగా ఆ రెండు శాఖలకు సంబంధించి ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులు, సమస్యలను ఎలా పరిష్కరించాలి? గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఇంకేం కల్పించాలి? అనే దానిపై ప్రధానంగా చర్చించనున్నట్టు తెలిసింది. అనంతరం జిల్లాల వారీగా ప్రణాళికలు రూపొందించి గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం. అదే సమయంలో సీఎస్ఆర్ ఫండ్ ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసేలా కంపెనీలను ప్రోత్సహించడం, ఆయా గ్రామాల్లో ఉన్నతస్థాయిలో ఉన్నవారిని గ్రామీణాభివృద్ధిలో పాలుపంచుకునేలా చేయడం వంటి వాటికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలించనున్నట్టు తెలిసింది.

పంచాయతీరాజ్ శాఖలో నెలకొన్న ప్రధాన సమస్యలేంటి? పదేండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులేంటి? ఇంకా చేయాల్సిన పనులేంటి? పంచాయతీరాజ్ శాఖ రోడ్ల నిర్వహణ ఎలా ఉంది? ఏయే జిల్లాలో ఏ సమస్య తీవ్రంగా ఉంది? వాటి పరిష్కార మార్గలేంటి? ఎంత మేర నిధులు అవసరం అవుతాయి? నూతన గ్రామ పంచాయతీల్లో మౌలిక సౌకర్యాల కల్పన ఎలా ఉంది? అన్ని గ్రామాలకు భగీరథ నీళ్లు అందుతున్నాయా? లేదా? లేదంటే ఏం చర్యలు చేపట్టాలి? సర్పంచులకు ఏయే పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి? పారిశుధ్య నిర్వహణను మరింత పకడ్బందీగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలేంటి? స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహణ ఎలా ఉంది? ప్రభుత్వ లక్ష్యం మేరకు ఈసారి మొక్కలు నాటారా? లేదా? తదితర అంశాలపై ఆమె మండలాల వారీగా దృష్టి పెట్టి సమీక్షలు నిర్వహించనున్నట్టు తెలిసింది.

గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న హరితహారం మీద కూడా ఫోకస్ పెట్టనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. మహిళా, శిశు సంక్షేమ శాఖలో భాగంగా పంచాయతీల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్స్ నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించనున్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన నుంచి రాగానే మహబూబ్‌నగర్ జిల్లాలో అంగన్ వాడీ ప్రీస్కూల్‌ను మొదట ప్రారంభించే అవకాశం ఉంది. మహిళా సంఘాలు సొంత కాళ్ల మీద ఆర్థికంగా ఎదిగేందుకు స్థానిక అవసరాలు, వనరుల ఆధారంగా ఏయే ఉత్పత్తులు తయారు చేయించాలి? వాటికి మార్కెటింగ్ సౌకర్యాల కల్పన? మెరుగైన ప్రోత్సాహకాలు, తదితరాలపై దృష్టి సారించనున్నట్టు తెలిసింది.


సాగునీటి శాఖలో రిటైర్డ్ ఇంజినీర్ల పున:నియామకం: జీవో జారీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సాగనీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖలో రిటైర్డ్ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులను పున:నియామకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జీవో నెంబరు 202ను ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా విడుదల చేశారు. ఈ శాఖలో మొత్తం 72 రిటైర్డ్ ఇంజినీర్లకు సంబంధించి పనితీరు, ఇతర అంశాలను ఉన్నతాధికారులు సమీక్ష చేశారు. విస్తృత సంప్రదింపుల అనంతరం వీరిలో దాదాపు 30 మందికిపైగా రిటైర్డ్ ఇంజినీర్లు, సాంకేతిక సహాయకులను పున:నియమించలేదు. సర్వీసు పరమైన సమస్యలు, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో ఆరోపణలు ఉన్నవారిని పక్క నబెట్టారు. మిగతా 40 మందిని తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.కాగా మాజీ ఈఎన్సీ సి.మురళీధర్ రాజీనామా చేయగా, కాళేశ్వరం ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లును సర్వీసు నుంచి ప్రభుత్వం టర్మినేట్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో వీరిని నియమించలేదు. అలాగే సాగునీటి శాఖ సల హాదారు కె.పెంటారెడ్డిని మాత్రం ఈ ఏడాది నవంబరు 15 వరకు కొనసా గిస్తున్నట్టుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మిగతా వారందరిని కొత్తగా ఏఈలు, ఏఈఈలు నియామకం జరిగాక తొలగించనున్నారు. ఈమేరకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జీవో ప్రకారం చర్యలు తీసుకోవాలని సాగునీటి శాఖ ఈఎన్సీ జనరల్ జి. అనిల్‌కుమార్‌ను సర్కారు ఆదేశించింది.

ఉన్నత విద్యలో చదువుకునే వాతావరణం కల్పించాలి

- వినూత్న ఆలోచనలను పెంపొందించాలి : ఉన్నత విద్యామండలి అధికారులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విశ్వవిద్యాలయాల చాన్సలర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా గవర్నర్‌గా బాధ్యతలను చేపట్టినందుకు జిష్ణుదేవ్ వర్మకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత విద్యారంగంపై చర్చించారు. విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోపై వారి మధ్య చర్చ జరిగింది. ఉన్నత విద్యారంగంలో ఉన్నత విద్యామండలి పోషిస్తున్న పాత్ర గురించి చైర్మెన్ లింబాద్రి వివరించారు. ఉన్నత విద్యామండలి పనితీరును గవర్నర్ అభినందించారు. ఉన్నత విద్యలో విద్యార్థులకు చదువుకునే వాతావరణం కల్పించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో వినూత్న ఆలోచనలను పెంపొందించాలని కోరారు.

ఇండ్ల స్థలాలను పునరుద్ధరించాలి

- మంత్రి సీతక్కకు వ్యవసాయ కార్మిక సంఘం వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ హయంలో కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలము, జంగంపల్లి గ్రామంలో సర్వే నెం 985, 990, 991ల ఇండ్ల స్థలాలిచ్చారనీ, వాటిని పునరుద్ధరించి మీటర్, కరెంట్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త నర్సింహులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రాన్ని అందించారు. కొందరు బీఆర్ఎస్. నాయకులు విడిసి 'పేరుతో అక్కడ నివాసముంటున్న వారిపై, మహిళలపై దాడులకు పాల్పడ్డారని తెలిపారు. అనంతరం వాళ్ల గుడిసెలను తగలబెట్టారని పేర్కొన్నారు. వీరికి మద్దతగాహైకోర్ట్ 130 మందికి ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఇట్టి స్థలంలో నివాసముంటున్న పేద ప్రజలకు కరెంట్, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు సీపీగెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరంలో వివిధ విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల కానున్నాయి. ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ రిజిస్ట్రార్ పి లక్ష్మినారాయణ హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేస్తారు. 45 సబ్జెక్టుల్లో ప్రవేశాలకు గతనెల ఆరు నుంచి 16వ తేదీ వరకు సీపీగెట్ రాతపరీక్షలను నిర్వహించారు. 73,342 మంది దరఖాస్తు చేయగా, 64,765 మంది పరీక్షలకు హాజరయ్యారు.

వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

చట్టంపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించామని, ఎంతోమంది ప్రజలతో మాట్లాడామని, వారి అభిప్రాయాలు తెలుసుకున్న తరువాత మాత్రమే ఈ బిల్లు తీసుకొచ్చామని అన్నారు. అనేకమంది ముస్లిం పెద్దలు, ముస్లిం సంస్థలను కలిసి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా బిల్లు తీసుకొచ్చినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ప్రజల అభిప్రాయాలు స్వీకరించామన్నారు. ఎవరిని సంప్రదించకుండా బిల్లు తీసుకొచ్చామనడం సరికాదన్నారు. వక్ఫ్‌బోర్డుల పేరుతో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఎందరో ముస్లింలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. మాఫియా నాయకత్వంలో వక్ఫ్‌బోర్డులు నడుస్తున్నాయని చెప్పారని, వాళ్లపేర్లు తాను సభలో చెప్పడం సమంజసం కాదన్నారు. ఎందరో సామాన్య ప్రజలతో మాట్లాడిన తరువాత వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఢిల్లీ, పాట్నా, లక్నో జమ్ము-కశ్మీర్‌లో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఏపీ, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కర్నాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్.. ఇలా అన్ని రాష్ట్రాల నుంచి ముస్లిం సంస్థల ప్రతినిధులు వచ్చి వక్ఫ్‌బోర్డులో అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదులు చేశారన్నారు. వక్ఫ్‌బోర్డును కాపాడటంతో పాటు ఇప్పటివరకు అవకాశాలు పొందని ముస్లిం సమాజం అవకాశాలు పొందేలా సవరణలు తీసుకొస్తున్నట్టు మంత్రి తెలిపారు. వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయొద్దని కోరారు. ఈబిల్లును వ్యతిరేకించే వ్యక్తులను ముస్లిం సమాజం క్షమించదన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే వ్యక్తులను సామాన్య ముస్లింలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించడం సరికాదన్నారు. ప్రతి సభ్యుడు ఈ బిల్లుకు మద్దతు తెలిపాలని కిరణ్ రిజిజు కోరారు.

మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి

ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లును ప్రతిపక్ష ఇండియా ఫోరం తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అని కాంగ్రెస్ ఆరోపించింది. వక్ఫ్ చట్టంలో ప్రతిపాదిత మార్పుల వెనుక ప్రేరణ విభజన రాజకీయాలకు పాల్పడటమేనని కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అన్నారు. ఈ బిల్లు సమాఖ్య వ్యవస్థపై, రాజ్యాంగంలో పొందుపరిచిన మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అని అన్నారు. తాము హిందువులమని, అదే సమయంలో ఇతర మతాల విశ్వాసాలను గౌరవిస్తామని తెలిపారు. "మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలకు ఈ బిల్లు ప్రత్యేకం. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలు గుణపాఠం చెప్పారని మీకు అర్థం కావడం లేదు. ఇది ఫెడరల్ వ్యవస్థపై దాడి" అని ఆయన అన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంపై ప్రభుత్వం చేస్తున్న దాడి అని అన్నారు. "ఈ బిల్లు ద్వారా ముస్లిమేతరులు కూడా వక్ఫ్ పాలక మండలిలో సభ్యులుగా ఉండాలనే నిబంధన పెడుతున్నారు. ఇది మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి... మీరు మొదటగా ముస్లింపై దాడి చేస్తోన్నారు. తరువాత క్రిస్టియన్లు, ఆ తరువాత జైనులు, సిక్కులు, పార్శీలు ఇలాంటి విభజన రాజకీయాలను భారత ప్రజలు సమర్థించరు. ఈ విషయం అధికారంలో ఉన్న నేతలకు అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు.

బిల్లును వెనక్కి తీసుకోండి :సీపీఐ(ఎం) ఎంపీ కె. రాధాకృష్ణన్

ఈ బిల్లు దేశానికి ముఖ్యమైన భిన్నత్వంలో ఏకత్వానికి వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) ఎంపీ కె. రాధాకృష్ణన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన మత హక్కుకు వ్యతిరేకమైనదని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26, 27, 28,29, 30కి విరుద్ధంగా ఉందన్నారు. ఈ బిల్లు ప్రకారం వక్ఫ్ బోర్డు అనేది నామినేటెడ్ బోర్డు కాబోతుందని, ఈ బిల్లు తీసుకురాకముందు ప్రభుత్వం భాగస్వామ్య పక్షాలతో ఎటువంటి సంప్రదింపులు చేయలేదని విమర్శించారు. కనుక ఈ బిల్లును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లును ఎస్పీ ఎంపీ మోహిబ్బుల్లా, టీఎంసీ ఎంపీలు సుదీప్ బందోపాధ్యాయ, కళ్యాణ్ బెనర్జీ, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎస్పీ ఎంపీ అఖిలేష్ యాదవ్, ఎన్‌సిపి ఎంపీ సుప్రియా సులే, ఐయుఎంఎల్ ఎంపీ ఈటి మహ్మద్ బషీర్, ఆర్ఎస్‌పి ఎంపీ ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్, విసికె ఎంపీ తిరుమవలవన్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగొయ్, ఇమ్రాన్ మసూద్, నేషనల్ కాన్ఫెరెన్స్ అల్తాఫ్ అహ్మద్, సీపీఐ ఎంపీ సుబ్బరాయన్, టీఎంసీ ఎంపీ సౌగత్ రాయ్ వ్యతిరేకించారు.

మీ మా హక్కులు హరిస్తున్నారు : అఖిలేశ్‌యాదవ్

సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పార్లమెంట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులను కాలరాస్తున్నారని, ఆయన కోసం ప్రతిపక్షాలు పోరాడాల్సి వస్తోందని అన్నారు. వక్ఫ్ (సవరణ) బిల్లుపై చర్చ సందర్భంగా అఖిలేశ్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీ మా హక్కులను హరించివేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి మీరే (స్పీకర్) న్యాయమూర్తి. కానీ మీ హక్కులు హరించివేస్తున్నారని నేను విన్నాను. మీ కోసం మేము పోరాడాలి" అని అన్నారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు స్పీకర్‌ను అవమానించడమేనని, స్పీకర్ హక్కులు ప్రతిపక్షానికి చెందినవి కావని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ హక్కులు సభ మొత్తానికి చెందుతాయని, ఈ విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. స్పీకర్ హక్కులను పరిరక్షించేది తమరు కాదని అమిత్ షా అన్నారు. కాగా ఈ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా కూడా స్పందించారు. తనపైనా, సభలోని ఇతర సభ్యులు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, తాను ఇదే కోరుకుంటున్నానని అన్నారు. స్పీకర్ స్థానంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయకూడదని వ్యాఖ్యానించారు.

బిల్లును వ్యతిరేకిస్తున్నాం: మిథున్ రెడ్డి

వైసీపీ ఎంపీ పివి మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, ఈ బిల్లు తీసుకొచ్చే ముందే ముస్లిం వర్గంతో సంప్రదింపులు చేయాల్సి ఉందన్నారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడిన అన్ని అంశాలతో ఏకీభవిస్తున్నామని అన్నారు.

బిల్లుకు మద్దతు ఇస్తున్నాం : జీఎం హరీశ్

ప్రభుత్వం ఈ బిల్లును తీసుకురావడాన్ని తాము అభినందిస్తున్నామని టీడీపీ ఎంపీ జీఎం హరీశ్ అన్నారు. మత సంస్థలకు ఆస్తులు డొనేట్ చేసేవారి ప్రయోజ నాలను కాపాడాలని అన్నారు. ఆ ప్రయోజనాలు దుర్వినియోగమైతే, ఆ వ్యవస్థలో పారదర్శకత కోసం సంస్కరణలు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ బిల్లుకు తాము మద్దతు ఇస్తున్నామని అన్నారు. జేడీయూ ఎంపీ లలన్ సింగ్, శివసేన (షిండే) ఎంపీ శ్రీకాంత్ ఏక్‌నాథ్ మద్దతు తెలిపారు.




అస్తమించిన అరుణతార

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ విద్యాలయలో విద్యనభ్యసించి, కోల్‌కతా ప్రెసిడెన్సీ కళాశాలలో బెంగాలీ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. బెంగాలీ (ఆనర్స్)లో బీఏ డిగ్రీ పొందారు. డమ్‌డమ్‌లోని ఆదర్శ్ షంకా విద్యామందిర్‌లో కొంతకాలం ఉపాధ్యాయుడిగా చేరారు. అనంతరం 1966లో రాజకీయాలకు పూర్తిగా అంకితమై సీపీఐ (ఎం)లో చేరారు. బుద్ధదేవ్‌లోని నాయకత్వ లక్షణాలను గుర్తించిన నేత ప్రమోద్ దాస్‌గుప్తా. బెంగాల్‌లో బిమన్ బోస్, అనిల్ బిశ్వాస్, సుభాష్ చక్రవర్తి, శ్యామల్ చక్రవర్తి వంటి నేతలతో పాటు బుద్ధదేవ్‌కు కూడా ఆయన రాజకీయ గురువుగా వ్యవహరించారు. 1968 జూన్‌లో బుద్ధదేవ్ డీవైఎఫ్ఐ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు.1971లో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడుగా, 1982లో పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985లో కేంద్ర కమిటీ సభ్యుడిగా, 2000వ సంవత్సరంలో పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పనిచేశారు.

చట్టసభలో ప్రవేశం

1977లో తొలిసారి కొస్సిపూర్ నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 33 సంవత్సరాల వయసులో, జ్యోతిబసు నేతృత్వంలో ఏర్పడిన తొలి వామపక్ష ప్రభుత్వంలో సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రిగా పనిచేశారు. 1982 ఎన్నికలలో ఓటమి పాలైన బుద్ధదేవ్, 1987లో జాదవ్‌పూర్ నియోజకవర్గం నుండి గెలుపొంది తిరిగి సమాచార, సాంస్కృతిక శాఖ మంత్రిగా రాష్ట్ర క్యాబినెట్‌లో చేరారు. ఓ అధికారి పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలు రావడంతో 1993లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ముఖ్యమంత్రి జ్యోతిబసుకు ప్రత్యామ్నాయ నేత కోసం సీపీఐ (ఎం) అన్వేషిస్తున్న సమయంలో బుద్ధదేవ్‌ను మళ్లీ రాష్ట్ర క్యాబినెట్‌లోకి తీసుకొని 1996లో హోం మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత మూడు సంవత్సరాలకే...అంటే 1999లో ఉప ముఖ్యమంత్రి అయ్యారు. 2000వ సంవత్సరం నవంబరులో జ్యోతిబసు స్థానంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2001 ఎన్నికల్లో లెఫ్ట్‌ఫ్రంట్‌కు నాయకత్వం వహించి ఎన్నికల్లో ఘన విజయం సాధించి పెట్టారు. ఆయన తన హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించేందుకు ఎనలేని కృషి చేశారు. 2006 ఎన్నికల్లో కూడా వామపక్ష కూటమి విజయం సాధించడంతో మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పారిశ్రామికీకరణ కోసం అలుపెరుగని కృషి చేసిన బుద్ధదేవ్‌కు 'బ్రాండ్ బుద్ధ' అనే పేరు కూడా వచ్చింది. పార్టీ విలువలకు కట్టుబడి పద్మవిభూషణ్ లాంటి పురస్కారాలను సైతం ఆయన తృణీకరించారు.

బుద్ధదేవ్ 60వ దశకం చివరలో వియత్నాం సంఘీభావ కమిటీలో ముఖ్య భూమిక పోషించారు. సైగన్ (హోచిమిన్ సిటీ) విముక్తి తర్వాత ప్రసిద్ధి చెందిన లే డక్ తో కవితను 1975లో అనువదించారు. హోచిమిన్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా వియత్నాంలో పర్యటించారు. ప్రమోద్ దాస్‌గుప్తాతో పాటు 1982లో చైనాను సందర్శించారు. తన జీవితంలో ఎన్నో విజయాలు, అపజయాలు ఎదురైనప్పటికీ స్థితప్రజ్ఞతతో ముందుకు సాగిన బుద్ధదేవ్ తుదిశ్వాస విడిచే వరకూ ప్రజల కోసమే తపించారు. బెంగాల్ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

ప్రముఖుల నివాళి

బుద్ధదేవ్ మృతికి పలువురు నేతలు పార్టీలకు అతీతంగా సంతాపం వ్యక్తం చేశారు. బుద్ధదేవ్ మృతి పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విచారం వ్యక్తపరిచారు. ఆయన మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. బుద్ధదేవ్ మృతికి సంతాప సూచకంగా గురువారం సెలవు ప్రకటించారు. 'నాకు ఆయన చాలా దశాబ్దాల నుండి తెలుసు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఇంటికి వెళ్లాను. బుద్ధదేవ్ కుటుంబసభ్యులకు, సీపీఐ (ఎం) పార్టీ సభ్యులు, మద్దతుదారులు, అనుచరులకు సంతాపం తెలుపుతున్నాను' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ కూడా బుద్ధదేవ్ మృతికి సంతాపం తెలిపారు. బుద్ధదేవ్ మరణవార్త తనను కలచివేసిందని బెంగాల్ ప్రతిపక్ష నేత, బీజేపీ ఎమ్మెల్యే సువేందు అధికారి చెప్పారు.



ఐద్వా నివాళులు

న్యూఢిల్లీ : బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి ఐద్వాతీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆ విప్లవ మూర్తికి ఘనంగా నివాళులర్పించింది. బుద్ధదేవ్ భార్య, కుమారులకు ఇతర కుటుంబ సభ్యులకు ఐద్వా తీవ్ర సానుభూతిని తెలియచేసింది. బడుగు,అట్టడుగు వర్గాల ప్రజల కోసం పనిచేసే పంథాను ఎంచుకున్న ఆయన మార్క్సిజం సిద్ధాంతాలవైపు ఆకర్షితుడై 1966లో కమ్యూనిస్టు పార్టీలో చేరారని, జీవితాంతం ఆ విలువలకే కట్టుబడ్డారని పేర్కొంది.

ఎఐకెఎస్ సంతాపం

ఆరు దశాబ్దాల పాటు పార్టీకి అంకిత భావంతో పనిచేసిన నేత బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ధావలె, విజూ కృష్ణన్‌లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేశారు. ఎఐకెఎస్ అఖిల భారత మహాసభల్లో, ర్యాలీల్లో ముఖ్య వక్తగా ఆయన చేసిన ప్రసంగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని వారు పేర్కొన్నారు. ఆయన నిరాడంబర జీవన శైలిని ఈనాడు వామపక్షాలు అనుసరించాల్సిన అవసరం వుందని అన్నారు. లాటిన్ అమెరికా నోబెల్ బహుమతి గ్రహీత గార్సియా మార్క్వెజ్, ప్రముఖ సోవియట్ కవి వ్లాదిమిర్ మయాకొవ్‌స్కీ వంటి ప్రముఖుల ముఖ్యమైన రచనలను బెంగాలీలోకి అనువదించిన ఆయన మంచి రచయిత, అనువాదకుడని పేర్కొన్నారు.

జమ్మూ కాశ్మీర్ కమిటీ సంతాపం

స్ఫూర్తిదాయకమైన విప్లవ నేత బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సిపిఎం జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. కార్మికోద్యమంలో ఎల్లప్పుడూ అగ్ర భాగాన నిలిచి పోరాడిన బుద్ధదేవ్ మంచి మేథావి, రచయిత అని నిస్వార్థమైన రాజకీయ నేత అని కొనియాడింది. అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన నిరంతరంగా పోరాడారని పేర్కొంది. బెంగాల్ ముఖ్యమంత్రిగా ఆయన కాశ్మీర్‌లో జరిపిన పర్యటనను గుర్తు చేసుకుంది.

కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నివాళి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని చెప్పారు. ఆయన యువజనుడిగా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. సుదీర్ఘకాలం పాటు మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్‌కు సేవలందించారని వివరించారు. ఆ రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో, పరిశ్రమలను నెలకొల్పడంలో క్రియాశీలకపాత్ర పోషించారని అన్నారు. ఆయన మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, జాన్‌వెస్లీ, టి సాగర్, పి ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె బాబురావు, ప్రజాసంఘాల నాయకులు కోట రమేష్, మూడ్ శోభన్ నాయక్ తదితరులు పాల్గొని బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.


నారాయణ దిగ్భ్రాంతి

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పట్ల సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కమ్యూనిస్టు మేధావి అని కొనియాడారు. ఆయన్ను అందరూ అభిమానిస్తారని తెలిపారు.

నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకుడు : ఎంసీపీఐ(యూ)

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం పట్ల ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. 11 ఏండ్లపాటు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి జీవితకాలం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకుడని తెలిపారు. త్యాగాల తరాన్ని కోల్పోవడం నేటి తరానికి ఎంతో లోటు అని పేర్కొన్నారు.

నిబద్ధత కలిగిన నేత



(మొదటి పేజీ తరువాయి)

తన విద్యార్థి దశలోనే బుద్ధదేవ్ పార్టీలో చేరారు. విద్యార్థి, యువజన ఉద్యమాల్లో, వివిధ పోరాటాల్లో ఆయన పాల్గొన్నారు. 1968లో పశ్చిమ బెంగాల్ డివైఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1971లో పార్టీ బెంగాల్ రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. 1982లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడయ్యారు. ఈ కాలంలో బుద్ధదేవ్ చాలా కీలక నేతగా ఆవిర్భవించారు. నిబద్ధత గల కార్యకర్తగా వివిధ బాధ్యతలు చేపట్టారు.

1985లో పార్టీ 12వ మహాసభలో బుద్ధదేవ్ కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. 2వేల సంవత్సరంలో పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. 2015 వరకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగారు. పార్టీ విధానాల రూపకల్పనలో ఆయన విశేషమైన, కీలకమైన సేవలందించారు.

వామపక్ష సంఘటన ప్రభుత్వంలో దాదాపు మూడు దశాబ్దాల పాటు మంత్రిగా, ముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ విశిష్ట పాత్ర పోషించారు. 2000 నవంబరులో జ్యోతిబసు వారసుడిగా ముఖ్యమంత్రి బాధ్యతలు అందుకున్నారు. ఆ తర్వాత కూడా రెండు పదవీకాలాలు ముఖ్యమంత్రిగా చేశారు. ఆ రకంగా వామపక్ష సంఘటన ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

సాంస్కృతిక సంస్థల అభివృద్ధికి, ప్రగతిశీల సాంస్కృతిక విలువలను కొనసాగించడానికి బుద్ధదేవ్ గణనీయమైన రీతిలో కృషి చేశారు. సాహిత్యం అంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. ఆయన స్వయంగా కవి, నాటక రచయిత కూడా. అనేక అంతర్జాతీయ సాహితీ రచనలను బెంగాలీలోకి అనువదించారు. చైనాలో వస్తున్న మార్పులపై ఆయన విస్తృతంగా రాశారు. ఈ అంశంపై ఒక పుస్తకాన్ని కూడా ప్రచురించారు.

అంకితభావం కలిగిన కమ్యూనిస్టుగా బుద్ధదేవ్ నిరాడంబరమైన జీవితాన్ని కొనసాగించారు. ముఖ్యమంత్రిగా వున్నపుడు, తర్వాత కూడా ఆయన రెండు గదుల అపార్ట్‌మెంట్‌లో నివసించారు.

ఆయన మృతితో, పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమంలో ఒక అధ్యాయం ముగిసిపోయిందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఆయన స్మృత్యర్థం పొలిట్‌బ్యూరో విప్లవాంజలి ఘటించింది. ఆయన భార్య మీరా, కుమారుడు సుచేతన్‌లకు తీవ్ర సానుభూతిని తెలియచేసింది.

బంగ్లాదేశ్‌లో యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం

- 17మందితో అడ్వైజరీ కౌన్సిల్
- ప్రభుత్వంలో చేరిన విద్యార్థి నేతలు నహీద్, అసిఫ్‌లు



ఢాకా : నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో 17మందితో బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. గురువారం రాత్రి 9.20గంటల సమయంలో అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్, యూనస్‌చేత ముఖ్య సలహాదారుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య సలహాదారు అంటే ప్రధాని పదవికి సమానం. తర్వాత కేబినెట్ సభ్యులు కూడా ప్రమాణం చేశారు. విద్యార్థి నాయకులు నహీద్ ఇస్లామ్, అసిఫ్ మహ్మద్‌లు తాత్కాలిక ప్రభుత్వంలో చేరారు. బంగాభవన్ అధ్యక్ష భవనంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బిఎన్‌పి, బంగ్లాదేశ్ జమాత్ ఇ ఇస్లామి సహా ఇతర రాజకీయ నేతలు, బ్రిటన్, జపాన్, చైనా, ఫిలిప్పీన్స్, ఇరాన్, తదితర దేశాల నుండి దౌత్యవేత్తలు హాజరయ్యారు. అవామీ లీగ్ నుండి ఎవరూ ఈ కార్యక్రమంలో కనిపించలేదు. బంగ్లాదేశ్‌లో శాంతిని పునరుద్ధరించడం, వారాల తరబడి హింస కొనసాగిన నేపథ్యంలో తాజాగా ఎన్నికలకు సిద్ధమవడం ప్రస్తుతం యూనస్ ముందున్న కీలకమైన సవాళ్ళుగా వున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై తలెత్తిన ఆందోళనలు, నిరసనలతో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన మూడు రోజుల వ్యవధిలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, నిజాయితీగా తన విధులను నిర్వర్తిస్తానని యూనస్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

'మనకు రెండోసారి మళ్లీ స్వాతంత్ర్యం వచ్చింది. దీన్ని మనం కచ్చితంగా కాపాడుకోవాలి.' అని తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న మహ్మద్ యూనస్ వ్యాఖ్యానించారు. పౌరుల భద్రతకు హామీ కల్పించే ప్రభుత్వాన్ని అందిస్తామని ఆయన హామీనిచ్చారు. ఒలింపిక్ క్రీడల కోసం ప్రస్తుతం పారిస్‌లో వున్న ఆయన గురువారం మధ్యాహ్నం ఢాకా చేరుకున్నారు. ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్, సీనియర్ అధికారులు, విద్యార్థి నేతలు, ప్రముఖులు అందరూ ఆయనకు హజరత్ షాజ్‌లాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు.

వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారమివ్వాలి

- షరతుల్లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-కొత్తగూడెం

వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని, ఇల్లు కోల్పోయిన వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి, మొక్కజొన్న, మిర్చి, వరి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి, రైతులకు త్వరగా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం గోదావరి చుట్టుపక్కల ప్రాంతాలు వరదలతో మునిగిపోయాయని, ఆ ప్రాంత ప్రజలు సర్వస్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. వర్షాలు తగ్గే వరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇండ్లు కోల్పోయిన ప్రజలకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని తెలిపారు. నిబంధనల పేరుతో కొంత మంది రైతులకు రుణమాఫీ చేయడం లేదని, షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ సౌకర్యం కల్పించాలని అన్నారు. గోదావరి వరదల నుంచి భద్రాచలం ప్రజలను రక్షించడానికి శాశ్వత పరిష్కారంగా కరకట్ట నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. భద్రాచలం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మొదట డిజైన్ పద్ధతిలోనే సాగునీరు అందించాలన్నారు. ప్రాంతాల మధ్య జల వివాదం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ బొగ్గు బ్లాకుల వేలానికి నిరసనగా అఖిలపక్ష రాజకీయ పార్టీలు కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలని జరుగుతున్న ఉద్యమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వాలన్నారు. ఆ పోరాటాన్ని ప్రభుత్వమే ముందుండి నడిపించాలని ఉద్ఘాటించారు. ఒలంపిక్స్‌లో భారత్ తరుపున రెజ్లర్ విభాగంలో సెమీ ఫైనల్‌కి వచ్చి ఫైనల్‌కి వెళ్లే దశలో వంద గ్రాముల బరువు ఎక్కువ ఉందనే కారణంతో క్రీడాకారిణిని తొలగించడం దుర్మార్గమని అన్నారు. కమిషన్ వేసి విచారణ జరిపించి వినేష్ ఫోగట్‌కి న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఫోగట్‌కి అభినందనలు తెలిపారు. వరద సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. వాయనాడ్ వరద బాధితులకు విరివిరిగా విరాళాలు సేకరించి పంపాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, యలమంచిలి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజె.రమేష్, ఎంబి నర్సారెడ్డి, ఎం.జ్యోతి, కె.బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారయణ, ఎస్ఏ.నబీ, రెపాకుల శ్రీనివాస్, దొడ్డ రవి, వీర్ల రమేష్, వంశీ, అర్జున్, స్వామి, భూక్యా రమేష్, పద్మ, చిలకమ్మ పాల్గొన్నారు.

జిల్లా జడ్జిల పెన్షన్ల సమస్యను పరిష్కరించండి

కేంద్రానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : జిల్లా జడ్జిల పెన్షన్ల సమస్యలకు వీలైనంత తర్వగా పరిష్కారం కనుగొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గురువారం ఆదేశించింది. 'జిల్లా జడ్జిలు కేవలం రూ 15 వేల పెన్షన్ మాత్రమే పొందుతున్నారు. ఒక వేళ జిల్లా జడ్జిలు 56, 57 ఏళ్ల వయస్సులో హైకోర్టు జడ్జిలుగా పదోన్నతి పొందితే రూ 30 వేల పెన్షన్‌తో రిటైర్ అవుతున్నారు' అని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కేంద్రానికి గుర్తు చేసింది. ఈ కొద్దిపాటి పెన్షనపై కూడా అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని త్వరగా పరిష్కరించాలని కోరింది. అమికస్ క్యూరీతో కలిసి కూర్చుని ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనవలసిందిగా జిల్లా న్యాయవ్యవస్థ యొక్క సంరక్షకులుగా మిమ్మల్ని (అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌ను ఉద్దేశించి) మేము కోరుతున్నామని ధర్మాసనం తెలిపింది. ఈ సందర్భంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న జిల్లా జడ్జి కేసును ధర్మాసనం ప్రస్తావించింది. జిల్లా జడ్జీలకు మధ్యవర్తిత్వ వ్యవహారాలు తెలియవని ధర్మాసనం పేర్కొంది. రిటైర్డ్ జడ్జిలకు సంక్షేమ చర్యలను అమలు చేయాలని కోరుతూ అఖిల భారత న్యాయమూర్తుల సంఘం దాఖలు చేసిన పిటీషన్ విచారణలో ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో వాదనలకు తమకు కొంత సమయం కావాలని కేంద్రం తరుపున హాజరైన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు. దీంతో విచారణను ఈ నెల 27కి కోర్టు వాయిదా వేసింది.

దళిత సమస్యలపై పోరు..

రాష్ట్ర అసెంబ్లీ, గవర్నర్ల కార్యాలయాలకు మార్చ్ | సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు ఆందోళన

దళిత హక్కుల సమన్వయ కమిటీ పిలుపు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్త పోరుకు దళిత హక్కుల సమన్వయ కమిటీ సిద్ధమైంది. ఈ మేరకు గురువారం నాడిక్కడ స్థానిక ఏపీ, తెలంగాణ భవన్‌లో దళిత హక్కుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దళిత హక్కుల సమన్వయ కమిటీ నేతలు సుభాషిణి అలీ (డిఎస్ఎంఎం), మల్లేపల్లి లక్ష్మయ్య (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్), బి.వెంకట్, విక్రమ్ సింగ్ (ఏఐఎడబ్ల్యూయూ), విఎస్ నిర్మల్ (ఎఐడిఆర్ఎం), ధీరేంద్ర ఝా (ఎఐఎఆర్ఎల్ఎ), గుల్జార్ సింగ్ గోరియా (బికెఎంయు) తదితరులు మాట్లాడారు. తొలిత సుభాషిణి అలీ మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల్లో దళితులకు జరుగుతున్న అన్యాయం, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై జరుగుతున్న అకృత్యాలపై చర్చించినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దళితుల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడంపై ఆందోళన వ్యక్తం చేసినట్టు చెప్పారు. ఈ సమావేశం కొన్ని ముఖ్యమైన డిమాండ్లను లేవనెత్తిందని, రాజ్యాంగ, దళితుల భద్రత, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు, జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. దీర్ఘకాలిక సామాజిక ఉద్యమాలతో దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను పరిరక్షించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజాస్వామ్యవాదులు, బ్యూరోక్రాట్లు, ఇతరులతో పాటు ఇలాంటి డిమాండ్ల కోసం పనిచేస్తున్న అన్ని సంఘాలు ఈ రాజ్యాంగ, ప్రజాస్వామ్య ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సామాజికంగా గుర్తింపు లేని దళితులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడమే సబ్‌ప్లాన్ ఉద్దేశమని, అయితే ప్రభుత్వం ఈ నిధులను దళితుల ప్రత్యేక కార్యక్రమాలకు ఖర్చు చేయకుండా, సాధారణ కార్యక్రమాలకు మళ్లిస్తోందని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా వివిధ సంఘాల నిరంతర కృషి కారణంగా కొన్ని రాష్ట్రాలు ఎస్‌సి సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేశాయని, కానీ కేంద్ర ప్రభుత్వం ఎస్‌సి సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి, సబ్‌ప్లాన్ నిధులను సరిగ్గా కేటాయించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. కాబట్టి, పార్లమెంటు సమావేశంలో ఎస్‌సి సబ్‌ప్లాన్ కోసం చట్టం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం కోర్టులో రిజర్వేషన్లను సమర్థవంతంగా సమర్థించడంలో విఫలమైందని, వాటిని అమలు చేయనందుకు తరచుగా కోర్టును సాకుగా చూపుతోందని దుయ్యబట్టారు.

మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16, 17 దళితులకు అంటరానితనం నుంచి నిర్దిష్ట రక్షణలను అందిస్తాయని, కానీ స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు గడిచినా దళితులు అంటరానివారిగానే కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వాలు ప్రయివేటీకరించడం దళితుల ప్రయత్నాలను బలహీనపరుస్తుందని, ప్రభుత్వం ప్రయివేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని, వీలైనంత త్వరగా ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బి. వెంకట్ మాట్లడతూ దేశంలో వ్యవసాయోత్పత్తి ఎక్కువగా గ్రామాల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేసే దళితులపైనే ఆధారపడి ఉందని, ఏటా 30 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో దళితులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులతో పాటు ప్రధాన స్తంభాలుగా ఉన్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో కుల ఆధారిత దౌర్జన్యాలు పెరిగాయని, వీటిని ఇప్పుడు ప్రభుత్వ స్పాన్సర్డ్‌గా భావిస్తున్నారని విమర్శించారు. దళితులపై నేరాలకు పాల్పడుతున్న వారికి మోడీ ప్రభుత్వం రక్షణ కల్పిస్తోందని, దళితులకు భూపంపిణీ, రాజ్యాంగ పరిరక్షణ, ఇండ్ల స్థలాలు, ఉపాధి కల్పించాల్సిన ఆవశ్యకతను చర్చించినట్టు తెలిపారు.

డిమాండ్స్ :

ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలి. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి. ప్రయివేటీకరణను అంతం చేయాలి. పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి. దళితులపై అఘాయిత్యాలు, అంటరానితనాన్ని తక్షణమే నిలిపివేయాలి. రాజ్యాంగం ప్రకారం దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు కల్పించాలి. దళితులకు విద్యా, భూమి హక్కులు, అనుకూలమైన పని వాతావరణం కల్పించాలి. జనగణనతో పాటు సామాజిక, ఆర్థిక కుల గణన నిర్వహించాలి. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీల ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలి.

పట్ట పగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతి రోజు వీధి దీపాలు పగటి వేళలో కూడా వెలుగుతూనే ఉన్నాయి. అసలే అప్పుల్లో ఉన్న జీహెచ్ ఎంసీని మరింత అప్పుల్లోకి నెట్టడానికి ఇదొక కారణంగా చెప్పవచ్చు. గురువారం ఎరుకల నాంచారమ్మ బస్తీ, బండ్లగూడ, మత్తుగూడ పరిధీలలో పట్ట పగలు వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర వీడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

విహార యాత్రలకు 10శాతం రాయితీతో ఆర్టీసీ బస్సులు

డిపో మేనేజర్ విజయ్



నవతెలంగాణ-హయత్ నగర్

శ్రావణ మాసంలో వివాహాది శుభ కార్యాలకు, విహార యాత్రలకు ఆర్టీసీ బస్సులను 10శాతం రాయితీతో అందిస్తామని హయత్ నగర్ 1 డిపో మేనేజర్ విజయ్ గురువారం తెలిపారు. 8 గంటలకు ఆర్డినరీ బస్సుకు రూ.057, మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు రూ.9718, 10 గంటలకు ఆర్డినరీ బస్సుకు రూ.10569, మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు రూ.11230, 12 గంటలకు ఆర్డినరీ బస్సుకు రూ.11892, మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు రూ.12742 ధర ఉంటుందని వివరించారు. ఈ అవకాశం ఈ శ్రావణమాసం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు 9959226138, 7382805129, 7382826476 నెంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ విజయ్ సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ - మీర్‌పేట్

జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాదాపు 20మంది లబ్దిదారులకు 10లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌కు చెందిన జి.రాంరెడ్డి ఇటీవల నరాల బలహీనతతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాంరెడ్డికి 60,000 రూపాయిల చెక్కు విడుదలైంది. ఈ మేరకు గురువారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ లబ్దిదారుడికి ఆ చెక్కును అందజేశారు.





సబితమ్మను కలిసిన
నిజాం కాలేజ్ విద్యార్థులు

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో గురువారం నిజాం కళాశాల విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నిజాం కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిజాం కాలేజ్ విద్యార్థినుల కోసం యు.జీ, పి.జీ అమ్మాయిలకు వేరువేరుగా హాస్టల్ భవనాలు కట్టించినప్పటికీ... ప్రస్తుతమున్న యు.జీ భవనంలో పి.జీ అమ్మాయిలకు 50శాతం, యు.జీ అమ్మాయిలకు 50 శాతం కేటాయించడాన్ని నిరసిస్తూ గత 6 ధర్నా చేశారని గుర్తుచేశారు. గతంలో ఉన్నటువంటి కేటాయింపుల మాదిరిగానే 100 శాతం యు.జీ విద్యార్థినులకు కేటాయించి.. అమ్మాయిలకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా నాయక్‌కు ఫోన్ చేసినట్టు విద్యార్థులు తెలిపారు.

సమస్యలను పరిష్కరించడంలో
ముందున్న ప్రజా ప్రభుత్వం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుకు సాగుతున్నట్లు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 22వ డివిజన్‌లో సాయి ప్రభు, శివనారాయణ పురం కాలనీల్లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ లిక్కి మమత కృష్ణారెడ్డితో కలసి గురువారం ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జేసీబీతో చెత్త తొలగించే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు గట్టు బాలక్రిష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులు ప్రారంభం

అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్‌లో శ్రీ వైకుంఠపురం కాలనీలో డ్రయినేజీ నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గురువారం కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కాలనీ వాసులు, మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీపురం కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ ఫేస్ 2 నూతన కమ్యూనిటీ హాల్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిలు హాజరై కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షులు జ్ఞానేశ్వర్ గౌడ్, అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, విటల్ రెడ్డి, సికిందర్ రెడ్డి, జంగయ్య గౌడ్, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, లక్ష్మీనారాయణ, శిరీష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, సుహాసిని, దీప, రేణుక, శ్వేత, రాజేందర్, చలపతి రెడ్డి, రాజు, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీపురం కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు ముత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

'చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి'



నవతెలంగాణ- సిటీబ్యూరో

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిం చాలని యువ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్, (టిపి జేఎంఎ) జాయింట్ సెక్రెటరీ నందికంటి భాస్కర్ అన్నారు. సరూర్‌నగర్ స్టేడియంలో రంగా రెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలం గాణ రాష్ట్ర మూడవ ఏఎఫ్ఐ జాతీయ జావలిన్ డే పోటీలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికంటి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న అంతర్జాతీయ ఓలంపిక్స్‌లో మన దేశం తరపున గెలిచిన పథకాల సంఖ్య చాలా తక్కువగా ఉందన్నారు. ముందు ముందు ఈ సంఖ్య పెరగాలని సూచించారు. నేటి యువత చదువుతోపాటు క్రీడల్లోనూ చురుకుగా ఉండాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలలో శిక్షణ ఇచ్చే కోచ్‌లు.. ఆట పోటీల ప్రాముఖ్యతను వివరించి విద్యార్థుల తల్లీదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను కూడా వారి జీవనవిధానంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అట్లాంటిక్ కోచ్ డి. సాయి రెడ్డి, జిల్లా అథ్లెటిక్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ ఈ. గోపి, జిల్లా అథెంటిక్స్ చైర్మెన్ బి. హరి ప్రసాద్ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ భూమి పూజలో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఉన్న వినాయక నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త గురువారం పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులను కోరారు. ఆలయ నిర్మాణానికి తన వంతుగా 50 బస్తాల సిమెంట్ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల బాలమ్మ నరహరి, రఘు, నూనె శివశంకర్, రాఘేంద్ర, బాబు చారి, మధు, దమయంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ఓను కలిసిన 'డబుల్' ఇండ్ల బాధితులు



నవతెలంగాణ - చంపాపేట్

బండ్లగూడ మండలం జంగంమెట్ డివిజన్‌లోని ఎంసిహెచ్ క్వార్టర్స్‌లో 72 కుటుంబాలకు వెంటనే డబుల్ బెడ్‌రూం ఇండ్లను అలాట్మెంట్ చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జంగం మెట్ డివిజన్ కార్యదర్శి ఏ. కృష్ణా నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం డబుల్ బెడ్‌రూం ఇండ్ల బాధితులతో కలిసి హైదరాబాద్ డీఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 72 కుటుంబాల బాధితులకు జంగంమేట్ ఎంసిహెచ్ క్వార్టర్స్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. స్పందించిన డీఆర్ఓ నెలాఖరులోగా బాధితులకు ఇల్లు కేటాయింపు జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. వినతి అందజేసిన వారిలో బాధితులు జంగయ్య, సంగీత, సుజాత, స్వప్న, పార్వతమ్మ, సబితా, సంతమ్మ, వీరమ్మ, అక్కు బాయ్, లక్ష్మీబాయి, రాంకుమార్, కిషన్ శేఖర్ యాదవ్, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల
సమస్యలు పరిష్కరించాలని నిరసన



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు నర్సింహ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మెలో భాగంగా నిరసన తెలిపి.. పర్యవేక్షణ అధికారి విజయలక్ష్మికి వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్‌లను పంచాయతీ సహాయ కార్యదర్శిలుగా నియమించాలన్నారు. అలాగే మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలన్నారు. పిఆర్‌సిలో అర్హులైన వారిని గుర్తించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించి, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. జీవో నెం.51 సవరించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన వారికి పది లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సిబ్బందికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. వినతి అందజేసిన వారిలో కార్మిక నాయకులు అంజయ్య, చంద్రయ్య, హంసమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ - ఎల్బీనగర్

సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో చైతన్యపూరి డివిజన్‌లోని మున్సిపల్ కార్మికులతో కలిసి గురువారం కేరళ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సిహెచ్ వెంకన్న, జి మనోహర్, సరూర్ నగర్ సర్కిల్ మున్సిపల్ కమిటీ సభ్యులు డి యాదయ్య, బిక్షపతి, ఈదమ్మ, జంగమ్మ, లక్ష్మి, సుబ్బమ్మ మున్సిపల్ సీఐటీయూ శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చంపాపేట్

కేరళలోని వయనాడ్ ప్రాంత వరద బాధితుల కోసం సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ మాట్లాడుతూ సంతోష్ నగర్, యాకుత్ పురా, ఐఎస్ సదన్, సైదాబాద్ ప్రాంతాలలో విరాళాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.నాగేశ్వర్, ఎల్.కోటయ్య, జి.విఠల్, ఎం.మీన, జిల్లా కమిటీ సభ్యులు ఎం.బాలు, అబ్దుల్ సత్తార్, ఎం.లక్ష్మమ్మ, శశికల, జంగయ్య, క్రిష్ణ, రాంకుమార్ పాల్గొన్నారు.



ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా తైలి మధు



నవతెలంగాణ - పెద్ద అంబర్‌పేట్

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా నిర్మాణ మహాసభలో అబ్దుల్లాపూర్‌మెట్ మండల పార్టీ అనుబంధ సంఘ సభ్యుడిగా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా యువ నాయకుడు తైలి మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ పార్టీ మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్మాణ బాధ్యతలకు, జిల్లా పార్టీకి తైలి మధు కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం, మనోధైర్యం

- తక్కడపల్లి ప్రతిభ

నవతెలంగాణ-బడంగ్‌పేట్

విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కలుగుతుందని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రముఖ క్రీడాకారిణి తక్కడపల్లి ప్రతిభ అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్‌లోని యంవీయస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 8, 9 తేదీలలో జరుగనున్న కళాశాల స్థాయి క్రీడలు, అథ్లెమా-2024 ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాట్ క్రీడలో అంతర్జాతీయ మెడల్ గ్రహీత, ప్రముఖ క్రీడాకారిణి తక్కడపల్లి ప్రతిభ హాజరై ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి మహిళలు, పురుష క్రీడాకారులు జట్లుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ మెంబర్ యంవీయస్సార్ కళాశాల సాంస్కృతిక కార్యక్రమాల అధ్యక్షురాలు హిరణ్మయి, సభ్యులు సాగరిక, ఉమాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ గుంటూరులతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కడపల్లి ప్రతిభ మాట్లాడుతూ యంవీయస్సార్ కళాశాలలో చక్కని సాంకేతిక విద్య, ప్రాంగణ నియామకాలతో పాటు క్రీడా అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. హిరణ్మయి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో సొసైటీ చైర్మెన్ పీవీఆర్ కశ్యప్, సెక్రటరీ డా.కెపీ శ్రీనివాసరావు, సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాశాలలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడానికి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కళాశాలలో అథ్లెమా-2024 పేరుతో రెండు రోజులపాటు నిర్వహించే ఆటలలో క్రికెట్, ఫుట్ బాల్, వాలీబాల్, బాస్కెట్బాల్, కబడ్డీ, త్రోబాల్ బ్యాడ్మింటన్ లాంటి ఔట్ డోర్ ఆటలు, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ లాంటి ఇండోర్ ఆటలు ఉంటాయని అథ్లెమా-2024 కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ప్రముఖ క్రీడాకారుడు ఫీబా లెవెల్-2 సర్టిఫైడ్ కోచ్ పియస్ సంతోష్ పాల్గొని విజేతలకు బహుమతులు బహుకరించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్ఓడీలు, బోధన, బోధనేతర సిబ్బంది పి.ఆర్.ఓ.జానయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



హయత్‌నగర్ కోర్టులో విధుల బహిష్కరణ



హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-హయత్‌నగర్

జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ పోలీసులు న్యాయవాద దంపతులపై పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిపిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో సీఐ, ఎస్ఐ ఇతర పోలీస్ సిబ్బందిని వెంటనే విధుల నుండి తొలగించి, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో హయత్‌నగర్ బార్ అసోసియేషన్ సెక్రటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రటరీ బండి నరేష్, లైబ్రరియన్ మేకల సతీష్, ట్రెషరర్ తోరుపనోరి ఈశ్వర్ గౌడ్, లేడీ సెక్రటరీ తూమ్ సరిత, గేమ్స్ సెక్రటరీ ఎం ఏశివ కుమార్, కార్యవర్గ సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, ఎర్రబెల్లి మహేందర్ రెడ్డి సోమపంగు రాజేష్, సునుగంటి జయసుధ, అద్దంకి ప్రియా మాధురి, ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

హుడా సాయి కాలనీ
వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్‌లోని హుడా సాయి కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ సభ్యులను గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు హాజరయ్యారు.

కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు జి .రమణ రెడ్డి, గౌరవాధ్యక్షులు కే అంజి రెడ్డి, ఉపాధ్యక్షులు బి వెంకట్ రెడ్డి, కె శ్రీనివాస్ రెడ్డి, బి జలంధర్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి తిరుమల్ రెడ్డి, కోశాధికారి ఎం సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు బి రవీందర్ రెడ్డి, పి ఐలయ్య, పి వెంకట రంగారెడ్డి.. ఆలయ కమిటీ అధ్యక్షులు బి నారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఎస్ టి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు డి సుధాకర్ రెడ్డి, కె సత్తిరెడ్డి, ఎస్ జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి డి సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శులు సిహెచ్ వేణుమాధవ, సిహెచ్ విష్ణు, సి సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె రామలింగారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తర్వాత నూతన కాలనీ, ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు.



బుద్ధదేవ్ భట్టాచార్యకు సీపీఐ(ఎం) నేతల నివాళి



నవతెలంగాణ-కాప్రా

పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య అనారోగ్యంతో చనిపోవడంతో ఆయనకు సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కమిటీ నాయకుల ఆధ్వర్య ంలో గురువారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ.. బుద్ధదేవ్ భట్టాచార్య పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా2000-2011 వరకు పని చేశారని తెలిపారు. ఆయన ఎంతో నిడారంబరంగా జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. జ్యోతి బస్సు ప్రభుత్వంలో కీలకమైన మంత్రిత్వ శాఖలను చేపట్టారని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమ ంలో కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్ కె. రవి, సిహెచ్. కృష్ణ రావు, ఏ అశోక్, వినోద జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసులు, సంతోష్, ఎన్.శ్రీనివాస్, ఎం.శంకర్, రాజశేఖర్, నరేష్, శోభ,చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆమ్రపాలిని కలిసిన కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు మిస్సింగ్ కావడం వల్ల నష్ట పోయిన ప్రజల కోసం మరోసారి సాఫ్ట్‌వేర్‌ను ఓపెన్ చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కోరారు. గురువారం ఆమె కార్యాలయంలో కలిసి సమస్యలను విన్నవించారు. మిస్సింగ్ చూపిస్తున్న వారి డేటాను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అప్లై చేసినా ఆన్‌లైన్ వివరాలు లేకపోవడంతో ప్రజలు సంక్షేమ పథకాలు అందక నష్ట పోతున్నారని తెలిపారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బండారి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో కేర్ హాస్పిటల్ ముషీరాబాద్ వారి సౌజన్యంతో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతకుముందు ఈ శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్ష, థైరాయిడ్, డెంటల్ చెకప్, ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ నాగరాజ్, శివాజీ, డాక్టర్ సాయి, డాక్టర్ గీతిక, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి సత్యనారాయణ,స్థానిక నాయకులు మధు ముదిరాజ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, అంజయ్య, జైపాల్, పూస రమేష్, శివ, అర్జున్, అంజి, గడియారం రామకృష్ణ, దుర్గారెడ్డి, బాలయ్య గౌడ్, చారి, రమేష్, కుమార్, దండెం నరేందర్ పాల్గొన్నారు.

నాలాలో వ్యర్థాల తొలగింపు పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో డివిజన్ ప్రజలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఫస్ట్ ఫేజ్ వద్ద పెద్ద నాలాలో వ్యర్థాల తొలగింపు పనులను కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీసీ ముకుంద రెడ్డి, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, నాయకులు మధు ముదిరాజ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, అంజయ్య, జైపాల్, పూస రమేష్, శివ, అర్జున్, అంజి, గడియారం రామకృష్ణ, దుర్గారెడ్డి, బాలయ్య గౌడ్, చారి, రమేష్, కుమార్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ గోదా రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు.. పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

ఘట్కేసర్ మండల పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలో శ్రీగోదా సామెత రంగా నాయక స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కనుల పండుగగా జరుగుతున్నాయి. గురువారం గోదా దేవి కల్యాణోత్సవానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై శ్రీగోదా సామెత రంగనాయక స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

లక్షలు వెచ్చించారు..నిర్లక్ష్యంగా వదిలేశారు



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ఇంటిం టి చెత్త సేకరణ కోసం లక్షల రూపాయలు వెచ్చించి ట్రాలీ ఆటోలను కొనుగోలు చేశారు. కానీ నిర్వహణ లోపం, చిన్నచిన్న సమస్యలను పట్టించుకోకపోవడంతో ఈ ఆటోలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. దీంతో ఈ పది ఆటోలు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఒక మూలన వృథాగా పడి ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఆటోల నిర్వహణలో సమస్యలు ఉంటే పరిష్కరించి సద్వినియోగం చేసుకోవాలని, లేదంటే వాటిని విక్రయిస్తే మున్సిపాలిటీకి కొంత ఆదాయం సమకూరుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

10 శాతం రాయితీతో అద్దెకు ఆర్టీసీ బస్సులు



నవతెలంగాణ-బోడుప్పల్

వివాహాది శుభకార్యాలు, విహార యాత్రలకు కోసం ఆర్టీసీ సంస్థ 10 శాతం రాయితీతో అద్దె బస్సులను అందిస్తుందని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం మాట్లాడు తూ.. ఈ నెల నుంచి వివాహాది శుభకార్యాలు అధికంగా ఉన్నందున వివాహా లు, విహార యాత్రల కోసం అద్దె బస్సులను బుక్ చేసే వారికి భారం పడకుం డా రాయితో కూడిన బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. రాయితీతో పాటు ఆర్డినరీ, మెట్రో బస్సులకు డిపాజిట్ లేకుండా ఇస్తున్నామన్నారు. ఈనెల 5 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు రాయితీ లభిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ ఫోన్ నెంబర్లు 7893088433, డీ.సీ. 7382817239, లను సంప్రదించాలని కోరారు.

ఓపెన్ నాలా సిల్ట్ పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలో ఓపెన్ నాలాలో సిల్ట్ ఎత్తేస్తున్న పనులను కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్, డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, స్థానిక కాలనీవాసులు అల్తాఫ్, ప్రవీణ్ కుమార్, ఎండీ బాబు, వీరస్వామి, కోటేశ్వరి, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు, శ్రవణ్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం

అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



- ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నుండి గజ్వేల్‌కు అక్రమంగా తరలిస్తున్న 17.5టన్నుల రేషన్ బియ్యాన్ని మేడ్చల్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నట్టు గురువారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఎల్బీనగర్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా గజ్వేల్‌కు కెఎ39- 8077గల లారీలో పీడీఎస్ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో మేడ్చల్ జోన్ ఎస్వోటీ, మేడ్చల్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. డ్రైవర్ రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లో ఉండే ఫయాజ్ గజ్వేల్ ప్రాంతానికి చెందిన రత్నాకర్ అనే వ్యక్తికి రేషన్ బియ్యం అమ్ముతున్నట్టుగా డ్రైవర్ రాజశేఖర్ విచారణలో తెలిపినట్టు ఏసీబీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఫయాజ్, రత్నాకర్‌లపై గతంలో కూడా రెండు కేసులు ఉన్నట్టు స్పష్టం చేశారు. అక్రమంగా రేషన్ బియ్యం అమ్మకాలు జరుగుతున్నట్టు ప్రజలు గ్రహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని భాస్కర్ రావునగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీలో సీసీ రోడ్లు, పార్కు ఏరియాలో కమ్యూనిటీహాల్, ఆర్టీసీ బస్సు సౌకర్యం, హైటెన్షన్ లైన్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుక వీలుగా ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్ వద్ద బోరు వసతి, కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మెరుగైన వసతులను కల్పించాలని కాలనీ అధ్యక్షులు సీహెచ్ గోవర్ధన్ రావు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తా : ఎమ్మెల్యే



రావల్‌కోల్‌లో గంగపుత్ర భవనం ప్రారంభం

నవతెలంగాణ-మేడ్చల్

తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. భగవంతుడు తనకు అన్నీ ఇచ్చాడని ఆయన దయతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. గురువారం మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో గంగపుత్ర సంఘం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తన వెంట ఉన్నందునే మంత్రిగా పనిచేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందానన్నారు. రావల్ కోల్ గ్రామంలో తన సొంత నిధులతో సీసీ రోడ్లను వేయించానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యరెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, మహేందర్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, గంగపుత్ర సంఘం గ్రామ అధ్యక్షుడు కే.మహేష్, ఉపాధ్యక్షుడు బాబు, కోశాధికారి శంకర్, ఏమ్ వెంకటేష్, కృష్ణ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మౌలాలి డివిజన్ భరత్ నగర్‌లోని శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, మహిళా నాయకురాలు ఈటల శ్రమితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో నిర్వహించే అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు కటోర ఉపవాసంతో పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌ను దశలవారీగా అభివృద్ధి చేస్తాం



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్ బల్లి రోజా
- రూ. 14లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ - జవహర్ నగర్

మూడో డివిజన్‌లోని ప్రతి కాలనీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మూడో డివిజన్‌లో గురువారం మున్సిపల్ సాధారణ నిధులు రూ.14 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మానుపాటి వెంకటేశం, నంగునూరి అశోక్ గుప్తా, సుధాకర్ గౌడ్, కటకం శ్రీనివాస్, వీరేష్, రాజు, శ్యామల, అరుణ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

- ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- మేయర్ శాంతి,డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



నవతెలంగాణ - జవహర్ నగర్

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఫైరింగ్ రేంజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల, కుక్కలు కరవడానికి వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. అనంతరం డెంటల్ కాలేజ్ దగ్గర ఉన్న నాలా వద్ద ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ స్ప్రే చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛదనం పచ్చదనం ప్రోగ్రామ్ ప్రత్యేక అధికారి కృష్ణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, మేనేజర్ నగేష్ బాబు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు నరసింహ గౌడ్, ఆరోగ్య సిబ్బంది, కార్పొరేటర్లు, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేరళ వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

- సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



నవతెలంగాణ-కాప్రా

కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు అన్నారు. వయనాడ్‌లో వరదల కారణంగా కొండచరియలు విరిగిపడి వందలాది ప్రజలు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నిరాశ్రయులైన బాధితుల కోసం సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేరళకు రూ.5వేల కోట్లను ప్రకటించాలన్నారు. దేశంలో ఎక్కడ విపత్తులు సంభవించినా సహకరం అందిచాల్సిన బాధ్యత పౌరులపై ఉంటుందన్నారు. విపత్తులను ముందుగానే పసిగట్టడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడటంతో 27 మంది పిల్లలు, 76 మంది మహిళలతో పాటు 296 మంది ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు కొట్టుకుపోవడంతో ప్రజలు జీవనోపాధిని కూడా కోల్పోయారని వాపోయారు. ఈ విపత్తులో నష్టపోయిన వారికి సహాయాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వయనాడ్‌లో ఏఐవైఎఫ్ శ్రేణులు రాత్రిపగలు లెక్కచేయక సహాయక చర్యల్లో పాల్గొంటూ బట్టలు, ఆహారం, ఔషదాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నేత సతీష్ కుమార్, మహేష్, సోహైల్, కిరణ్,గిరి బాబు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను మొదలు పెట్టాలని కోరుతూ గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాకతీయ నగర్ మెయిన్ రోడ్డు వర్క్ శాంక్షన్ ఇవ్వాలని, శివనగర్ బాక్స్ డ్రైన్, టెలికాం కాలనీ, సూర్య నగర్, ఎన్‌బీహెచ్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్, క్యాన్సల్డ్ ఫైల్స్ బడ్జెట్ ఇవ్వాలని కోరారు. ఎస్ ఎన్‌డీపీ ఫేజ్ టూ వినాయక నగర్ డివిజన్ స్టోర్ వాటర్ డ్రైన్‌ను కన్సిడర్ చేయాలని వినతి పత్రం కమిషనర్‌కు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

నీరజ్ చోప్రాను ఆదర్శంగా తీసుకోవాలి

- మహేంద్ర హిల్స్ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత



నవతెలంగాణ-ఘట్కేసర్

క్రీడల్లో నీరజ్ చోప్రాను ఆదర్శంగా తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని మహేం ద్ర హిల్స్ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత అన్నారు. 3వ జాతీయ జావెలిన్ డే సందర్భం గా బుధవారం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించా రు. ఈ పోటీలలో మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల బాలికలు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించా రు. అండర్-20 జావెలిన్ త్రో విభాగంలో బుచ్చమ్మ స్వర్ణ పతకం, మానస రజత పతకం, 100 మీటర్ల పరుగు పందెంలో మనీషా రజత పతకం, 400 మీటర్ల పరుగు పందెంలో దివ్య కాంస్య పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం బాలికలకు మెడల్స్ వేసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తి చాటాలన్నా రు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప రాణి, అధ్యాపకులు, వి.పద్మజ, డాక్టర్ సుమతీ నటరాజన్, డాక్టర్ వి.జ్యోతి, డాక్టర్ సీహెచ్ ఎల్పి శివ కుమారి, జ్యోతిర్మయి, డాక్టర్ అనురాధ, డాక్టర్ పి.వసంత, డాక్టర్ లక్ష్మీ అసిరెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ భిక్షపతి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన న్యాయవాది



నవతెలంగాణ-కీసర

10వ తరగతి ఫలితాలలో కీసర మండలంలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందాన్ని న్యాయవాది బోడ శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందించి గురువారం సన్మానించారు. కీసర మండలంలో అత్యధిక ఫలితాలు సాధించే పాఠశాలకు రూ.10వేల నగదుతో పాటు ట్రోఫీని ఆగస్టు 15 అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ స్కూల్స్‌తో పోటీ పడేలా తయారు చేయాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. నగదు బహుమతి, అవార్డు ప్రకటించడం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.వెంకటేశ్వర్లు, జర్నలిస్టు కర్రె గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత : బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. గురువారం చిల్కానగర్ డివిజన్‌లోని సాయిరాం నగర్, పలు కాలనీల్లో చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి హాజరయ్యారు. సాయిరాం నగర్ కాలనీలో జీహెచ్ఎంసీ అన్ని విభాగాల అధికారులతో కలిసి నాలా పూడికతీత పనులను పరిశీలించారు. కాలనీవాసులు, బస్తీవాసులు తమ బాధ్యతగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, కోకొండ జగన్ , శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్, బంటి గౌడ్, శానిటేషన్ డీఈ చందన, సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా, నందగోపాల్, ప్రకాష్, శివ ,రవీందర్ రెడ్డి, తదితరులున్నారు.

బాధితులకు అండగా ఉంటాం : మైనంపల్లి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

వర్షానికి ఇండ్లు కూలిపోయిన బాధితులకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఓల్డ్ నేరేడ్ మెట్‌కు చెందిన శోభన్ ముదిరాజ్ ఇల్లు పెంకులతో సహా లేచిపడి, గోడలు పూర్తిగా కూలిపోయాయి. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక నాయకులతో కలిసి కూలిపోయిన ఇల్లును గురువారం పరిశీలించారు. బాధితులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వంతో మాట్లాడి సహాయం అదే విధంగా కృషి చేస్తానని, వారికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు జీఎన్‌వి. సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, పోతుల వినోద్ యాదవ్, బికే శ్రీనివాస్, జీడి సంపత్ గౌడ్, కొండగౌడ్, నరేందర్ గౌడ్, సంతోష్ రాందాస్, వైనాల ప్రవీణ్, ఫరీద్, సయ్యద్, మబ్బు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజ న్‌కు చెందిన షాహన బేగం, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్‌ఓసీ రూ. 2 లక్షల చెక్కును, ఫతే నగర్ డివిజన్‌కు చెందిన అజయ్ నాయుడుకు ఎల్‌ఓసీ రూ.1 లక్ష రూపాల చెక్కును కూకట్‌పల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు.



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాలరెడ్డి, పంగా శ్రీనివాసరావు తదితర నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

పేదింటి ఆడబిడ్డలకు వరం 'కల్యాణ లక్ష్మి'



● ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

'కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్' పథకం ప్రతి పేద ఇంటి ఆడబిడ్డలకు ఒక వరమని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గురువారం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ ప్రాంతంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 'కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్' చెక్కుల పంపిణీ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన 341 మందికి కార్పొరేటర్ల కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, తహసిల్దార్ అబ్దుల్ రహమాన్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటిలోని ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాకూడదని మెట్టినింట గౌరవాన్ని పొందాలనే ఆలోచనతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో నా భూతో నా భవిష్యత్ అనే విధంగా విశేషాదరణ పొందిన పథకం అన్నారు. ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. సంక్షేమ పథకాల అమరలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైనా నిర్లక్ష్యం, అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ రావు, ఆర్ఐలు రజనీకాంత్, రేణుక, సిబ్బంది, పలు పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి..

మల్లికార్జున స్వామి చల్లని దయతో కుత్బుల్లాపూ ర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే కేపీ.వివేకా నంద్ అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి పొలాలబస్తీలో నూతనం గా నిర్మించిన శ్రీ మల్లికార్జు న స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు అష్టైశ్వర్యా లు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీఆర్ఎస్ యూత్ నాయకు లు కొలుకుల జైహింద్, మహిళా అధ్యక్షు రాలు బింగి ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, పాపిరెడ్డి, వెంకటేష్, మెట్ల శ్రీను, ఆలయ కమిటీ అధ్యక్షులు సుజిత్ కుమార్ జెనా తదితరులు పాల్గొన్నారు.



సాంప్రదాయ వైద్యంలో అతి పురాతనమైనది ఆయుర్వేదం : కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ...

కుత్బుల్లాపూర్ : 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్‌లో ఉప్పల హరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో .. నూతనంగా ఏర్పాటుచేసిన కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ సంప్రదాయ వైద్య చికిత్సల లో అతి పురాతనమైనది ఆయుర్వేదం అని అన్నారు. ఆయుర్వేదిక్ విధానాలలో కొన్ని రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నదీం రాయ్, ఎల్లా గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆటో బలరాం, సమ్మయ్య నేత, కుంటి మల్లేష్, కాలే నాగేష్, కాలే గణేష్, కుంట వేణు, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులను
పర్మినెంట్ చేయాలి

- ఈఎస్ఐ, పీఎఫ్, మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలి
- రూ.26 వేల వేతనం ఇవ్వాలి
- తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్



నవతెలంగాన-సిటీబ్యూరో

తెలంగాణ గ్రామ పంచాయతి కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సఫాయి బంద్ పాటించారు. ఇందులో భాగంగానే మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని గ్రామాల్లో కూడా సఫాయి బెందు పెట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్స్ తదితర కేటగిరిలలో నర్సరీలు, వైకుంఠ దామం, పార్కులు, ఆఫీస్ నిర్వహణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. 20-30 ఏండ్ల నుంచి పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బంది పర్మినెంట్, పనికి తగిన గుర్తింపు, పని భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలని, పి.ఆర్.సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19 వేల వేతనం చెల్లించాలి అని, ఆ లోపు జీ.వో 60లో పేర్కొన్న వేతనాలను కేటాగిరీల వారీగా పంచాయితీ సిబ్బందికి నెలకు రూ.15,600, కారోబార్, బిల్ కలెక్టర్లకు, ఇతర స్కిల్డ్ సిబ్బందికి రూ.19,500 చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు, అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్ ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే వివిధ కేటగిరీలను యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తయినప్పటికీ పంచాయతీ సిబ్బంది సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి ఉంది అన్నారు. 2011 జనాభా ప్రాతిపాధికన 500 మందికి ఒక కార్మికుడిని నియమించి పనులు చేయిస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది జనాభా పెరుగుతున్నది. గ్రామాల విస్తరణ పెరిగింది. దీంతో ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్మికులను నియమించారు. జీవో నెం.51 విడుదలకు ముందు పంచాయతీలలో పని చేస్తున్న సిబ్బందినందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. అదనంగా నియించిన కార్మికులను పంచాయతీ కార్మికులుగా గుర్తించి అందరికి సమానంగా వేతనాలు ఇవ్వాలి. వేతనాలకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించాలి. కొత్తగా నియమించే వారికి సంబంధించి గ్రామ పంచాయతీ తీర్మాణం చేయాలి. డి.పి.ఓ అమోదం తర్వాతనే ఈ నియామకాలను అమలు చేయాలి. అక్రమ నియామకాలను అరికట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ ఈమేరకు జిలీకలోని షామీర్పేట్, కీసర, మూడు చింతలపల్లి, ఘట్కేసర్ మండలాల్లో పంచాయతీ కార్మికులు సఫాయి బంద్ పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకు లు రవి, కృష్ణ, ప్రశాంత్, నరసింహ, ముత్యాలు, బాబు, సుగుణ, ఆంజనేయులు, తోపాటు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు క్రిష్టప్ప, గ్రామపంచాయతీ కార్మికులందరూ తదితరులు పాల్గొన్నారు.

'మీడియోస్' హాస్పిటల్ తనిఖీ



నవతెలంగాన-సిటీబ్యూరో

సుచిత్ర, కొంపల్లి రోడ్డులోని పైప్‌లైన్ రోడ్డులో ఉన్న మీడియోస్ అనే ప్రయివేటు ఆస్పత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.రవీంద్ర నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రయివేటు హెల్త్‌కేర్ సంస్థలపై ఆయన చేసిన సమీక్షలో భాగంగా ఈ ఆకస్మిక తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామితో కలసి రోగనిర్ధారణ సేవలు, ఔట్ పేషెంట్, ఎమర్జెన్సీ వార్డులు, లేబొరేటరీ ప్రమాణాలు, రోగి హక్కుల, ఫిర్యాదు ఫారమ్‌లు, అందించిన ఆరోగ్య సేవల జాబితా, నాణ్యత, లైసెన్స్, అక్రిడిటేషన్, ఫైర్ సర్టిఫికేషన్‌తో సహా భద్రత, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, నాణ్యత, రోగి భద్రత కోసం ఆస్పత్రి నమోదు అంశాలను తనికీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించడంపై డాక్టర్ రవీందర్ నాయక్ సూచనలు అందించారు. ప్రభుత్వ, ప్రయివేటు హెల్త్‌కేర్ సౌకర్యాలు నాణ్యతతో కూడిన ఉన్నత ప్రమాణాలను నిర్వహించేలా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఆయన అన్నారు. మధ్య తరగతి, దిగువ-ఆదాయ కుటుంబాలకు చెందిన రోగులను ఆదుకోవాలని, వారి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రయివేటు ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు.

లాయర్లపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

లాయర్స్ దంపతులపై జనగామ పట్టణంలో పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ... గురువారం కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కోర్టు ముందు న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భగా కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి తాండ్ర రమేష్ మహిళా సెక్రటరీ అన్నెం సదాలక్ష్మిలు మాట్లాడుతూ.. అడ్వకేట్స్ పైన జరిగిన దాడి హేయమైన చర్య అని మండిపడ్డారు. దాడి చేసిన పోలీసులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అడ్వకేట్స్ పాల్గొన్నారు.

పరిశ్రమలకు విద్యుత్‌ను అందజేస్తాం..



● సికింద్రాబాద్ సర్కిల్ ఎస్ఈ. రవికుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాంధీనగర్ పారిశ్రామికవాడలోని పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా అందజేస్తామని సికింద్రాబాద్ సర్కిల్ ఎస్ఈ. (సూపరిండెంట్ ఇంజనీర్) రవికుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ ఐలా కార్యాలయంలో ఐలా కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయనతోపాటు డిఈ.బిక్షపతి, ఏడిఈ.కేవల్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఈ.రవికుమార్ మాట్లాడుతూ పరిశ్రమల మనుగడకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్క ప్రణాళికలు తీసుకుంటూ లోటు పాట్లు రాకుండా విద్యుత్ సరఫరా అందజేస్తామని తెలిపారు. పరిశ్రమల యజమానులు విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలో జాప్యం చేయకుండా అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఐలా చైర్మెన్ పీవీ.రాజం, అసోసియేట్ అధ్యక్షులు పైడిపల్లి స్వామిగౌడ్‌లు మాట్లాడుతూ గాంధీనగర్ ఐలా పరిధిలోని పారిశ్రామిక వాడల్లో గల పరిశ్రమల అభివృద్ధి కి నిరంతరం అందజేస్తున్నందుకు విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమల యజమానులు అన్ని విధాలుగా సహకారాలు అందజేస్తా మని వారు స్పష్టం చేశారు. పలు పరిశ్రమల ఆవరణలో రోడ్లకి ఇరువైపులా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఐలా ప్రతినిధులు అఖిల్, జగదీష్, సుధాకర్, రవీందర్ రావు, చంద్రం, గౌతమ్ బేతాళ, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఐలా సభ్యులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



స్వచ్ఛదనం పచ్చదనంతోనే రాష్ట్రం సస్యశ్యామలం



● టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనంతోనే రాబోయే రోజుల్లో రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు వ్యర్థాల తొలగింపు, రెండవ రోజు దోమల నివారణ, మూడవ రోజు చెరువుల సంరక్షణ, నాలుగో రోజు నాలాల పరిశుభ్రత, ఐదవ రోజు వనమహొత్సవం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లో మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమంలో కాలనీ నాయకుల భాగస్వామ్యంతో ప్రాక్టికల్‌గా మన పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో కళ్ళకు కట్టేలా ప్రజలకు చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి.నరసింహారావు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్ఐలు



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐలుగా సంధ్య, రాంనారాయణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కాంతయ్య, సరళ ఎస్సైలు బదిలీపై వెళ్లగా.. బాచుపల్లి నుంచి సంధ్య, పేట్ బషీరాబాద్ నుంచి రాంనారాయణ్ బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు బాలానగర్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఏమైనా సమస్యలను ఉంటే నేరుగా వచ్చి ఎస్ఐలను కలవచ్చని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నవీన్ కుమార్ హెచ్చరించారు.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు




నవతెలంగాణ-దుండిగల్

గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మైసమ్మ గూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని గ్రేసీ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ చిన్న బాబు సుంక వల్లి, రోబోటిక్ సర్జికల్ ఆంకాలజీ సీఈవో ఫౌండర్ గ్రేసి క్యాన్సర్ ఫౌండేషన్ విచ్చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మన ఆహారపు అలవాట్ల ద్వారా మనం క్యాన్సర్ బారిన పడకుండా నివారించుకోవచ్చని తెలిపారు. పొగాకును నివారించడం ద్వారా కొన్ని రకాల క్యాన్సర్స్ నివారించవచ్చని అలాగే ఈ క్యాన్సర్‌ను మొదటి స్టేజిలో గుర్తిస్తే నివారించడం చాలా సులువన్నారు. విదేశాల్లో ఈ టెక్నాలజీ అందుబాటులో ఉందని వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మన శరీరంలో కణాలు ఎలా విభజన చెందుతాయో వివరించారు. అనువంశికంగా 5-10 శాతం రావచ్చని మిగిలిన 90 శాతం మన ఆహారపు అలవాట్ల ద్వారానే అనగా పొగాకు ద్వారా 40శాతం క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని, ఈ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడానికి అవగాహన లేకపోవడం వల్ల ముందుకు రావడం లేదని సూచించారు. క్యాన్సర్ వల్ల రోగి మాత్రమే కాదని వారి కుటుంబ సభ్యులు సమాజం కూడా బాధపడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులకు కాన్సర్ పై అవగాహన కల్పిస్తూ 50 మంది విద్యార్థులు క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకోవడానికి ముందుకు వస్తే కళాశాల తరుపున క్యాన్సర్ వ్యాక్సిన్ ఇవ్వడానికి సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల సిద్ధంగా ఉందని అవసరమైతే మీ తల్లిదండ్రులతో కూడా మాట్లాడి వారికి కూడా అవగాహన కల్పిస్తామని తెలిపారు. అనంతరం గ్రేసీ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. అక్టోబర్ 06న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే రన్ ఫర్ క్యాన్సర్ స్క్రీన్ ఫార్ లైఫ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టివి.రెడ్డి, ముఖ్య అతిథి చిన్న బాబు సుంకవల్లి, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పీఆర్ఓ రవి సుధాకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.రాజేష్, పిడి డాక్టర్ పీజేవీ రత్నకుమార్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు వేగవంతంగా చేయాలి

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా గాజుల రామారం, షాపూర్ చౌరస్తా (కూడలి)వద్ద సుందరీకరణ (జంక్షన్ బ్యూటిఫికేషన్) పనులు వేగవంతంగా చేయాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం షాపూర్ నగర్ చౌరస్తాలోని వైయస్సార్, ఇందిరాగాంధీల విగ్రహాలని ఇక్కడి నుంచి తొలగించి.. వాటికీ అనువైన స్థలాలను కేటాయించి ఐలాండ్‌ల లాగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో... మున్సిపల్ అధికా రులు షాపూర్ నగర్ కూడలిలోని విగ్రహాలని మాజీ ఎమ్మె ల్యేతో కలిసి పరిశీలించారు. ఈ విషయంపై సంబంధిత ఉప కమిషనర్ మల్లారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విగ్రహాలని అనువైన స్థలంలో ఏర్పాటు చేసి ఐలాండ్ లాగా అభివృద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్యే, డీసీతోపాటు అధికారులు ప్లానింగ్‌ను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జికూటివ్ ఇంజనీర్ కిష్టప్ప, డిప్యూటీ ఎక్జికూటివ్ ఇంజనీర్ రూపా దేవి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ

నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం బాలానగర్ డివిజన్ పరిధిలో సీపీఐ మండల కార్యదర్శి కూకట్‌పల్లి జి. కృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మొక్కలు నాటి వాటి ప్రయోజనాలు, పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఈ వర్షాకాలం సీజన్‌లో వచ్చే సమస్యల గుర్చి ప్రజలందరికి వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వాటి విలన దోమలను నివారించడం, డెంగ్యు, మలేరియ వంటి వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ మహబూబ్ హెల్పర్లు, ఆశా వర్కర్లు సబియా, మంజుల, సోమలత సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ వీకర్ సెక్షన్ కాలనీ పెద్దమ్మ గుడి నగర్‌లో ఖైరతాబాద్ ఎమ్మార్వో నయీముద్దీన్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను గురువారం ఖైరతాబాద్ మండల రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్, స్పెషల్ ఆర్ ఐ కిరణ్ రాజ్, ఆర్ఐలు అనిల్, రాజు, చైన్ మాన్ మెహతాబ్‌లు పాల్గొని నిర్మాణాలను తొలగించారు. ఈ నిర్మాణానికి ఒక ప్రభుత్వ ఉద్యోగి అండదండలు ఉన్నట్టు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులైనా, నాయకులైనా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించవద్దని, నిర్మాణదారులు కూడా వారి మాటలు విని అండగా ఉంటారని అనుకోవద్దని, కూల్చి వేసిన తర్వాత నష్టపోవద్దని ఖైరతాబాద్ ఎమ్మార్వో సూచించారు.





సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలకు తానున్నానని భరోసా కల్పిస్తూ బాధితులకు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన రెడ్డితో కలిసి సీఎంఆర్ఎఫ్ రూ. 60000 చెక్కును బాధితుడు మొహమ్మద్ రౌఫ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నవీన్, బలరాజ్, అనిల్ పాల్గొన్నారు.

సివిల్స్, గ్రూప్ 1 అభ్యర్థులకు త్వరలోనే అవగాహన తరగతులు

- సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్



నవతెలంగాణ-ఓయూ

గ్రూప్ వన్ ప్రిలిమ్స్, సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ 2024 లో ఉత్తీర్ణులైన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల కోసం త్వరలోనే అవగాహన తరగతులు నిర్వహిస్తామని ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ వన్, సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన ఓయూలో చదువుతున్న విద్యార్థులు వారి వివరాలను అకాడమీలో సమర్పించాలని తెలియజేశారు. దీనికి సంబంధించిన అప్లికేషన్‌ను ఉచితంగా పొందవచ్చునని, దీనిని ఓయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. విద్యార్థులు సెప్టెంబర్ 2 లోపు తమ వివరాలను సమర్పించాలని నాగేశ్వర్ పేర్కొన్నారు.



హబ్సిగూడలో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్‌లోని శ్రీనివాసపురంలో జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజలు తెలిపిన డ్రయినేజీ సమస్యను అధికారులకు తెలియజేసి త్వరగా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రజినీకాంత్, ఏఈ రవీందర్, స్థానికులు పాల్గొన్నారు.



తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం..

- కార్పొరేటర్ విజయారెడ్డి

నవతెలంగాణ - బంజారాహిల్స్

తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం అని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని స్థానిక డివిజన్ పరిధిలో బి. జె.ఆర్ కమ్యూనిటీ హాల్‌లో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి మాట్లాడుతూ...పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని అన్నారు. బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం తినడానికి అంగన్వాడి కేంద్రంలో లభించే బాలామృతంతో పాటు చిరు ధాన్యాల తిండి ఇవ్వాలని, అలాగే ఏ. ఇన్. ఎం, ఆశ,అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, తల్లిపాల ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ సెక్టార్ సీడీపీఓ పుష్పలత సూపర్వైజర్ షీలావతి, అంగన్వాడీ టీచర్స్ సుమతి, పద్మావతి, సత్యమని, వీణ, రేణుక పాల్గొన్నారు.



వక్ఫ్ బోర్డ్‌పై కేంద్ర నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్

నవతెలంగాణ-ఓయూ

మైనారిటీలకు సంబంధించి వక్ఫ్ బోర్డ్ పై కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయం తక్షణమే ఉపసంహరించాలని ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ డిమాండ్ చేశారు. గురువారం ఓయు ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సమాజంలో అందరినీ సమానంగా చూసేందుకు ప్రజలందరినీ కలుపుకునేందుకు సమ సమానత్వం అందించేందుకు నాటి జాతీయ నాయకులు మైనారిటీలకు, అనేక రకాల వర్గాల వారికి అనేక రకాలైన రిజర్వేషన్లు రాయితీలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈరోజు ఆ జాతీయ నాయకుల స్ఫూర్తిని మర్చిపోయిన కేంద్ర ప్రభుత్వం కేవలం విపక్షులకు అవకాశం ఇచ్చే విధంగా చట్టాలు చేయటం సమంజసం కాదన్నారు. తక్షణమే వక్ఫ్ బోర్డ్‌పై తెచ్చే చట్టాలను నిలిపివేసి, ఒక బోర్డ్‌లో ఉన్న ఆస్తులను మైనార్టీలకు ఉపయోగపడే విధంగా చట్టాలు చేయాలని, వక్ఫ్ బోర్డుకు మరిన్ని నిధులిచ్చి ప్రత్యేకమైన వర్గాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, రాజేందర్, శెట్టి సుధాకర్ సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ లక్ష్యం ఉండాలి

- లక్ష్య సాధనకు కార్యచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా కష్టపడి బాగా చదవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యార్థులకు సూచించారు. గురువారం హైదరాబాద్ షేక్‌పేట్ ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ ఎక్సలెన్స్ హైస్కూల్, జూనియర్ కళాశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం కళాశాలలో ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇంటర్ ఎంపీసీ విద్యార్థులతో ఇష్టాగోష్టిగా మాట్లా డారు. జీవితంలో ఇంటర్మీడియట్ విద్య టర్నింగ్ పాయింట్ అని, మంచి కళాశాలలో సీటు వస్తే జీవితంలో స్థిరపడవచ్చని బీటెక్, ఐఐటీ, నీట్, బిట్స్‌లో చేరేందుకు విద్యార్థులు లక్ష్య సాధనకు కార్యచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మూడు నెలలు, నెల, వారం, ప్రతిరోజు ప్రణాళికతో బాగా చదివి లక్ష్యం సాధించాలన్నారు. విద్యతోనే గౌరవం పెంపొందుతుందన్నారు. అనంతరం కళాశా లలోని ల్యాబ్‌ను పరిశీలించారు. ల్యాబ్‌కు కావలసిన సౌకర్యాలు, కళాశాల మరమ్మతులకు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ ఉపసం చాలకులు యాదయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఎస్. బాల స్వామి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.మల్లేశం, జోనల్ ఆఫీసర్ భీమయ్య, తాహసిల్దార్ అనిత రెడ్డి, పీడీ హరికృష్ణ, ఎస్‌డబ్ల్యూఆర్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ బాలరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

"ఉద్యోగ అవకాశాల నైపుణ్యాలు" పై ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ "ఉద్యోగ అవకాశాల నైపుణ్యాలు" పై ఉచిత శిక్షణ కార్యక్రమం గురువారం రాత్రి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పీజీ , పరిశోధక విద్యార్థులు , కార్పొరేట్ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను వివరించారు.

ఈ కార్యక్రమం ప్రారంభ సదస్సులో ప్రొఫెసర్ సి.వి.రంజని, డైరెక్టర్, హెచ్‌సీడీసీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, డా. పి. మురళీధర్ రెడ్డి, కోఆర్డినేటర్, హెచ్‌సీడీసీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, రిటైర్డ్ ప్రొఫెసర్ వీర సోమయ్య, ప్రిన్సిపాల్, అవంతి కాలేజ్, డా. కేశవులు, శిక్షకులు బి. జగదీష్, శ్రీనివాస్ రెడ్డి, మరియు నరేష్ పాల్గొన్నారు. డా. పి. మురళీధర్ రెడ్డి విద్యార్థులను స్వాగత ఉపన్యాసము , ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిటైర్డ్ ప్రొఫెసర్ వీర సోమయ్య హెచ్‌సీడీసీ తీసుకున్న ఈ ప్రయత్నాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ సి.వి.రంజని, రోజువారీగా తమలోనే పెట్టుబడి పెట్టాలని, నిరంతర విద్య, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి వాటిని ఉపయోగించుకోవాలని, తద్వారా తగిన అనుభవం, నైపుణ్యాలను సాధించడానికి వీలుపడుతుందని సూచించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొఫ. సందీప్త బూర్గుల, డాక్టర్ సోమేశ్వర పోలా హాజరయ్యారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి, శిక్షణ పూర్తిగా విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



'స్వచ్ఛదనం- పచ్చదనం' కేవలం ఫోటోలకే పరిమితం

- పనులు ముందుకు సాగడం లేదు
- కమిషనర్‌కు కార్పొరేటర్ వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కేవలం ఫోటోలకే పరిమితమైందని దానివల్ల ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదని జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్‌లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి, రాజ్యలక్ష్మి, తదితరులు అన్నారు. గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని వారి కార్యాలయంలో కలిసి డివిజన్‌లలో ఉన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లలో గత మూడు సంవత్సరాల నుంచి సమస్యలు ఎన్నో పేరుకుపోయాయని. ఎన్నిసార్లు చెప్పినా వాటికి నిధులు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రజల దగ్గర ముక్కు పిండి ట్యాక్సులు వసూలు చేస్తున్నారని కొత్త పద్ధతిలో డ్రోన్ కెమెరాలు పెట్టి మరీ టాక్సీ వసూలు చేసే కార్యక్రమాన్ని చేస్తున్నారని.. కానీ ప్రజలు కనీస సౌకర్యాలు లేక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కుక్కల బెడద, దోమల బెడద, డ్రయినేజీ సమస్య, రోడ్ల సమస్య విపరీతంగా ఉందని వాటన్నిటిని త్వరలోనే పరిష్కరించాలని కార్పొరేటర్లు కోరారు.

ఇంటింటికి తిరిగి మొక్కల పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లోని వినాయక రావు నగర్, బంజారనగర్, స్వరాజ్ నగర్, సైట్ -2 లల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో బాగంగా 4వ రోజు అధికారులతో కలిసి బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ పర్యటించారు. ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులను శాలువలతో సన్మానించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సుపర్ వైజర్-విజయ్ కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్ - భరత్, ఎంటోమోలోజికాల్, శానిటేషన్, వెటర్నరీ, హార్టికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ పోలీసులకు రోడ్డు భద్రతపై అవగాహన



నవతెలంగాణ-బేగంపేట్

రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత... అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. గురువారం రోడ్డు భద్రతపై 68 మీడియం రెజిమెంట్ పర్బాత్ అలీ, మారేడుపల్లి ఆర్మీ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు , నివారణ అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ఆర్మీ సిబ్బందికి గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అతి వేగంగా వాహనాలు నడపడం వల్ల ఆయా వ్యక్తులకే ప్రమాదం కాకుండా ఎదురుగా వచ్చే ఇతర వాహనదారులు, పాదచారులకు సైతం ప్రమాదకరమన్నారు. సాధారణ వేగం ప్రతి అవసరాన్నీ తీరుస్తుందని, వేగం కంటే మీ దిశ చాలా ముఖ్యమైనదన్నారు. కొందరు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.5000 వరకు జరిమానా, మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని అన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరమని అన్నారు. అదే విధంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని, వాహనాలు నిర్లక్ష్యంగా నడపటం ఎప్పుడూ ప్రమాదకరం అన్నారు. ఈ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బాలశశి కుమార్, 300 మంది ఆర్మీ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాన్ని తలదించుకునేలా చేసిన షాద్‌నగర్ ఘటన

- మానవ హక్కుల న్యాయవాది శ్రవణ్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

గత నెల 30న షాద్‌నగర్ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసు లో విచారణ పేరుతో మహిళను థర్డ్ డిగ్రీ పేరుతో చిత్రహింసలకు గురిచేసిన ఘటన యావత్ తెలంగాణ సమాజం తలదించుకునేలా చేసిందని మానవ హక్కుల న్యాయవాది పి.శ్రవణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కులు మంటగలుస్తున్నాయన్నారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయన మాట్లాడుతూ. దేశంలో రాజ్యాంగ హక్కులను మంటలు కలుపుతున్నారన్నారు. ప్రాథమిక హక్కులైనా స్వేచ్ఛ, జీవించే హక్కు, గోప్యత హక్కులను తుంగలో తొక్కుతున్నారని మండి పడ్డారు. అధికరణ 21, 14 లో పొందుపరచిన సమాన హక్కులను ఆడవారికి ఒక విధంగా మగవారికి ఒక విధంగా చూపించి జీవించే హక్కును కోల్పోయేలా చేస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయంగా తీసుకుంటే ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ అండ్ టార్చర్‌ను ధిక్కరిస్తున్నట్టు... దీనిని బట్టి మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని స్పష్టంగా మనం ఏకీభవించాలి అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ట్రాఫిక్ పోలీస్ ఆఫీసర్ మాదిరిగా మెడలో కెమెరాలో పెట్టుకొని ఎంక్వయిరీ చేసే విధంగా సివిల్ పోలీస్ ఆఫీసర్ లేదా ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మెడలో ఇన్వెస్టిగేషన్ సమయంలో విచారణ మొత్తాన్ని కెమెరాలు పొందుపరచాలన్నారు.

షాదీ ముబారక్ పథకాన్ని సద్వినియోగించుకోవాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

పేదింటి ఆడపడుచుల పెండ్లీలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో సనత్ నగర్ డివిజన్‌కు చెందిన 6 గురు లబ్దిదారులకు షాదీముబారక్ పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వారు అర్హులైన వారు అందరూ వినియోగించుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు జమీర్ తదితరులు ఉన్నారు.

ఓయూ ఎంబీఏ కాలేజీ డీన్‌గా డి. శ్రీరాములు



- బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సీనియర్ ప్రొ. శ్రీరాములు డీన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోటు బడ్జెట్‌తో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు సలహాలతో కూడిన పలు సెమినార్లను నిర్వహిస్తామని తెలిపారు. పరిశోధక విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు, సదస్సులు, వర్క్ షాప్‌లు నిర్వహిస్తామని తెలిపారు. పరిశోధనలను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలు కళాశాలల యజమానులు , ప్రొఫెసర్లు, ఉద్యోగులు ,విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మాజీ డీన్ ప్రొ. వెంకటయ్య, హెడ్ ప్రొ. సుధ, బీవోఎస్ చైర్మన్ ప్రొ. స్మితా సాంబ్రాని, ప్రొ.వై. జాహంగీర్, డా. విద్యాసాగర్ రావు, డా. సమున్నత పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లు వి.శేఖర్, ఆర్. నాగేశ్వర్ రావు, సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ డా.నాగయ్య, డాక్టర్ ఖయ్యూం ఖాన్, 50 కాలేజీల ప్రిన్సిపాల్స్, 25 కాలేజీల కరస్పాండెంట్స్ తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రస్తుతం ప్రొ. శ్రీరాములు ఓయూ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్‌గా భాధ్యతల ను నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా, పీజీఆర్ఆర్ సీడీఈ జాయింట్ డైరెక్టర్‌గా ఓయూ చీఫ్ వార్డెన్‌గా, ఓయూ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్(సిడీసీ) డైరెక్టర్, మేనేజ్మెంట్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ వంటి భాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. పదవీబాధ్యతలను స్వీకరించిన అనంతరం కాలేజ్ ఆడిటోరియంలో డీన్ ప్రొ. శ్రీరాములును వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, పరిశోధక విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు.

ప్రభుత్వ అండతో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

- కార్పొరేటర్ వెంకటేష్



నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రభుత్వ అండ చూసుకుని జూబ్లీహిల్స్ డివిజన్ వినాయక నగర్‌లోని పర్వతాంజనేయ స్వామి ఆలయం దగ్గర ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్టు జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. అంతకు ముందు ఆయన షేక్ పేట ఎమ్మార్వో అనిత రెడ్డిని, అనంతరం ఆర్డీఓను కలిసి ప్రభుత్వ భూములను కాపాడే ప్రభుత్వమే సమస్యగా మారినప్పుడు పరిష్కారం కోసం నెలలా తరబడి తిరిగే పరిస్థితి ఏర్పడుతుందని వినతి పత్రం అందజేస్తూ వివరించారు. ఈ ప్రాంతంలో అక్రమ నిర్మాణలను చేపడితే పోలీసులు కేసు నమోదు చేశారని అయినా కూడా ఈ అక్రమ నిర్మాణాలు ఆగడం లేదని.. కోర్టు నుండి స్టే ఆర్డర్లు తెచ్చుకుని మళ్ళీ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు మళ్ళీ జరిగితే కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని, అవసరమైతే కోర్టుకైనా వెళతామని అన్నారు. ఫిల్మ్ నగర్‌లోఎంతో మంది నిరుపేదలు ఏండ్ల తరబడి కిరాయి ఇండ్లల్లో ఉంటున్నారని వారికి ఇలాంటి ప్రభుత్వ స్థలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తే వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

విద్యార్థి అదృశ్యం



నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది ఘట్కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం ఎదులాబాద్‌లోని తెలంగాణలో సాంఘిక సంక్షేమ గురుకుల్ కళాశాలలో దామర వినయ్ కుమార్ జూన్ 27న ఎం.ఎల్.టి ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్ పొందాడు. అయితే అతనికి చదువుపై ఆసక్తి లేకపోవడంతో యజమానానికి చెప్పకుండా జులై 19న ఇంటి నుంచి వెళ్లిపోయాడు తల్లిదండ్రులు వినయ్‌కు నచ్చజెప్పి తిరిగి మరల ఆగస్టు 6న తరగతుల చేర్చి వెళ్లిపోయారు అయితే గురువారం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బయటికి వెళ్లిపోయి మళ్లీ తిరిగి రాలేదు దీంతో ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
13
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

వాటర్‌వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గురువారం వాటర్‌వర్క్స్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్స్ ఆఫ్ ఆపరేషన్-1 విజయరావుతో సమావేశమై నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో వాటర్ వర్క్స్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు, ఇంకా మంజూరు చేయాల్సిన పనుల గురించి చర్చించారు. వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీజీఎం కృష్ణ, మేనేజర్లు రోహిత్, మాజిద్, భావన తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణనగర్‌లో కార్పొరేటర్ మొక్కల పంపిణీ



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేట డివిజన్ రామకృష్ణనగర్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ డా.హేమలత, ఇన్‌చార్జి పవన్, హార్టికల్చర్ నుంచి శ్రీధర్ తదితరులతో కలిసి కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.

జీఐఎస్ సర్వేపై అపోహలకు గురికావద్దు

- నగరవాసులకు మెరుగైన సేవలు అందించేందుకే సర్వే
- కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరవాసులకు మెరుగైన సేవలు అందించడానికి, పట్టణ ప్రణాళిక, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో జీఐఎస్ సర్వే ఎంతగానో దోహద పడుతుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ విలేకరుల సమావేశం నిర్వహించి, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం గురించి తెలియజేశారు. ప్రస్తుతం పన్నుల కోసం కాకుండా, నగరవాసులకు మరిన్ని సేవలు అందించేందుకు వీలుగా సర్వే చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని దేశానికి మోడల్‌గా రూపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా అర్బన్ ప్లానింగ్, రిసోర్స్ మేనేజ్మెంట్ మెరుగుపరచడానికి జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ఆస్తులు, యుటిలిటీస్ మ్యాప్ చేయడానికి ఇంటిగ్రేటెడ్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం సర్వేను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నామన్నారు. జీఐఎస్‌తో జీహెచ్ఎంసీ మొత్తాన్ని డ్రోన్ ద్వారా సర్వే చేసి రికార్డు చేస్తున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వ భూములు, చిన్న పెద్ద రోడ్లు, చెరువులు,



సరస్సులు అన్నింటిని, సిటీ మొత్తం మ్యాపింగ్ జరుగుతుందన్నారు. దాదాపు 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల హైదరాబాద్ మహానగరంలో రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలతో కలిపి సుమారు రూ.19 లక్షల 43 వేల నిర్మాణాలు ఉన్నట్టు తెలిపారు. అందులో కమర్షియల్‌గా రూ. 2.7 లక్షలున్నాయన్నారు. జీఐఎస్ సర్వే పూర్తయిన ప్రతి ఇంటికీ డిజిటల్ డోర్ నెంబర్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. జీఐఎస్ డిజిటల్ బోర్డ్ ప్రతి ఇంటి ఎదుట ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ప్రభుత్వ సేవలను ఇంటి వద్ద నుండే పొందే వీలు ఉంటుందన్నారు. డిజిటల్ బోర్డును ప్రతి ఇంటి ముందు ఏర్పాటు చేయడంతో ప్రజలకు పలు రకాల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఉదాహరణకు తమ కాలనీలలో ఎక్కడైనా సమస్యలున్న, జనన, మరణ ధ్రువీకరణ పత్రం, ఆస్తుల మ్యుటేషన్, ఇతర సేవలను నేరుగా ఇంటి వద్ద నుండే పొందవచ్చని వివరించారు. విపత్తుల సమయంలో, ప్రమాద సంఘటనల్లో ప్రజలు త్వరితగతిన సేవలు పొందే అవకాశం ఉంటుందన్నారు. జీహెచ్ఎంసీలోని ఐదు సర్కిళ్లలోని (6 లొకేషన్‌లలో) హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, కే.పీ.హెచ్‌బీ కాలనీ, ఉప్పల్, హయత్ నగర్‌లలో జీఐఎస్ సర్వేను ప్రారంభించామని, శాటిలైట్, గ్రౌండ్ ఫిజికల్ ద్వారా జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 130 చదరపు కిలోమీటర్లలో డ్రోన్ సర్వే పూర్తయిందని, త్వరలో 1,40,020 ప్లాట్స్ డిజిటలైజ్ చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఆస్తికి డిజిటల్ అడ్రస్ గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, సర్వే కు సహకరించాలని ఆమె కోరారు. ప్రస్తుతం 90 టీమ్ లు పనిచేస్తున్నాయని, ఒక్కొక్క టీమ్‌లో ఇద్దరు సభ్యులున్నారని, అవసరాన్ని బట్టి టీమ్ లను పెంచడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 600 టీమ్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసి, రానున్న 6 నెలల వ్యవధిలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ సర్వే వలన జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, భవనాలు, చెరువులు, పార్కులు, ఎన్ని ఉన్నాయో ఇలా ప్రతి సంఖ్య కచ్చితంగా చెప్పే అవకాశం కలదు. దేశంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో పలు పట్టణాలలో జీఐఎస్ సర్వే చేశారని, చిన్న చిన్న పట్టణాల్లో కూడా సర్వే చేపట్టారని వివరించారు. జీహెచ్ఎంసీలో కూడా ఫిజికల్ సర్వేకు సహకరించాలని నగర వాసులను కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు.



డ్రయినేజీ వ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో డ్రయినేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నట్టు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. పురాతన పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. గురువారం గోల్నాక డివిజన్ అన్నపూర్ణనగర్‌లో దాదాపు రూ.9లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న డ్రయినేజీ పైప్‌లైన్‌కు సంబంధించిన పనులను కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్ అంబర్‌పేట తదితర డివిజన్లలో గత ఐదేండ్ల కాలంలో చాలా చోట్ల నూతన డ్రయినేజీ వ్యవస్థను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రోహిత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బి.లింగంగౌడ్, రెడపాక రాము, సి.నర్సింగ్ ముదిరాజ్, లక్ష్మణ్గౌడ్, రాజుగౌడ్, నర్సింగ్రావు యాదవ్, బుచ్చిరెడ్డి,అంజయ్యచారి, ప్రభాకర్, బి.శేఖర్, మల్లేశం, పాల్గొన్నారు.

PASSPORT LOST

The General Public is hereby informed that I, Kashyap Goud Balasani S/o. Ganesh Goud, Age 40 years, R/o. Flat No. 1305, 13th Floor, North Star Dist1 Apartment, Nanakramguda, Gachibowli, Hyderabad-32. T.S., lost my Passport bearing No. G0363769, Issued at Hyderabad, Lost my Original Passport while shifting my house and inspite of my best efforts I am unable to trace it and it is lost beyond recovery. If any body find please informed me on above address or **Call : 7780298977**

PASSPORT LOST

The General Public is hereby informed that I, Mandugula Priyanka D/o. Mandugula Srinivas Goud, Age 37 years, R/o. Flat No. 1305, 13th Floor, North Star Dist1 Apartment, Nanakramguda, Gachibowli, Hyderabad-32. T.S., lost my Passport bearing No. H9440769, Issued at Hyderabad, Lost my Original Passport while shifting my house and inspite of my best efforts I am unable to trace it and it is lost beyond recovery. If any body find please informed me on above address or **Call : 9182011305**

తెరపైకి ఫ్రైడ్ ఇండియా మరో అక్రమం



- అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో అక్రమ నిర్మాణాలు
- కోర్టులో కేసులున్నా ఆగని నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు

ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా నగరం, నగర శివారు ప్రాంతాలల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలతోపాటు చివరకు దేవాలయ భూములు, అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఉన్న భూములను సైతం వదలడం లేదు. అక్రమ నిర్మాణాలు, కబ్జాలను పూర్తి స్థాయిలో అరికట్టి, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా హైడ్రాను ఏర్పాటు చేసినా కబ్జాదారులు అవేమీ పట్టించుకోకుండా రెచ్చిపోతున్నారు. మన వరకు వచ్చినప్పుడు చూద్దాం లే అని యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. కొందరు పలుకుబడిన రాజకీయ నాయకుల అండతో అమాయకులకు ఆ భూములను అంటగడుతున్నారు.




నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇదే తరహాలో మహానగరంలోని ప్రైమ్ లొకేషన్లలలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ప్రైడ్ ఇండియా సంస్థ తాజాగా మరో అక్రమానికి తెర తీసింది. నగరం నడి బొడ్డున ఉన్న బేగంపేటలో ఎకరాల కొద్ది స్థలాన్ని కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలపై తీవ్ర స్థాయిలో ఫిర్యాదులు రావటంతో జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసింది. తాజాగా నగర శివారుల భూములపై ఆసంస్థ కన్నేసింది. రంగారెడ్డి జిల్లాలోని బాలాపూర్ మండలంలోని బాలాపూర్ విలేజ్‌లోని సర్వే నెంబర్ 78, 79 లలోని దేవతల గుట్ట ప్రాంతంలో ప్రైడ్ ఇండియా కొత్త నిర్మాణం కోసం తవ్వకాలు జరుపు తుంది. ఈ రెండు సర్వే నెంబర్లు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలోకి వస్తాయని, స్థానిక మండల రెవెన్యూ అధికారుల దష్టికి పలుసార్లు తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రైడ్ ఇండియా సంస్థకు చెందిన ప్రతినిధులు రెవెన్యూ, ఇతర శాఖల అధికారులను మచ్చిక చేసుకుని అక్రమాలకు తెరతీస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే తరహాలో ఈ సంస్థ నగరంలోని బేగంపేట ప్రాంతంలో అప్పటి అధికార పార్టీ ప్రతినిధులను, పలు విభాగాల అధికారులను మేనేజ్ చేసుకొని అక్రమ నిర్మాణాలకు పాల్పడినట్టు తెలిసింది. అప్పట్లో ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ప్లాట్లను విక్రయించి మరీ నిర్మాణాలు చేపట్టడంతో కొనుగోలు దారులు మోసపోయారు. కంపెనీపై కొనుగోలు దారులు ఫిర్యాదులు చేసినా సంబంధిత శాఖలు ఏ మాత్రం చర్యలు తీసుకొకపోవడం వల్లే ఈ సంస్థ మరోసారి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నదని విమర్శలు వస్తున్నాయి.

మా దృష్టికి రాలేదు: బాలాపూర్ ఆర్ఐ జమీల్

78, 79 సర్వేనెంబర్ సీలింగ్ ల్యాండ్‌లో ప్రైడ్ ఇండియా సంస్థ రహస్యంగా పిల్లర్ల కోసం గుంతలు తవ్వుతున్న విషయంపై స్థానిక ఎమ్మార్వోను వివరణ కోరేందుకు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు. దాంతో ఆర్ఐ జమీల్‌ను వివరణ కోరగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నటు తమ దృష్టికి రాలేదన్నారు. ఆ సర్వేనెంబర్లలో కొంత (యూఎల్‌సీ) సీలింగ్ ల్యాండ్ ఉందని, దానిపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్టు మా దృష్టి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.



'స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి'

నవతెలంగాణ-అంబర్‌పేట

దేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసిన మహనీయులను మనం నిరంతరం గుర్తించుకోవాలని మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. గౌతమ్ రావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన " హర్ ఘర్ తిరంగ " సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గౌతమ్ రావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండాను ఉంచాలని సూచించారు. 12 నుంచి 14 వరకు మహనీయుల విగ్రహాలను శుభ్రం చెయ్యాలని, 11 నుంచి 14 వరకు నియోజకవర్గాల వారీగా బైక్ ర్యాలీలను, 13న తిరంగ కార్యక్రమాన్ని,15వ తేదీన ప్రతి బూత్ లో జాతీయ జెండాను ఎగరవెయ్యాలన్నారు. బీజేపీ నేతలు ఆనంద్ గౌడ్, కృష్ణగౌడ్, సందీప్ సాయి, కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి..



నవతెలంగాణ-ధూల్ పేట్

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.డి.అబ్బాస్ జిల్లా నాయకత్వంతో కలిసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్, పి.నాగేశ్వర్, ఎం.మీన, ఎల్.కోటయ్య, ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఎం.లక్ష్మమ్మ, పి.శశికళ, గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాంకుమార్, బాలునాయక్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి క్రిష్ణ, జంగయ్య, తదితరులు పాల్గొని ఆయన చేసిన పోరాటాలు, సేవలను కొనియాడారు.

వయనాడ్ వరద బాధితుల కోసం విరాళాలు..



నవతెలంగాణ-ధూల్ పేట్

కేరళ వయనాడ్ వరద బాధితులకు చార్మినార్, బహదూర్‌పురా సీపీఐ(ఎం) జోన్ కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ చుట్టూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ.. ఇప్పటికే అనేక సార్లు తుఫాన్లు, వరదలు విపత్తులు కేరళ ప్రజలకు జరగడంతో ధన, ప్రాణ నష్టాలకు గురిచేస్తున్నాయన్నారు. ఇలాంటి సందర్భాల్లో మన వంతు సహకారం చేయడం కనీస మానవత్వం అన్నారు. ప్రతి ఒక్కరూ కేరళ ప్రజలకి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జోన్ నాయకులు ఎం.మీనా, బాబర్ ఖాన్, షేక్ యాకుబ్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా శిథిల భవనం..

- బేగం బజార్ స్వస్తిక్ మిర్చి సమీపంలో..
- వర్షాలతో పొంచి ఉన్న ప్రమాదం..
- టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం..
- ఉన్నతాధికారులు ఆదేశాలు భేఖాతర్..
- ఆందోళన చెందుతున్న స్థానికులు..





నవతెలంగాణ - ధూల్ పేట్

వర్షాకాలంలో ముందస్తుగా పాత భవనాలు, పడిపోయే స్థితిలో ఉన్న భవనాలను గుర్తించి కూల్చి వేసేందుకు చర్యలు తీసుకుని ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఒక వేళ ఇంటి వారు ఒప్పుకోకపోతే నోటీసులు ఇచ్చి, ప్రత్యేక బలగాలతో కూల్చే అధికారులు.. తమ భవనం కూల్చి వేయండి అన్నా.. నిమ్మకు నీరెత్తినట్టు సెక్షన్ అధికారులు ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి. కూలిపోయి అనుకోని ప్రమాదాలు చోటు చేసుకుంటే బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. కమిషనర్, ప్రజా ప్రతినిధులు చెప్పినా పట్టించుకోవడం లేదని, పైగా పై అధికారులకు ఎందుకు పిర్యాదు చేశావని బాధ్యులను బెదిరిస్తున్నారని తెలిసింది. ఇది బేగం బజార్, స్వస్తిక్ మిర్చి సమీపంలో ఓ పాత భవన యజమాని పరిస్థితి.

వర్షాలతో ముందస్తుగా ప్రమాదకర భవనాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలు కూల్చి వేస్తున్నారు అధికారులు. గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్ - 14 పరిధిలోని బేగం బజార్ స్వస్తిక్ మిర్చి సమీపంలో ఇంటి నంబర్ 15-8-351గత కొన్నేండ్లులుగా తమ ఇండ్లు కుల్చేయ్యండి సార్ అంటూ కార్యాలయ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోక పోవడం గమనార్హం. ప్రమాదకర పాత భవనాలు, శిథిలావస్థకు చేరిన భవనాలను కుల్చివేసెందు కు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, విజిలెన్స్ అధికారులు ఆదేశాలు జారీ చేసినా ఏదో కొరిమి పెడుతూ గోషామహల్ సర్కిల్ 14 టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి నిర్లక్ష్యం చేస్తున్నాడని బాధిత కుటుంబీకులు వాపోతున్నారు.

యజమాని చెప్పినా..

భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చి వేస్తారు. ఒక వేళ ఇంటి ఓనర్ ఒప్పుకోకపోయిన నోటీసులిచ్చి, పోలీస్ బందోబస్తుతో పక్కవారికి, దారిపొడవునా పోయే వారికి ప్రమాదం సంభవించకుండా ప్రత్యేక బలగాలతో చర్యలు తీసుకుని మరీ కూల్చి వేస్తారు.కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగా చేస్తున్నారు జీహెచ్ఎంసీ సర్కిల్ 14 టౌన్ ప్లానింగ్ అధికారులు. కూల్చాలని ఇంటి యజమాని అధికారులకు పిర్యాదు చేసి చుట్టూ తిగుతున్నా పట్టించుకోకుండా కాలయాపన చేయడం విశేషం. ఈ వర్షాలతో ఎక్కడ గోడలు కూలి దారి వెంబడి పోతున్న వారిపై ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

సెక్షన్ అధికారి నిర్లక్ష్యం..

కురుస్తున్న భారీ వర్షాలకు లోపలి భాగాలు, పైకప్పు పూర్తిగా ఇప్పటికే కూలిపోయాయి. బయటి గోడలు కులాడానికి సిద్ధంగా ఉన్నాయి. దీంతో రాకపోకలు సాగించే వారు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అక్కడున్న కోర్టు కేసు అయిపోయిన సదరు వ్యక్తులతో మళ్ళీ కోర్టు కేసులు పెట్టిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ప్రధాన వ్యాపార కూడలి కావడంతో నిత్యం ట్రాలీ ఆటో, రిక్షా, హమాలి కార్మికులు, వ్యాపారులు కొనుగోలు దారులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. దీనిపై పలుమార్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ అధికారి దష్టికి తీసుకెళ్లినా, సెక్షన్ అధికారికి చెప్పడం,.. సెక్షన్ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడం కనిపిస్తోందని తెలుస్తోంది.

ఖాళీ చేసి ఏడాదైనా..

పాత భవనం ఎప్పుడు కూలిపోతుందోనని ముందస్తుగానే యజమాని ఖాళీ చేశారు. అక్కడే అద్దెకు ఉండి దుకాణాలు నడుపుకునే వారు ఖాళీ చేశారు. దీన్ని గమనించిన అధికారులు నోటీసులిచ్చి వదిలేశారు. ఇంటి యజమాని కూల్చివేయాలని పిర్యాదు చేశారు. అయితే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులిచ్చి చేతులు దులుపుకుం టున్నారని వాపోతున్నారు. భవనాన్ని అధికారులు కుల్చకుండ వదిలేయడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధి కారులు, ప్రజాప్రతినిధులు చెప్పినా పట్టించుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెక్షన్ అధికారి ఓ ఎమ్మెల్యే పేరు చెపి ఇలాంటి వ్యవహా రాలకు పాల్పడుతున్నాడంటూ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కలెక్టర్‌కు, కమిషనర్‌కు, విజిలెన్స్ కమిషనర్‌కు..

2017 నుంచి బేగంబజార్ 15-8-351 ఇల్లు కూలి పోవడానికి ప్రమాదకరంగా ఉంది. కూల్చి వెయ్యాలని జీఎస్ టీయూ నోటీస్ జారీచేసింది. బాధితులు డెమోలిషన్ చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు పిర్యాదు చేశారు. అయితే కొన్నేండ్లు గా పట్టించుకోకుండా నోటీసులిస్తూ చేతులు దులుపు కుంటున్నా రు అధికారులు అని విమర్శలు వస్తున్నాయి. దీంతో బాధితులు స్థానిక నాయకులు పట్టించుకోక పోవడంతో ఎంఐఎం నాయకుల ను ఆశ్రయించారు. ఎంఐఎం ఎమ్మెల్సీ పరిశీలించి వెంటనే కూల్చి వేయాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాక జిల్లా కలెక్టర్‌కు, జీహెచ్ఎంసీ కమిషనర్ కు, జోనల్ కమిషనర్‌లకు పిర్యాదు చేశారు. అయినా అధికారులు స్పందించక పోవడం గమనార్హం.

కుల ధమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

- బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్నెం



నవతెలంగాణ-ముషీరాబాద్

కుల ధమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్నెం అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మందకష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మార్పీఎస్ వర్గీకరణ పోరాటంలో బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి పోరాటంలో ఎల్లప్పుడూ వెన్నంటే ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఏ .బీరప్ప మాట్లాడుతూ. కుల ధమాషా ప్రకారం వర్గీకరణ జరగాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకష్ణ ఆధ్వర్యంలో 59 కులాలకు న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి చింతల దశరథ్, సిరివాటి రమేష్, మోతే రాజు, రాంబాబు, సిరిగిరి దేవరాజు, బి తిరుపతయ్య వి బాలరంగడు, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ఓ వెంకటచారి కలిసిన 'డబుల్' ఇండ్ల భాదితులు..



నవతెలంగాణ-ధూల్ పేట్

బండ్లగూడ మండలం జంగంమ్మెట్ డివిజన్‌లో ఎంసీహెచ్ క్వార్టర్స్ 72 కుటుంబాలకు వెంటనే అలాట్మెంట్ చేయాలని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి ఏ కృష్ణా నాయక్ అన్నారు. సీపీఐ(ఎం) అధ్వర్యంలో బాధితులు హైదరాబాద్ డీఆర్ఓకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగంమేట్ ఎంసిహెచ్ క్వార్టర్స్ కాలనీ 72కుటుంబాల బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులు వెంటనే జరగాలన్నారు. ఈ సమస్యపై హైదరాబాద్ జిల్లా రెవెన్యూ ఆఫీసర్ వెంకటచారి సానుకూలంగా స్పందించారన్నారు. నెలాఖరులోగా బాధితులకు ఇల్లు కేటాయింపు జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ అధికారులు రెవెన్యూ అధికారులు 9 ఏండ్లు కావస్తున్నా కాలయాపన చేశారన్నారు. ఈ కుటుంబాలు ఇల్లు కిరాయి కట్టలేక అనేక ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. బాధితులు జంగయ్య, సంగీత, సుజాత, స్వప్న, పార్వతమ్మ, సబితా, సంతమ్మ, వీరమ్మ అక్కు బాయ్, లక్ష్మీబాయి, రాంకుమార్, కిషన్, శేఖర్ యాదవ్, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన తమిళనాడు వైద్య బృందం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన టీఎస్‌హెచ్ఎస్‌పీజేడీ డాక్టర్ రవిబాబు శివరాజ్, డీడీడీపీహెచ్ అండ్ పీఎం డాక్టర్ పర్విబాన్, డీడీడీఎంఈ అండ్ ఆర్ డాక్టర్ వి షింటేల్ కుమార్, డీఎం అండ్ ఆర్‌హెచ్ఎస్ నూడల్ అధికారి డాక్టర్ పి. షింటెల్ కుమార్‌ల బృందం సందర్శించింది. ఈఎన్‌టీ ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భవ అమలుతీరు, చిన్నపిల్లలకు కాంక్లియర్ ఇంప్లాంటేషన్ ఆపరేషన్ ప్రక్రియ, రోగులకు అందిస్తున్న భోజనం, సర్జరీ జరిగిన రెండు రోజులు, తర్వాత అందిస్తున్న భోజనంపై , వైద్య సేవలపై ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద ఆచార్యను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని వారు పరిశీలించి ఆస్పత్రి అంతా కలియతిరిగి ఆపరేషన్ థియేటర్, పేషంట్ పరీక్షించే గదులను, రోగుల బట్టలు శుభ్రపరిచే వాషింగ్ మిషన్ సెంటర్ ను సందర్శించి పరిశీలించారు. ప్రతి అంశాన్ని ఆ బందానికి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచార్య ఆర్ఎంఓ డాక్టర్ అనిల్ కుమార్ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ కస్తూరి, జూనియర్ అసిస్టెంట్ రవి ,హెల్త్ ఇన్ స్పెక్టర్ సురేందర్ రెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్, మధు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తీగలకుంటలో ఉర్సు మహోత్సవం..

నవతెలంగాణ-ధూల్ పేట్

ఈనెల 17, 18, 19తేదీలలో తీగలకుంటలోని యూసుఫియాలో హజ్రత్ అల్లామ సయ్యదినా సూఫీ యూసుఫ్ అలీ అల్ మారూఫ్ దాదాగౌబ్ ఖలందర్ ఖిబ్లా (రహ్మ) ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. 17న అస్ నమాజ్ తర్వాత హజ్రత్ సూఫీ సికిందర్ అలీ, సూఫీ బగ్ పోడూరు, వికారాబాద్ నుంచి సంధల్ తీసుకువస్తారని, అనంతరం సంథల్ ఊరేగింపు ఉంటుందన్నారు. తాడ్‌బన్ ఖాజా పహాడి నుంచి బయలు దేరి తీగలకుంట చేరుకుంటుంద న్నారు. 18న చిరాగా, 19న మహఫిలె సిమా కార్యక్రమా లు ఉంటాయన్నారు. హజ్రత్ సూఫీ ఆజమ్ అధ్యక్షత వహిస్తారు. సయ్యద్ షా మహమూద్ ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమం మౌలానా సూఫీ అతహర్ అలీ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9392098452 నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ- ఖైరాబాద్

గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం బాగ్‌లింగంపల్లిలోని కార్యాలయంలో జరిగింది. వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణ గౌడ్, జాతీయ ప్రధానకార్యదర్శి నక్క మహేందర్ గౌడ్, మహిళా జాతీయ అధ్యక్షురాలు లక్ష్మి శైలజ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీలను నియమించారు. తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రేనుట్ల మల్లేశ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తూముకుంట రవీందర్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కొన్నే మాధవి గౌడ్, తెలంగాణ మహిళా ప్రధాన కార్యదర్శిగా నాగమణి గౌడ్, మహిళా ఉపాధ్యక్షురాలుగా మాధవి గౌడ్, తెలంగాణ యువజన విభాగం అధ్యక్షులుగా కౌకుంట్ల మల్లేష్ గౌడ్, జాతీయ కార్యదర్శులుగా బూడిద లక్ష్మణ్ గౌడ్, కొన్నే సతీష్ గౌడ్‌లు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ముత్యం బాలరాజ్ గౌడ్, మహేష్ గౌడ్ జాతీయ అధికార ప్రతినిధిగా మెరుగు రాజా గౌడ్, ముఖ్య సలహాదారులుగా ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కార్యదర్శులుగా బాబ్జి గౌడ్, సోమయ్య గౌడ్ తదితరులను నియమించి నియామక పత్రాలు అందజేశారు.

ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం-ఎల్) మాస్‌లైన్
- కలెక్టర్ ఎదుట పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా
- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, ఎనిమిది నెలలు గడుస్తున్నా ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు తప్ప.. ఏదీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని సీపీఐ(ఎం-ఎల్) మాస్‌లైన్ విమర్శించింది. ఈ మేరకు గురువారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అంతకుముందు సీపీఐ (ఎం-ఎల్) మాస్‌లైన్ ప్రతినిధుల బృందం అదనపు కలెక్టర్(రెవెన్యూ)వెంకటచారిని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి ఎం.హన్మేశ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు, అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులను సెలవులతో కూడిన కనీస వేతనాలు అమలు చేయాలని, విద్యార్థులకు స్కాలర్‌షి ప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఆటో కార్మికులకు ఏడాదికి 12 ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం, నిత్యవసర సరుకులు అందించాలని, ప్రభుత్వం ఇచ్చిన ఇతర హామీలన్నీ వెంటనే అమలు ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం-ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రమ, ఎస్.ఎల్ పద్మ, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పీడీఎస్‌యూ వర్సిటీల కో-ఆర్డినేటర్ ఎస్.నాగేశ్వర్ రావు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ, ఎస్‌డీఎల్‌సీ జోన్ల కార్యదర్శులు నల్లన్న, రవికుమార్, ఆటో యూనియన్ అధ్యక్షులు లింగం గౌడ్ పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- పానీపూర క్లస్టర్ డాక్టర్ శశికళ
- జ్ఞాన బాగ్ కాలనీలో డెంగ్యూ వైద్య శిబిరం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వర్షా కాలంలో కలుషిత తాగునీరు, వ్యక్తిగత, పరిసరాల పరి శుభ్రత లోపించడంతో భయంకర మైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పానీపూర క్లస్టర్ ఎస్‌పీహెచ్ ఓ డాక్టర్ శశికళ అన్నారు. డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగ్యూ జ్వరంపై గురువారం మహారాజ్ గంజ్ ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మంచినీటిలో ఉండే దోమతోనే డెంగ్యూ వ్యాధి వస్తుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షా కాలంలో నీరు ఎక్కువగా కలుషితమయ్యే అవకాశం ఉందని, పరిసరాల్లో మురుగు నీరు ఎక్కువగా నిల్వ ఉండడంతో దోమలవ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, వర్షా కాలంలో మలేరియా, టైఫాయిడ్డ యేరియా, డెంగ్యూ ఫైలేరియా, చికెన్ గున్యా, సైన్-ఫ్లూ, మెదడు వాపు, కలరా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాన కాలంలోవ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. మలేరియా వ్యాధికి కారణమ య్యే ప్లాస్మోడియంపరాన్న జీవి ఎక్కువగా ఆడ ఎనాఫిలిస్ దోమ ద్వారా వ్యాపిస్తుందని, తీవ్రజ్వరాలు, గొంతు నొప్పి, కీళ్ళ నొప్పులతో బాధ పడే వద్దులు స్థానిక బస్తీ దవాఖానాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకువెళ్ళి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. తమ క్లస్టర్ పరిధిలో 9 బస్తీ దవాఖానాలు, 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నట్టు తెలిపారు. ప్రయివేటు క్లినికులు, ల్యాబ్‌లు, నర్సింగ్ హెూమ్ లు మొత్తం 115 వరకు ఉంటాయన్నారు. వీటన్నిటిలో త్వరలోనే తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ చందర్, డీఓ శివ,ఏఎన్ఎం లు అనిత, సంజీవ, ఆశ వర్కర్లు, ఎంటమాలజీ సిబ్బంది, జీహెచ్ ఎంసీ తదితరులు పాల్గొన్నారు.

'సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి'



- మాదిగ టీచర్స్ అసోసియేషన్, మాదిగ విద్యార్థి సమాఖ్య డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని మాదిగ టీచర్స్ అసోసియేషన్, మాదిగ విద్యార్థి సమాఖ్య నిజాం కళాశాల బందం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం నిజాం కళాశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు డా.ఎం.మనోహర్, డా.ఎస్.వి.రత్నం, డా.పాలడుగు జీవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ కతజ్ఞత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ రంగాలలో వెంటనే ఎస్సీ వర్గీకరణ తీర్పును అమలు చేయాలని కోరారు. అసోసియేషన్, సమాఖ్య, విద్యార్థి నేతలు, ఉపాధ్యాయులు డా.వి.భాస్కర్, డా.రమణ, వెంకటేశ్వర్ రావు, డా.జానకీ రెడ్డి, డా.వీరు యాదవ్, డా.సురేష్, ఆకాష్, వినయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు వినయం ఉండాలి : చిన్న జీయర్ స్వామి

నవతెలంగాణ-కంటోన్మెంట్

విద్యతో పాటు వినయం ఉంటే జీవితంలో స్థిరపడతామని చిన్నజీయర్ స్వామి అన్నారు. గురువారం బాపూజీనగర్ ప్రభుత్వ సంక్షేమ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతిదేవి మాత విగ్రహ ప్రతిష్ఠ అవిష్కరణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సరస్వతి దేవి ప్రతిమను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గిరిజన పిల్లలకు ఎంతో ప్రతిభ ఉంటుందని గుర్తించి గిరిజన పాఠశాలలను ఏర్పాటు చేసి ఎంతో మంది ప్రతిభవంతులుగా తీర్చిదిద్దామని అన్నారు. అంతకు ముందు ఆయనకు విద్యార్థులు దారిపొడవున పూలవర్షంతో, అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఘన సాగ్వతం పలికారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అహుతులను అకట్టుకున్నాయి.పలువురు వక్తలు మాట్లాడుతూ... కష్టపడితే సాధించలేనిది ఏది లేదని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యతో పాటు వినయంగా ఉండాలని అన్నారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని కూడా ఆయన తిలకించారు ఈకార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ అధికారి హైదరాబాద్, ట్రైబల్ వెల్ఫేర్ అభివద్ధి డిప్యూటి డైరెక్టర్ విద్యాశాఖ చందన సర్వే అధికారి కోటాజీ గిరిజన అభివద్ధి అధికారిణీ, ఎల్ డబ్ల్యుఓ ఎల్లమ్మ, సోషల్ వర్కర్ వెంకన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణోతు లాలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన ప్రిన్సిపాల్‌గా హిమబిందు బాధ్యతలు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నాంపల్లి మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎస్. హిమబిందు తెలిపారు. గురువారం నాంపల్లిలోని మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆమె నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియాలు ఉన్నాయని తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఐసీ, హెచ్ఈసీ కోర్సులతో పాటు ఒకేషనల్ కోర్సులు ఉన్నాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. కళాశాలలో విద్యార్థులకు లైబ్రరీ అందుబాటులో ఉందన్నారు. విద్య బోధన అందించేందుకు లెక్చరర్లు, తగినంత ఫ్యాకల్టీ ఉన్నారని తెలిపారు.

చెట్లతోనే మానవాళికి మనుగడ..

- జీహెచ్ఎంసీ అసిస్టెంట్ కమిషనర్ ఎంఎస్ శైలజ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



మొక్కల పెంపకంతోనే మానవాళికి మనుగడ సాధ్యమని జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్ - 14 అసిస్టెంట్ కమిషనర్ ఎంఎస్ శైలజ అన్నారు. గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రహీంపుర పార్క్ వద్ద మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మంచి గాలి, నీరు, వాతావరణం అందించాలని అన్నారు. భావితరాలకు కలుషితం లేని వాతావరణం అందించాలని, ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని, చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళహాట్ కార్పొరేటర్ శశికళ కృష్ణ, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి



- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్‌లోని బస్తీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. చిక్కడపల్లిలోని పార్థివాడ బస్తీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బస్తీ నాయకులు చేసిన వినతి మేరకు గురువారం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్‌తో కలిసి కార్పొరేటర్ బస్తీలో పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, సివరేజీ సమస్యరోడ్డు ఏర్పాటు, సీసీ కెమెరా ఏర్పాట్లు, బస్తీలోని కమ్యూనిటీ హాల్ అభివద్ధి, అలాగే పలు సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌ను బస్తీవాసులు కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీనిచ్చారు. పార్థివాడ బస్తీ వాసులు శ్రీనివాస్, రాఘవేంద్ర, రాము, ఎస్. రాజ్ కుమార్, నిఖిల్,చందు, భాగ్య రేఖ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పెండ్లి తర్వాత ఆమె జీవితం మారిపోయింది. అయితే చాలా మందిలా కుటుంబానికే పరిమితం కాలేదు. సమాజానికి కూడా తన వంతు సాయం చేయడం తన బాధ్యతగా భావించింది. ఇప్పుడు పేదలపాలిట కల్పతరువయింది. తన కన్న పిల్లలకే కాదు ఎంతో మంది అనాథలకు తల్లిగా మారింది. ఆదర్శ యువతిగా గుర్తింపు తెచ్చుకుంటుంది. అమే రామతులసి రామకృష్ణారెడ్డి. సేవ చేయడంలో ఆమెకు స్ఫూర్తి ఎవరో... ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు ఏంటో ఆమె మాటల్లోనే...



ఆదర్శ యువతి రామతులసి

నీరు ఎన్నిసార్లు తాగాలి?

అది ఏ కాలమైనా కావచ్చు... మనందరికీ తాగునీరు చాలా ముఖ్యం. తగినంత నీరు తాగడం ద్వారా డీహైడ్రేషన్ నుంచి సురక్షితంగా ఉండవచ్చు. అయితే మనం రోజుకు ఎంత నీరు తాగాలి? ఏయే సమయంలో తాగితే మంచిది?

మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే మంచినీళ్ల తాగాలి. దీని వల్ల శరీరంలోని అంతర్గత అవయవాలన్నీ చురుగ్గా పనిచేస్తాయి. ఇది జీవక్రియను పెంచుతుంది. శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది.

వ్యాయామం చేసినప్పుడు, నీరు తప్పనిసరిగా తాగాలి. వ్యాయామం చేసే సమయంలో శరీరానికి ఎక్కువ చెమట పడుతుంది. నీరు తాగితే శరీరంలో హైడ్రేషన్ లెవల్స్ మెయింటెయిన్ అవుతాయి. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి.

తినడానికి అరగంట ముందు నీరు తాగాలి. ఇది జీర్ణక్రియకు



సహాయపడుతుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఈ విధంగా మీరు మీ బరువును కూడా అదుపులో ఉంచుకోవచ్చు.

మీకు బద్ధకంగా లేదా అలసటగా అనిపించినప్పుడల్లా నీళ్ల తాగండి. కొన్నిసార్లు డీహైడ్రేషన్ కూడా అలసట బలహీనతను కలిగిస్తుంది. అలసటగా అనిపించినప్పుడు నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది.

అనారోగ్యంతో ఉన్నప్పుడు లేదా జలుబు లేదా జ్వరం వచ్చినప్పుడు కొందరు చాలా తక్కువ నీరు తాగుతారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఎక్కువ నీరు తాగాలి. ఎందుకంటే ఇది మీ శరీరంలోని సహజ విధులకు తోడ్పడుతుంది. జీర్ణక్రియకు సహకరిస్తుంది. ■

నేను ఆగస్టు 12, 1993లో కడప జిల్లాలోని ఉప్పలూరులో పుట్టాను. మా అమ్మానాన్న రాజమ్మ, పీరారెడ్డి. వీరు వ్యవసాయం చేస్తారు. సొంతూరులోనే స్కూలు చదువు, ఇంటర్ పూర్తి చేసి తిరుపతిలోని పద్మావతి యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేశాను. మాబావ రామకృష్ణారెడ్డితో 2014లో నా పెండ్లి జరిగింది. కడప జిల్లాలోని తెల్లపాడు గ్రామంలో పేదకుటుంబంలో పుట్టారాయన. నిరక్షరాస్యులైన అమ్మా నాన్నలు, పంటలు చేతికి అందని రెండు ఎకరాల పొలం ఉన్న ఆయన విద్యార్థిగా ఇంటర్‌లో కాలేజీలో టాపర్. జిల్లా స్థాయిలో రెండో ర్యాంక్ సాధించారు. ట్యూషన్లు చెబుతూ, ఇళ్ళకి రంగులు వేసే పనులు చేసుకుంటూ తన కడుపు నింపుకోవడంతో పాటు ఆకలితో మాడే అన్నార్తులకు అన్నం పెట్టే పెద్ద మనసు ఆయనది. ఇంటర్లోనే వివేకానంద స్వామి పుస్తకాలు చదివి ఆ స్ఫూర్తితో సంఘసేవ మొదలుపెట్టారు. 20 ఏండ్లకు రైల్వే గేట్ మాన్‌గా విధులు నిర్వహిస్తున్న స్నేహితులతో కలిసి సంఘ సేవలో చురుగ్గా పాల్గొనేవారు. ఆయనతో పెండ్లి తర్వాత నా ఆలోచనా విధానం, జీవితం కూడా పూర్తిగా మారిపోయింది. మాకిద్దరు మగపిల్లలు. వివేకానంద, కుషల్ కుమార్.

ఆ సంఘటనతో...

12 జనవరి 2010లో వివేకానంద ఫౌండేషన్ సేవా సంస్థను నెలకొల్పడంతో మా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతమయ్యాయి. ఆయన చేస్తున్న కార్యక్రమాలు చూసి నేనూ అందులో భాగమయ్యాను. మొక్కలు నాటడం, విజ్ఞాన దీపిక, కలాం-సలాం, సేవాంజలి కెరీర్ గైడెన్స్ వంటి పుస్తకాలు



ప్రచురించి ఆయనతో కలిసి పంచటంతో నా సేవా జీవితం ప్రారంభమయింది. నేను ఏడు నెలల గర్భవతిగా ఉన్నప్పుడు అర్ధరాత్రి ఒక అభాగ్యుని ఆరోగ్యం విషమించడంతో చనిపోయారు. ఆ బాధతో రాత్రంతా నిద్రపట్ట లేదు. అప్పటి వరకు రోడ్లపై ఉండే అనాథలను చేతనైన సహాయం చేస్తుండేవాళ్ళం. అలాంటి తరుణంలో ఒక రోజు ఒళ్ళంతా లుకలుకలాడే పురుగులతో ఉన్న దిక్కు మొక్కు లేని ఒక అనాథకు అన్నిరకాల సపర్యలు చేశాము. కానీ అతను చనిపోయాడు. ఈ సంఘటన మా జంటను మరింత బాధపెట్టింది. ఇలాంటి వారి కోసం ఇంకేదైనా చేయాలని నిర్ణయించుకున్నాం. అప్పుడే ఆశ్రమం కట్టాలనే ఆలోచన వచ్చింది.

ఆశ్రమం కోసం...

అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా రక్తం కోసం, అనాథల సేవ కోసం పరిగెత్తుతున్నా ఏదో తెలియని అసంతృప్తి మమ్మల్ని వెంటాడేది. ఆదరణ కరువైనవారికి నీడ కోసం వెంటనే ఆశ్రమం నిర్మించాలి. మేము చేస్తున్న సేవలు చూసి మాజీ ఆర్మీ ఉద్యోగి విద్యార్థన రెడ్డి ఒక ఎకరా స్థలం ఆశ్రమం కోసం దానం చేశారు. నిర్మాణ పనులు ప్రారంభించాలంటే పెద్ద మొత్తంలో డబ్బు కావాలి. అప్పటికప్పుడు దాతలు ఎవరు ముందుకొస్తారు? నిర్మాణం ఇక ఆలస్యం చేయకూడదని నా బంగారం బ్యాంకులో తాకట్టు పెట్టి పనులు మొదలు పెట్టాం. మా సంస్థ గౌరవ సలహాదారులు రాజోళి శ్రీధర్ రెడ్డి తమ బంధువుల చేత బోరు వేయించారు. శింగల్ రెడ్డి రామకృష్ణారెడ్డి, నరాల శ్రీనివాస రెడ్డి ఇలా చాలా మంది దాతలు తలో చేయి వేసి ఆశ్రమాన్ని తీర్చి దిద్దారు.

కొంత ఆశ్రమం కోసం...

అందరి సహకారంతో చివరకు 2021 జనవరి 12వ తేదీన కడప జిల్లా కాశినాయన మండలంలోని ఓబులాపురం సమీపంలో గల సగిలేరు నది ఒడ్డున వివేకానంద సేవాశ్రమం ప్రారంభించాం. అప్పటి నుండి మా ఇద్దరి జీవితాలు సేవాశ్రమానికే అంకితం. ఏ దిక్కూ లేనివారిని ఆశ్రమంలో చేర్చుకుంటాం. కొడుకులు, కూతుర్లు ఉంటే వాళ్ళకు కౌన్సిలింగ్ చేసి కుటుంబ సభ్యులతో కలిసి ఉండేలా పంపిస్తాం. ఇప్పటి వరకు మా వివేకానంద సేవాశ్రమంలో 70 మంది వరకు సేద తీరారు. మా బావ చేసేది చాలా చిన్న ఉద్యోగం. అయినా మాకు వచ్చే ఆదాయంలోనే కొంత ఆశ్రమ ఖర్చులకు కేటాయిస్తాం. మా పిల్లల భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి కదా!. కరోనా కాలంలో కూడా పదుల సంఖ్యలో మృతదేహాలకు అంత్యక్రియలు చేశాం. ఇలా నా భర్త చేస్తున్న సేవా కార్యక్రమాల్లో నా వంతుగా భాగస్వామి అవుతున్నాను. సమాజానికి చేతైన సాయం, అభాగ్యులకు చేయూత ఇవ్వడం నా బాధ్యతగా భావిస్తున్నాను. సేవ చేస్తూ తృప్తి పొందుతున్నాను.

- అచ్యుతుని రాజ్యశ్రీ

తోచిన సాయం చేయండి

మాట్లాడడానికి నలుగురు మనుషులు, తినడానికి కొంత ఆహారం, కూర్చోడానికి కొన్ని చెట్లు.. చెట్ల కింద అరుగులు, అనారోగ్యానికి మందులు, ఉండడానికి గదులు.. గదిలో మంచాలు. అప్పుడప్పుడు పలకరించడానికి కొత్త మనుషులు. ఇవి ఉంటే చాలు. దాతలు అండగా నిలవడం వల్ల ప్రస్తుతం అవ్వా తాతలకు పైవన్నీ సమకూరాయి. కానీ ఈమధ్య ఎక్కువగా వచ్చే రిక్వెస్ట్ ఏంటంటే.. 'రోడ్డు పక్కనో, గుడి బయటనో, తెలిసిన వారి ఇంట్లోనో పూర్తిగా మంచానికి పరిమితమైన వారు ఉన్నారు. వారి నుంచి వచ్చే దుర్వాసన భరించలేకున్నాం లేదా వారి బాధ చూడలేకున్నాం. వారిని చేర్చుకోండి' అని



అడుగుతున్నారు. వారిని తెచ్చి ఆరోగ్యంగా ఉన్న వారిమధ్య ఉంచితే వీరు కూడా ఇబ్బంది పడతారు. దానికంటే వారి పరిస్థితి చూసి మాకు కూడా ఇలాంటి పరిస్థితి వస్తుందేమో అని ఆందోళన చెందుతారు. అందువల్ల వారిని ఆశ్రమంలో చేర్చుకోలేక పోతున్నాం. అలాగని వదిలేయడానికి మనసు ఒప్పుకోలేకపోతోంది. అందుకే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆశ్రమ ప్రహరీకి ఆనుకొని ఉన్న మనకే చెందిన ఖాళీ స్థలంలో దాదాపు పదిమందికి సరిపడా ఒక షెడ్, బాత్రూమ్ నిర్మించాలని సంకల్పించుకున్నాం. అలాంటి వారిని చేర్చుకొని మూడు పూటలా భోజనం అందించి కనీసం రోజుకొక సారైనా వారితో ప్రేమగా మాట్లాడి వారి చివరి రోజులు హాయిగా గడచిపోయేలా ప్రణాళిక చేస్తున్నాం. కనుక మీకు తోచిన సహాయం చేయాలనుకునేవారు 8897292237 నెంబర్‌కు గూగుల్ పే/ ఫోన్‌పే చేయగలరు.

- రామతులసి

అడవి బతుకుల్లో వెలుగులేవీ..?

(మొదటిపేజీ తరువాయి)

పాటు వారికి జీవనోపాధి కోసం వివిధ రకాల రుణాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశం. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వాలు ప్రతి ఏటా ఐటీడీఏకు ప్రత్యేక నిధులు కేటాయిస్తుంటాయి. ఏటా రూ.కోట్లాది నిధులు విడుదల చేసినా గిరిజనుల బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఇప్పటికీ అనేక ఆదివాసీ గిరిజన గ్రామాల్లో కనీస వసతులు కనిపించడం లేదు. కొన్ని గ్రామాలకు అటవీ అనుమతులు అడ్డంకిగా మారడంతో రోడ్లు వేయలేకపోగా.. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక గ్రామాలకు రోడ్లు, వాగులపై వంతెనల లేకుండా పోయాయి. అత్యవసరంలో అంబులెన్సులు కూడా వెళ్లలేని పరిస్థితి ఉండటంతో మార్గమధ్యలోనే గర్భిణీలు ప్రసవం అవుతున్న సందర్భాలున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే ఆయా గ్రామాల గర్భిణులను ముందస్తుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాల్సిన పరిస్థితి.

నీటి సరఫరాలోనూ అంతరాయం

అనేక గిరిజన గ్రామాల్లో ఎండకాలం నీటి కటకట ఏర్పడుతుంది. మిషన్ భగీరథ వచ్చినా.. నీటి సరఫరాలో అంతరాయం కారణంగా వాగులు, చెలిమెల నీటినే తాగాల్సి వస్తోంది. వర్షాకాలంలో శుద్ధనీరు లభించని పరిస్థితి. బావులు, చేతిపంపుల నీటిని తాగుతుండటంతో ఏజెన్సీ ప్రాంతం విష జ్వరాలతో విలవిల్లాడుతుంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికీ సుమారు 50కి పైగా గ్రామాలకు విద్యుత్ సదుపాయం లేదు. త్రీఫేజ్ విద్యుత్తు కోసం గిరిజనులు పడరాని పాట్లు పడుతున్నారు. వీటితో పాటు పోడు భూముల సమస్య వారిని తీవ్రంగా వేధిస్తోంది. గతంలో గిరిజనుల జీవనోపాధి కోసం వ్యవసాయానికి ఎడ్ల జతలు, మేకలు, గొర్రెలు, ఆయిల్ ఇంజన్లు, స్ప్రింకర్లు అందించే వారు. కానీ పదేండ్ల నుంచి ఇలాంటి పథకాలన్నీ ఆగిపోయాయి. ట్రైకార్ రుణాలు అందిస్తున్నా.. కొందరికి మాత్రమే పరిమితమవుతున్నాయి. గిరివికాసం కింద పంట పొలాల్లో బోర్లు వేస్తున్నా.. త్రిఫేజ్ విద్యుత్ సరఫరా కోసం నానా తిప్పలు పడాల్సి వస్తోంది.

చట్టాల అమల్లోనూ అలసత్వం..!

ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో 1-70చట్టంతో పాటు పీసా వంటి చట్టాలు కూడా సక్రమంగా అమలు కావడం లేదని ఆదివాసీ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం ప్రకారం ఆదివాసీ గ్రామాల్లో ఏ పని తలపెట్టాలన్నా గ్రామ సభ తీర్మానం తప్పనిసరి. కానీ చాలా చోట్ల ఇలాంటి నిబంధనలను పక్కనపెట్టి ఇష్టారీతిన పనులు చేపడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



ప్రభుత్వాలు అందించే ప్రత్యేక అభివృద్ధి నిధుల(ఎస్‌డీఎఫ్) కేటాయింపులో ఏజెన్సీలో కాకుండా మైదాన ప్రాంతాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలున్నాయి. జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన కుమురంభీం పోరాటం స్ఫూర్తిగా కల్పించిన హక్కులు కూడా దక్కడం లేదు. పైగా.. టైగర్‌జోన్, ఓపెన్‌కాస్టుల పేరిట గిరిజనులను అడవి నుంచి వెళ్లగొడుతున్నారని ఆదివాసీల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. హక్కులు, మెరుగైన జీవనం కోసం ఇప్పటికీ ప్రతినిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉందని పలువురు ఆదివాసీ సంఘాల నేతలు చెబుతున్నారు.

అధికారికంగా నిర్వహించాలి
పూసం సచిన్, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించినా.. మన ప్రభుత్వం ఇంకా గుర్తించడం లేదు. ఇప్పటికైనా ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి. గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో కృషి చేయాలి. గిరిజనుల భాష అంతరించిపోయే ప్రమాదం ఉన్నందున పరిరక్షణపై చర్యలు చేపట్టాలి. గిరిజనులను అడవి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు మానుకోవాలి. అటవీపై హక్కులు కల్పించాలి. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.

ఆదివాసీ గిరిజనులకు సీఎం శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. మూలవాసులుగా, అమ్మలాంటి అడవికి తోడుండే భూమిపుత్రులుగా, కల్మశంలేని అనుబంధాలకు ప్రతీకలుగా ఆదివాసీలు నిలుస్తారనీ, అలాంటి గిరిజనుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. బడ్జెట్‌లో రూ.17,056 కోట్ల కేటాయింపుతో గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. గతంలో పేరుకు పంచాయితీలుగా మారిన తాండాలను పాలకులు చిన్న చూపు చూశారని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ ప్రభుత్వం గిరిజన గూడేల్లో రోడ్లు, విద్యుత్, వైద్యం, విద్య వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం సంకల్పించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పెట్టుబడిదారులతో మాట్లాడుతున్న సందర్భంలో వారు నాణ్యమైన విద్యుత్తు, శాంతి భద్రతలు, మంచినీటి వసతికి సంబంధించిన వివరాలను అడుగుతున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడితే సంస్థలకు ఇబ్బందులు ఉండవనేలా వారికి నమ్మకం కలిగించే బాధ్యత సిబ్బందిపై ఉందని గుర్తుచేశారు. నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందిస్తే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు జీడీపీ పెరుగుతోందని తెలిపారు. ఉద్యోగాలు రావాలనీ, జీవన స్థితిగతులు మారాలనీ, ప్రపంచంతో పోటీ పడాలని తెచ్చుకున్న రాష్ట్రం తెలంగాణ అన్న విషయాన్ని విద్యుత్ సిబ్బంది గమనంలో పెట్టుకోవాలని కోరారు. ఆ మేరకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు ఒరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 1912కు కాల్ చేయాలని నగర ప్రజలకు సూచించారు. ఈ హెల్ప్‌లైన్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలని సిబ్బందికి సూచించారు.

కాంగ్రెస్‌పై నెట్టే ప్రయత్నం

సుంకిశాల రిటైనింగ్ వాల్ ఘటన పాపం కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల్లోని లోపాలను కాంగ్రెస్‌పైకి నెట్టడం సరికాదన్నారు. కాళేశ్వరంతో పాటు సుంకిశాల కూలిన పాపం బీఆర్ఎస్‌దే అని దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌లో నిర్మించిన సుంకిశాల ప్రాజెక్టును 2021 జులై 11న గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. 2023 జులైలో టన్నెల్ సైడ్ వాల్ పూర్తి చేశారని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరంలోని మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలో నాసిరకం పనులు చేశారని భావించినట్టు తెలిపారు. సుంకిశాల ఘటన తో గోదావరినే కాదు కృష్ణ నదిని కూడా వదిలిపెట్టలేదని తేటతెల్లమైందని ఆరోపించారు. ఓ పత్రిక, టీవీ చానెల్ చేతిలో ఉన్నదని తప్పుడు కథనాలు రాసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే వారికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సుంకిశాల ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించామనీ, దీనిపై విచారణ జరిపి దోషులను తేలుస్తామని తెలిపారు.

నిబద్ధత గల పత్రిక

(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణపై బాధ్యత మరింత పెరిగింది. నిజానికి ఇలాంటి పత్రిక అవసరం ఇప్పటి సమాజానికి ఎంతో ఉంది. అదే సమయంలో ప్రజల సమస్యలను పాలకుల దగ్గరకు, పాలకుల వైఫల్యాలను అంతే ఎఫెక్టివ్‌గా జనాల దగ్గరకు తీసుకెళ్లాల్సిన అవసరమూ ఉంది. ఈ విషయంలో నవతెలంగాణ పత్రిక మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజా పత్రికగా తొమ్మిది ఏండ్లు విజయవంతంగా పూర్తి చేసుకుని, పదో వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి నా అభినందనలు.

హైదరాబాద్‌లో చార్లెస్ స్క్వాబ్

(మొదటిపేజీ తరువాయి)

ఏడాది(2025)లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం

8) వరల్డ్ బ్యాంక్‌తో...తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం, సహకారం



9) వివింట్ ఫార్మాతో... రూ.400 కోట్ల పెట్టుబడి, దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు

10. చార్లెస్ స్క్వాబ్‌తో...హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్, ఇది భారతదేశంలో మొదటిది.

బదిలీలు, పదోన్నతుల అప్పీళ్లను సత్వరమే పరిష్కరించాలి

అక్రమాలకు పాల్పడిన డీఈవోలపై చర్యలు తీసుకోవాలి : టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసి 40 రోజులు గడుస్తున్నా అప్పీళ్లను ఇప్పటి వరకు పరిష్కరించకపోవడాన్ని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిరసించింది. ఆ అప్పీళ్లను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెబ్‌కౌన్సెలింగ్ పద్ధతిలో ప్రక్రియ పారదర్శకంగా జరిగినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలు, అధికారుల తప్పిదాలు, సమయాభావం, అవగాహనా లోపం వల్ల ఉపాధ్యాయులు నష్టపోయారని తెలిపారు. విద్యాశాఖ వారికి వారం రోజులు అప్పీళ్లకు గడువు ఇచ్చిందని పేర్కొన్నారు. కొందరు ఉపాధ్యాయులు తమకు నష్టం జరిగిందంటూ అప్పీల్ చేసుకున్నారని వివరించారు. 40 రోజులు గడిచినా అవి పరిష్కారం కాకపోవడంతో ఆ ఉపాధ్యాయులు నిత్యం పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. పాత స్టేషన్లో రిలీవై కొత్త స్టేషన్లో చేరకుండా కొందరు, రిలీవ్ కాకుండా కొందరు, కొత్త స్టేషన్లో జాయిన్ అయి మరికొందరు తమ అప్పీళ్ల పరిష్కారం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని తెలిపారు. వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలకు పాల్పడిన ఆదిలాబాద్, మహబూబాబాద్ డీఈవోలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ డీఈవో ప్రణీత ఉపాధ్యాయురాలి భర్తపై కోపంతో ఆ ఉపాధ్యాయురాలికి బదిలీల్లో పాయింట్లు తగ్గించి కావాల్సిన పాఠశాల రాకుండా చేశారని తెలిపారు. మహబూబాబాద్‌లో ఎస్సీ మహిళా రోస్టర్ పాయింట్లలో పురుషులకు పదోన్నతి ఇచ్చి అన్యాయం చేశారని పేర్కొన్నారు. విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం జోక్యంతో సరిచేసినప్పటికీ రావాల్సిన పాఠశాలలు వారికి దక్కలేదని తెలిపారు. సర్వీసు నష్టపోయారని పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఒక ఉపాధ్యాయుడిని కార్యాలయంలో క్లరికల్ వర్క్ కోసం డిప్యూటేషన్ వేసుకుని అతని ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. డీఈవో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపాధ్యాయులు పెద్దయెత్తున ఆందోళన చేస్తున్నారని వివరించారు. వారిపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

ప్రజా రవాణా పెంచాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

"ప్రజా రవాణా పెరిగితేనే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలకు కీలకమైన పరిష్కారం లభిస్తుంది.. రోడ్ల వెడల్పు, ఫ్లైఓవర్లు ఎన్ని నిర్మించినా ప్రజా రవాణా పెరగడమే ముఖ్యం.." అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు అన్నారు. హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్‌భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో వారు ప్రసంగించారు. మహాలక్ష్మి స్కీం ప్రకటించిన తర్వాత ఎక్కువ మంది మహిళలు సొంత వాహనాలను వదిలేసి బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని, ఇది స్వాగతించాల్సిన పరిణామమని అన్నారు. అయితే, పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు పెంచడం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. నగరంలో ఆర్టీసీ బస్సుల సంఖ్యను రెట్టింపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన బస్సులను కొనుగోలు చేయాలని, అందుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా రవాణాకు ప్రాధాన్యతని వ్వాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే మెట్రో రైలు బోగీలను మూడు నుంచి ఆరుకు పెంచాలని, ఆ మేరకు మెట్రో అధికారులకు ప్రభుత్వం సూచన చేయాలని అన్నారు. ఎంఎంటీఎస్ లోకల్ రైళ్లను పెంచడంతోపాటు సమయపాలన పాటించేటట్టు చూడటం ద్వారా ప్రజారవాణాను పెంచవచ్చన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస రావు, ఎం.మహేందర్, ఎం.దశరథ్, కె.నాగలక్ష్మి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కమిటీ సభ్యులు, వివిధ జోన్‌ల కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నాయకత్వంలో నగర కమిటీ ప్రతినిధుల బృందం ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ని కలిసి నగర వ్యాప్తంగా ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన మెమోరాండం సమర్పించారు. సిటీ బస్సులు పెరగాల్సిన అవసరం ఉందని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని వీసీ సజ్జనార్ చెప్పారు.

రైతుల ఆందోళనతో రైల్వే లైన్ సర్వే వద్దు

నవతెలంగాణ-బాల్కొండ

రైల్వే లైన్ సర్వేకు నిరసనగా బాల్కొండ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రైతులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ఉమ్మడి బాల్కొండ మండలంలో పలు వ్యవసాయ భూముల్లో అధికారులు సర్వే నిర్వహించడంతో రైల్వేలైన్ సర్వేను వ్యతిరేకిస్తున్నట్టు రైతులు పేర్కొన్నారు.

రైల్వేలైన్ ద్వారా తమ విలువైన వ్యవసాయ భూములు కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రాస్తారోకోతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న బాల్కొండ ఎస్ఐ మొహమ్మద్ యాసీర్ అరఫత్ రైతులతో మాట్లాడటంతో రైతులు ధర్నాను విరమింపచేశారు.

నవచిత్రం



ఆకాష్ జగన్నాథ్, ఎం.ఎస్.వి.సాగర్

కాలం రాసిన కథలు రిలీజ్‌కి రెడీ

ఎం.ఎస్.వి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'కాలం రాసిన కథలు'. ఈ చిత్ర ట్రైలర్‌ని పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ జగన్నాథ్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈనెల 29న థియేటర్లలో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. ట్రైలర్ అద్భుతంగా ఉంది. ట్రైలర్‌లో ఐదు కథల మధ్య ఉన్న లవ్ కంటెంట్, డైలాగ్స్ చాలా ఇంట్రెస్టింగా ఉన్నాయి. ఈ సినిమా యూత్‌ని అట్రాక్ట్ చేస్తుంది' అని అన్నారు.

'ఈ చిత్రం పూర్తి గ్రామీణ నేపథ్యంలో సాగే యూత్‌ఫుల్ లవ్, ఫ్యామిలీ ఎంటర్టైనర్ డ్రామా. నేచర్‌కి చాలా దగ్గరగా ఉంటుంది. సినిమా ఫైనల్ అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. ఐదు జంటల మధ్య జరిగే అద్భుతమైన సంఘర్షణ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది' అని దర్శక, నిర్మాత ఎంఎస్‌వి సాగర్ చెప్పారు.

ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది



నిహారిక కొణిదెల

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్. పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'.


యదు వంశీ దర్శకుడు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని నేడు (శుక్రవారం) వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు.

ఈ సందర్భంగా గురువారం నిర్మాత నిహారిక కొణిదెల మీడియాతో మాట్లాడుతూ, 'వంశీ మ్యూజిక్‌తో పాటు ఈ కథను నాకు వినిపించారు. అనుదీప్ అప్పటికే మ్యూజిక్ చేసేశారు. నెరేషన్ అద్భుతంగా ఇచ్చాడు. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర చుట్టూ ఈ కథను రాసుకున్నాడు. మూడు తరాలను చూపించేలా ఈ కథ ఉంటుంది. వంశీ పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్‌లు కూడా ఇందులో ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌కి వంశీ అభిమాని. 2019 ఎన్నికల ప్రచార టైంలో జరిగిన విషయాలను కూడా ఇందులో తన స్టైల్లో, కాస్త సెటైరికల్‌గా చూపించారు. సినిమాను చూసే ప్రతీ ఆడియెన్ ఏదో ఒక క్యారెక్టర్‌తో ట్రావెల్ చేస్తారు. ఈ సినిమా ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది. మా అన్నా, వదినలు సినిమాను చూశారు. వాళ్లకి సినిమా చాలా నచ్చింది. ఈ మూవీ చూసి నన్ను అభినందించారు. సెన్సార్ వాళ్లకి కూడా సినిమా బాగా నచ్చింది. అలాగే ప్రేక్షకులకూ బాగా నచ్చుతుంది' అని తెలిపారు.



ఈ తరం ప్రేమికుల కథ..

"దేవరకొండలో విజయ్ ప్రేమకథ', "ఫోకస్" వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు యువ హీరో విజయ్ శంకర్. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 'పాగల్ వర్సెస్ కాదల్'. శివత్రి ఫిలింస్ బ్యానర్ పై పద్మాన మన్మథరావు నిర్మించారు. రాజేశ్ ముదునూరి దర్శకుడు. రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా నేడు (శుక్రవారం) గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.



విజయ్ శంకర్

ఈ నేపథ్యంలో హీరో విజయ్ శంకర్ మీడియాతో మాట్లాడుతూ, 'డైరెక్టర్ రాజేశ్ ముదునూరి ఈ కథ చెప్పినప్పుడు యూనిక్‌గా ఉందనిపించింది. ఈ సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్ చేశాను. సాఫ్ట్ వేర్ ఎంప్లాయ్. చాలా ఇన్నోసెంట్ పర్సన్. అయితే ఓ గయ్యాళి అమ్మయిని లవ్ చేస్తాడు. ఇలాంటి భిన్న వ్యక్తిత్వాలు ఉన్న ప్రేమికుల మధ్య రిలేషన్ ఎలా ముందుకు సాగింది అనేది కథ. ఈ తరం ప్రేమికులంతా ఈ కథకు కనెక్ట్ అవుతారు. ఈ సినిమాలో బ్రహ్మాజీ, షకలక శంకర్ క్యారెక్టర్స్ కీలకంగా ఉంటాయి. కథను వాళ్లిద్దరు నెరేట్ చేస్తుంటారు. నా పెయిర్‌గా నటించిన విషికకు అందరి ప్రశంసలు దక్కుతాయి.



హాకీలో అదరహో...!

ఆటలు

- వరుసగా రెండో ఒలింపిక్స్‌లోనూ కాంస్యం
- ఉత్కంఠపోరులో స్పెయిన్‌పై 2-1గోల్స్‌తో భారత్ గెలుపు
- గోల్‌కీపర్ శ్రీజేశ్ గుడ్‌బై



పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు అదరగొట్టింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించి 40ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన హాకీజట్టు.. పారిస్ ఒలింపిక్స్‌లోనూ మరోసారి కాంస్య పతకాన్ని ముద్దాడింది. దీంతో 52ఏళ్ల తర్వాత వరుసగా రెండు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించింది. అంతకుముందు 1928 నుంచి 1972వరకు ఒలింపిక్స్‌లో భారత్ వరుసగా పతకాలను సాధించగా.. 1976 ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకం దక్కలేదు. ఆ తర్వాత 1980 మాస్కో ఒలింపిక్స్‌లో మరోసారి బంగారు పతకాన్ని ముద్దాడిన భారత్.. ఆ తర్వాత 40ఏళ్లకు టోక్యో ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించింది. గత ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత్.. తాజాగా పారిస్ ఒలింపిక్స్‌లోనూ కాంస్య పతకంతో సత్తాచాటింది. దీంతో ఈ ఒలింపిక్స్‌లో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య నాలుగు పెరిగింది.

హోరాహోరీ పోరులో భారత్‌దే పైచేయి...

కాంస్య పతకం కోసం భారత్-స్పెయిన్ జట్ల మధ్య జరిగిన పోటీ హోరాహోరీగా సాగింది. ఈ మ్యాచ్‌లో భారత్ 2-1 గోల్స్ తేడాతో స్పెయిన్‌ను చిత్తుచేసింది. సూపర్ ఫామ్‌లో ఉన్న భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ రెండు గోల్స్‌తో విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ 18వ నిమిషంలో మార్క్ మిరాలెస్ చేసిన గోల్‌తో స్పెయిన్ బోణీ కొట్టింది. అయితే, హర్మన్ ప్రీత్ 30, 33వ నిమిషాల్లో రెండు గోల్స్ చేసి భారత్‌ను 2-1తో ఆధిక్యంలో నిలిపాడు. చివరి రెండు క్వార్టర్స్‌లో ఇరుజట్లు ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి. మొత్తమ్మీద భారత్ తన స్థాయికి తగ్గట్టుగా ఆడి పారిస్ ఒలింపిక్స్‌లో మూడో స్థానంలో నిలవడం ద్వారా కాంస్యం కైవసం చేసుకుంది. కాగా, భారత హాకీ జట్టు గోల్ కీపర్ శ్రీజేశ్‌కు ఇదే చివరి మ్యాచ్.

శ్రీజేశ్ తన అంతర్జాతీయ కెరీర్‌కు ఈ మ్యాచ్‌తో రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా హాకీలో సాధించిన కాంస్యంతో భారత్ పారిస్ ఒలింపిక్స్‌లో సాధించిన పతకాలు సంఖ్య నాలుగుకి పెరిగింది. ఈ నాలుగు పతకాలు కాంస్యాలే. అంతకుముందు, మూడు పతకాలు షూటింగ్‌లో వచ్చాయి. 10మీ. మహిళల వ్యక్తిగత ఎయిర్ పిస్టల్‌లో మను భాకర్, 10మీ. ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో మనుభాకర్, సరబ్ జోత్ సింగ్, పురుషుల 50మీ. రైఫిల్ 3 పొజిషన్ ఈవెంట్‌లో స్వప్నిల్ కుశాలే కాంస్య పతకాలు సాధించారు.

ఒలింపిక్స్‌లో హాకీజట్టుకు దక్కిన పతకాలు..

1928(ఆమ్‌స్టర్‌డామ్)	: స్వర్ణం
1932(లాస్‌ఏంజెల్స్)	: స్వర్ణం
1936(బెర్లిన్)	: స్వర్ణం
1948(లండన్)	: స్వర్ణం
1952(హెల్సినికి)	: స్వర్ణం
1956(మెల్‌బోర్న్)	: స్వర్ణం
1960(రోమ్)	: రజతం
1964(టోక్యో)	: స్వర్ణం
1968(మెక్సికో)	: కాంస్యం
1972(మ్యూనిచ్)	: కాంస్యం
1980(మాస్కో)	: స్వర్ణం
2020(టోక్యో)	: కాంస్యం
2024(పారిస్)	: కాంస్యం

సెమీస్‌లో ఓడిన రెజ్లర్ అమన్



పారిస్ : ఒలింపిక్స్ రెజ్లింగ్ విభాగంలో పతకంపై ఆశలు రేపిన అమన్ సెహ్రావత్ సెమీస్‌లో ఓటమిపాలయ్యాడు. గురువారం జరిగిన పురుషుల రెజ్లింగ్ 57కిలోల విభాగం సెమీఫైనల్లో అమన్ 0-10పాయింట్ల తేడాతో జపాన్‌కు చెందిన హిగుచి చేతిలో ఓటమిపాలయ్యాడు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలో అమన్ క్వార్టర్స్‌లో చూపిన ప్రదర్శనను కనబర్చలేకపోయాడు. దీంతో నేడు జరిగే కాంస్య పతక పోటీలో క్రజ్(ప్యుటోరియా)తో తలపడనున్నాడు. అంతకుముందు అద్భుత ప్రదర్శనతో అమన్ సహ్రావత్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు.క్వార్టర్‌ఫైనల్లో అమన్ 12-0 తేడాతో అబాకరోవ్(అల్బేనియా)పై విజయం సాధించాడు. తొలి రౌండ్‌లో మూడు పాయింట్లు సాధించిన అమన్.. రెండో రౌండ్‌లో జోరు పెంచాడు. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. అబాకరోవ్‌ను ఐదుసార్లు కిందపడేసి 10 పాయింట్లు సాధించి తిరుగులేని ఆధిక్యంలో నిలిచాడు. చివర్లో మరో పాయింట్ సాధించి అద్భుతమైన విజయంతో సెమీస్‌కు దూసుకెళ్లాడు. సెమీస్‌లో హిగుచి (జపాన్)తో తలపడనున్నాడు. ఆ మ్యాచ్‌లో గెలిస్తే అమన్‌కు పతకం ఖాయమైనట్లే. అంతకుముందు అమన్ ప్రిక్వార్టర్స్‌లో 10-0 తేడాతో వాద్లిమిర్(నార్త్ మెసడోనియా)పై, తొలి రౌండ్‌లో వాద్లిమిర్‌ను ఓడించి సెమీస్‌కు చేరాడు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

- పబ్బు, గబ్బు కల్చర్‌లో పడితే అంధకారమే..
- సమాజ హితం కోసం నిలబడదాం : తెలంగాణ బాలోత్సవ కార్యక్రమంలో మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దబడుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ప్రభుత్వ బడిపిల్లలు-ప్రతిభగల పిడుగులు..ప్రతిభా పురస్కారాలు-2024' కార్యక్రమాన్ని తెలంగాణ బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్రరావు, బాలోత్సవ కార్యదర్శి ఎస్ సోమయ్య, బండారు శోభారాణి, డీఈఓ రోహిణి మాట్లాడారు. ముందుగా డ్రగ్స్ నివారణకు కట్టుబడి ఉంటామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మఒడి తొలి ఒడి అయితే.. మలి ఒడి బడి అని చెప్పారు. మన భవిష్యత్‌కు బాట వేసేది అక్షరమేనని తెలిపారు. ఆ అక్షరాలను నేర్పే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి ఇక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరి వరకూ ప్రభుత్వ బడిలో విద్యనేర్చిన వారమేనని గుర్తు చేశారు. సర్కార్ బడిలో చదువుతున్నామంటే.. నామోషీగా ఫీలయ్యే దౌర్భాగ్య పరిస్థితి ఇప్పుడు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలే ప్రతిభగల పిడుగులను తయారు చేస్తుందని గర్వంగా చెప్పారు. సమస్యలతో కొన్ని పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నాయనీ వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాలల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. నగరంలో డ్రగ్స్ కల్చర్ విస్తరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థులు వీటికి బానిసలు కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఉన్నత కుటుంబాల పిల్లలు కొందరు పబ్, డ్రగ్ కల్చర్‌ను ఫ్యాషన్‌గా చూస్తున్నారనీ, ఇది సమాజ పురోగమనానికి నష్టమని హెచ్చరించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పనిచేయాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు కూడా సమాజ హితంకోసం పనిచేయాలని సూచించారు. సుద్దాల, ఆకేళ్ల మాట్లాడుతూ సర్కారు బడిపోరగాళు ...వట్టి పోరగాళ్లు కాదు...పోరుగాళ్లు కావాలని ఆకాంక్షించారు. సెల్‌ఫోన్లను సమాజ పురోగమ నానికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ నాయకులు మమత, రూప, నవీన్, బుచ్చిరెడ్డి, కాంచన, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టికి ఎస్టీయూటీఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ)లను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం పర్వత్‌రెడ్డి, జి సదానందంగౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. పెరిగిన ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం నిర్ణీత గడువులోగా కరువు భత్యం మంజూరు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో కూడా వేతన జీవులకు దామాషా పద్ధతిన కరువు భత్యం వెంటవెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. 2022, జులై నుంచి రావాల్సిన నాలుగు విడతల 14.56 శాతం డీఏను మంజూరు చేయాల్సి ఉందని వివరించారు. ఇప్పటికీ ఉత్తర్వులు విడుదల చేయకపోవడం శోచనీయమని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన, ఇతర సప్లమెంటరీ బిల్లులు ఈ-కుబేర్‌లో చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగుల జీతం నుంచి మినహాయించిన జీపీఎఫ్ నుంచి అడ్వాన్సులు, పాక్షిక చెల్లింపుల బిల్లులు సైతం నెలల తరబడి ఈ-కుబేర్‌లో పెండింగ్ పెట్టడం వల్ల ఉపాధ్యాయులకు సకాలంలో డబ్బులు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ అంశాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలనీ, ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లుల మంజూరుకు సత్వరం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే రాష్ట్రంలో కూడా కరువు భత్యం ప్రకటించేలా శాశ్వత విధాన నిర్ణయాన్ని తీసుకోవాలని సూచించారు. మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలవాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఎల్ఐసీ ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ1లో రూ.10,461 కోట్ల లాభాలు
- మొత్తం ఆదాయం రూ.2.1 లక్షల కోట్లు



ముంబయి : దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసీ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 10 శాతం వృద్ధితో రూ.10,461 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.9,544 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,88,749 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన క్యూ1లో రూ.2,10,910 కోట్లకు చేరిందని గురువారం ఆ సంస్థ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

గడిచిన జూన్ త్రైమాసికంలో ఎల్ఐసి తొలి ప్రీమియం వ్యాపారం రూ.7,470 కోట్లకు పెరిగింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.6,811 కోట్లుగా చోటు చేసుకుంది. ఇదే సమయంలో రూ.53,638 కోట్లుగా ఉన్న రెన్యూవల్ ప్రీమియం.. గడిచిన క్యూ1లో రూ.56,429 కోట్లకు పెరిగింది. పెట్టుబడులపై కంపెనీ నికర ఆదాయం రూ.96,183 కోట్లకు పెరిగింది. 2024 ఇదే జూన్ త్రైమాసికంలో రూ.90,309 కోట్ల ఆదాయం చోటు చేసుకుంది. గురువారం బీఎస్ఈలో ఎల్ఐసీ షేర్ విలువ 0.16 శాతం పెరిగి రూ.1,125.70 వద్ద ముగిసింది.

ఆధార్ హౌజింగ్ ఫైనాన్స్ లాభాల్లో 37 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో ఆధార్ హౌజింగ్ ఫైనాన్స్ నికర లాభాలు 36.79 శాతం పెరిగి రూ.200.14 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.146.31 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో కంపెనీ నికర అమ్మకాలు రూ.593.42 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ1లో 20.17 శాతం పెరిగి రూ.713.14 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో కొత్తగా 13 శాఖలను తెరిచినట్లు ఆ సంస్థ పేర్కొంది.

తెలుగు రాష్ట్రాల్లో 100 శాఖలకు విస్తరిస్తాం

- ఫెడరల్ బ్యాంక్ సీఈఓ వెల్లడి



హైదరాబాద్ : వచ్చే ఏడాదిన్నరలో తెలుగు రాష్ట్రాల్లో తమ శాఖలను 100కు విస్తరించాలని నిర్దేశించుకున్నామని ఫెడరల్ బ్యాంక్ ఎండీ, సీఈఓ శ్యామ్ శ్రీనివాసన్ తెలిపారు. ఫెడరల్ బ్యాంక్ హైదరాబాద్‌లో 50 ఏండ్లు పూర్తి చేసుకున్నందున గురువారం ఆ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇక్బాల్ మనోజ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దిలీప్ బితో కలిసి శ్రీనివాసన్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ప్రస్తుతం తమకు 78 శాఖలున్నాయని తెలిపారు. దేశంలో మొత్తంగా 1600పైగా శాఖలను కలిగి ఉన్నామన్నారు. గడిచిన ఐదేళ్లలో తమ వ్యాపారం రెట్టింపు అయ్యిందన్నారు. బ్యాంకింగ్, వ్యాపార విస్తరణకు తమకు విస్తృతావకాశాలు ఉన్నాయని తెలిపారు. వైజాగ్‌లోని తమ కార్యాలయాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఇక్కడ 1000 మంది ఉద్యోగులకు చేర్చనున్నామన్నారు. హైదరాబాద్‌లోనే 28 శాఖలున్నాయని.. మరో 10-12 కొత్త శాఖలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇతర విత్త సంస్థలతో పోల్చితే తమ బ్యాంక్ ఎన్‌పీఏలు అత్యల్పంగా 0.6 శాతంగా ఉన్నాయని శ్రీనివాసన్ వెల్లడించారు.

సిగాచీ ఇండస్ట్రీస్ అమ్మకాల్లో వృద్ధి

న్యూఢిల్లీ : ఫార్మా రంగంలోని స్మాల్‌క్యాప్ కంపెనీ సిగాచీ ఇండస్ట్రీస్ 2024 జూన్ 30తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 13 శాతం వృద్ధితో రూ.95.71 కోట్ల అమ్మకాలు చేసినట్లు ప్రకటించింది. 2023 ఇదే త్రైమాసికంలో రూ.84.70 కోట్ల విక్రయాలు చేసింది. ఇదే సమయంలో రూ.10.88 కోట్లుగా ఉన్న నికర లాభాలు.. గడిచిన క్యూ1లో 20.96 శాతం పెరిగి రూ.13.16 కోట్లుగా నమోదు చేసింది. ఆగస్టు 6న జరిగిన బోర్డు సమావేశంలో బిందూ విందొధన్‌ను తిరిగి ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఐఇఎల్‌కు రూ.28 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : ఎఫ్ఎంసీజీ కంపెనీ ఇంటెగ్రా ఎస్సెన్సియా లిమిటెడ్ (ఐఇఎల్)కుచెందిన అగ్రో అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్ సెగ్మెంట్‌కు రూ.28 కోట్ల ఆర్డర్ దక్కినట్టు ఆ సంస్థ తెలిపింది. తన రెగ్యులర్ కస్టమర్ సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్, సర్వేశ్వర్ ఓవర్‌సీస్ లిమిటెడ్ నుంచి కొత్త ఆర్డర్ పొందినట్టు పేర్కొంది. ఈ సంస్థ 2024 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 250 శాతం వృద్ధితో రూ.5.91 కోట్ల నికర లాభాలు ప్రకటించింది.

ఓడిన నైరాశ్యంలో పిచ్చి మాటలు

- బాల్కసుమన్‌పై సంపత్‌కుమార్ ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఓడిపోయిన నైరాశ్యంలో పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్‌కుమార్ ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారనీ, అందులో భాగంగానే వారు అమెరికాలో పర్యటిస్తున్నారని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక రేవంత్, ఆయన కుటుంబంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన అధికారిక పర్యటన కాదని స్పష్టం చేశారు. కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన సోదరుడు తిరుపతిరెడ్డి ఆ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిగా అధ్యక్షత వహించారనీ, అందులో తప్పేముందని ప్రశ్నించారు.ఇంకో సోదరుడికి అమెరికాలో స్వచ్ బయో కంపెనీ ఉందనీ, ఆ కంపెనీ పెట్టుబడులు పెడతానంటే, దానిపై ఎందుకు రాజకీయం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

ప్రజాభిప్రాయంమేరకే కొత్త ఆర్ఓఆర్ చట్టం

- కోదండరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజాభిప్రాయంమేరకే రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకరాబోతున్నదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజానుకూల నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ హయంలో భూములపై ఎన్నో తప్పులు జరిగాయనీ, కొన్ని భూములపై నిషేధాన్ని విధించిందన్నారు. భూముల విషయంలో బీఆర్ఎస్ నేతలు చేసిన తప్పులను సరిదిద్దుతున్నట్టు తెలిపారు.


నా స్థానికతకు విఘాతం కలిగించొద్దు

- ఎండీఎస్ ఆశావహుడు కునాల్ మద్నే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్థానికతను నిర్ణయించేందుకు విధించిన నిబంధనలు తెలంగాణలో తనకు ఎండీఎస్ సీటుకు అర్హత లేకుండా చేస్తున్నాయని అభ్యర్థి కునాల్ మద్నే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం పీజీ అడ్మిషన్స్ కు నిబంధనలు సవరించి న్యాయం చేయాలని కోరుతూ ట్వీట్ చేశారు. తెలంగాణకు చెందిన తాను ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఇక్కడే చదివాననీ, 2017లో బీడీఎస్ సీటు రాగా ఆంధ్రప్రదేశ్‌లోని కడప గవర్నమెంట్ డెంటల్ కాలేజీలో చదివినట్టు తెలిపారు. ప్రస్తుతం నీట్ ఎండీఎస్ రాయగా 2,963 ర్యాంకు వచ్చినట్టు తెలిపారు. తాను తెలంగాణలో శాశ్వతంగా నివసిస్తున్నవాన్ననీ, ఇక్కడే డెంటిస్ట్‌గా పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కూడా ఉందని తెలిపారు. అయినప్పటికీ ఎండీఎస్ అడ్మిషన్ల కోసం యూనివర్సిటీ పేర్కొన్న నిబంధనలతో తాను ఎండీఎస్ సీటు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. తనకు తగిన న్యాయం చేయాలని విన్నవించారు.

ఆ ఊరంతా భూ నిర్వాసితులే..



- ఇంటర్ చేంజ్ కూడలి కోసం 120 ఎకరాల సేకరణ
- త్రిబుల్ ఆర్ కు రెండు పంటలు పండే పొలాలు
- గిర్మాపూర్‌లో రూ.720 కోట్ల విలువ చేసే భూములు రోడ్డుపాలు
- ప్రాణంపోయినా భూములివ్వబోమంటూ రైతుల పట్టు
- ఎకరం ధర రూ.6 కోట్లు.. పరిహారం అరకొరే
- బలవంతపు భూసేకరణ ఆపాలి:సీపీఐ(ఎం)

> సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గిర్మాపూర్ భూముల ధరలు ఆకాశాన్నంటాయి. హైదరాబాద్-పూణె రహదారిని ఆనుకుని ఉన్న భూములు కావడంతో ఎకరం ధర రూ.6 కోట్లపై మాటే. ఊర్లోని 200 కుటుంబాలకూ ఎంతో కొంత భూముంది. రెండు పంటలు పండుతాయి. పండిస్తే సిరులే.. అమ్ముకున్నా కోట్లే.. అనే ధీమాతో ఉన్న ఆ ఊరంతా నివ్వెరపోయే వార్త వచ్చి పడింది. త్రిబుల్ ఆర్ ఇంటర్ చేంజ్ నిర్మాణం కోసం ఆ ఊరిని ఎంపిక చేశారు. మొదట్లో కొద్దిపాటి జంక్షనే అన్నారు. ఇప్పుడు ఏకంగా 120 ఎకరాల విస్తీర్ణంలో ఎక్స్‌టెండెడ్ డబుల్ డిజైన్‌ను ఎంపిక చేశారు. ఇంకేముంది ఆ ఊరంతా భూ నిర్వాసితులు కాబోతున్నారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రూ.26 వేల కోట్ల వ్యయంతో 338 కిలో మీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. ఏడాది నుంచే డిజైన్ రెడీ చేసి భూ సేకరణ పనులు చేపట్టారు. యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ఉత్తర భాగంగా 158 కిలో మీటర్ల మేర త్రిబుల్ ఆర్ నిర్మాణం చేపట్టనున్నారు. సంగారెడ్డి నుంచి షాద్‌నగర్ మీదుగా చౌటుప్పల్ వరకు దక్షణ భాగంగా 182 కిలో మీటర్ల మేర త్రిబుల్ ఆర్ నిర్మించాలని ప్రతిపాదించారు. త్రిబుల్ ఆర్‌లో రెండు ప్రాంతాల్లో భారీ ఇంటర్ చేంజ్ కూడళ్లను నిర్మించనున్నారు. ఉత్తర భాగంలో హైదరాబాద్-పూణే రహదారిని క్రాస్ చేసే సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని కొండాపూర్ మండలం గిర్మాపూర్‌లో ఎక్స్‌టెండెడ్ డబుల్ డిజైన్‌ను ఎంపిక చేసి భారీ ఇంటర్ చేంజ్‌ను నిర్మించనున్నారు.

ఊరంతా భూ నిర్వాసితులే..

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్ గ్రామంలో 200 కుటుంబాలున్నాయి. ఊరిలో కొందరికి తప్ప ఎక్కువ మందికి ఎంతో కొంత భూమి ఉంది. సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గిర్మాపూర్ మీదుగానే హైదరాబాద్-పూణే ప్రధాన రహదారి వెళ్తుంది. పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ప్రాంతం ఇది. గిర్మాపూర్ రెవెన్యూ రికార్డుల ప్రకారం 320 ఎకరాల భూములున్నాయి. ఇందులో గ్రామం, చెర్వు, కుంట, పెద్ద కట్ట, వాగులున్నాయి. కొంత మేరకు ప్రభుత్వ భూమి కూడా ఉంది. అవి పోగా 160 ఎకరాలకుపైగా సాగునీటి వనరులతో రెండు పంటలు పండే భూములున్నాయి. త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంతో పాటు ఆ ఊరిలో భారీ ఇంటర్ చేంజ్ నిర్మించడం కోసం ప్రభుత్వం 120 ఎకరాల భూమిని సేకరించేందుకు పూనుకుంది. ఇంటర్ చేంజ్ అలైన్‌మెంట్‌ను మార్చడం వల్ల రెండింతల భూ సేకరణ చేయాల్సి వస్తుంది. ఊర్లో భూములున్న కుటుంబాలన్నీ త్రిబుల్ ఆర్‌లో ఎంతో కొంత భూమిని కోల్పోతున్నారు.

వరి, చెరకు, మొక్కజొన్నతో పాటు వందల సంఖ్యలో పండ్ల తోటలకు సంబంధించిన నర్సరీలున్నాయి. పూణే హైవే కావడంతో హోటళ్లు, పెద్ద పెద్ద దాబాలు, భవనాలు సైతం ఉన్నాయి. ఇంటర్ చేంజ్ కోసం ఒకే చోట 120 ఎకరాల భూముల్ని సేకరించడంతో ఆ ఊరి జనమంతా రోడ్డున పడాల్సి వస్తుంది. ఊర్లో 80 సర్వే నెంబర్లలో పట్టా భూములున్నాయి. ఇందులోని 60 సర్వే నెంబర్ల వరకు భూములు త్రిబుల్ఆర్ ఇంటర్ చేంజ్ కోసం పోతున్నాయి. అంటే 80 శాతం భూముల్ని రోడ్డు కోసం లాక్కుంటున్నారు. పట్లోళ్ల అంజనేయుల 5 ఎకరాలు, సుమలత 6 ఎకరాలు, పార్వతమ్మ అర ఎకరం ఇలా 120 మంది రైతులు భూముల్ని కోల్పోనున్నారు.

> **భూసేకరణను అడ్డుకున్న రైతులు**
>
> గిర్మాపూర్‌లో ఇంటర్ చేంజ్, త్రిబుల్ ఆర్ కోసం భూముల్ని సేకరించేందుకు అధికారులు సర్వేకు వచ్చారు. దాంతో వందలాది మంది రైతులు సర్వే పనుల్ని అడ్డుకున్నారు. హైవేపై బైటాయించి ఆందోళన చేశారు. ఎంత పరిహారం ఇస్తారో చెప్పాలని పట్టుపట్టారు. భూమికి భూమి ఇవ్వాలని, లేదంటే అలైన్‌మెంట్ మార్చి తమకు న్యాయం చేయాలని నిలదీశారు. బలవంతపు భూసేకరణ ఆపాలని నినదించారు. అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు రైతుల్ని అక్రమంగా అరెస్టు చేసి పొద్దంతా పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు.

రూ.720 కోట్ల విలువైన భూములు లాక్కుంటే బతికేదెట్ల..?

గిర్మాపూర్ ఊరి జనం కంటిమీద కునుకులేకుండా గడుపుతున్నారు. ఎందుకంటే ఊర్లోని భూములున్నోళ్లందరివీ ఎంతో కొంత త్రిబుల్ఆర్ కోసం సేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్-పూణే జాతీయ రహదారి ఉండటం, జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండటం, పెద్ద పెద్ద కంపెనీలు పడటం, రెండు పంటలు పండే భూములు కావడంతో అక్కడి భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. గిర్మాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో ఎకరం ధర రూ.6 కోట్లకుపైనే పలుకుతుంది. పెద్దపెద్ద వెంచర్లు, హోటళ్లు, దాబాలు, కంపెనీల కోసం ఎగబడి కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉంది. అయినా రైతులు భూముల్ని అమ్ముకోకుండా నమ్ముకుని తుకుతున్నారు. త్రిబుల్ ఆర్ కోసం 120 ఎకరాల వరకు సేకరిస్తున్నారు. అంటే ఎకరం రూ.6 కోట్ల చొప్పున అమ్ముతున్నందున రూ.720 కోట్ల మేరకు విలువ చేస్తాయి. అంతటి విలువైన భూముల్ని అప్పనంగా సేకరిస్తామంటే మేమెట్ల బతకాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రాణంపోయినా భూములివ్వబోమంటూ పట్టుపడుతున్నారు.

పరిహారం చెప్పకుండానే సర్వేకు ఆదేశం

గిర్మాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో త్రిబుల్ ఆర్ కోసం భూముల్ని సేకరించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఎంత పరిహారం ఇస్తామనేది చెప్పకుండానే ఏకంగా సర్వేకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు త్రిబుల్ ఆర్ భూసేకరణ కోసం సర్వే పనులు ప్రారంభించారు. రెండు రోజుల క్రితం పెద్దాపూర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. అక్కడికి వచ్చిన రైతులు తమ భూముల్ని ఇవ్వబోమంటూ డిమాండ్ చేశారు. త్రిబుల్ఆర్‌ను హైదరాబాద్-నాందేడ్ హైవే నుంచి కందిలో నిర్మించిన జంక్షన్ వైపు అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరారు. అలా చేయడం వల్ల నిర్మాణ వ్యయంతో పాటు భూ సేకరణ భారీగా తగ్గుతుందని సూచించారు. లేదంటే ఎంత భూమి తీసుకుంటే అంత భూమిని ఇవ్వాలని కోరారు. గిర్మాపూర్ పక్కనే వందల ఎకరాల ప్రభుత్వ భూములున్నందున అందులోంచి నిర్వాసితులైన రైతులకు భూముల్ని కేటాయించాలని కోరారు. రైతుల అభిప్రాయాల్ని పక్కన పెట్టి అధికారులు వెళ్లిపోయారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ విలువపై మూడింతలు పరిహారం ఇస్తారని చెబుతున్నారు.

> **బలవంతపు భూ సేకరణ ఆపాలి**
>
> గిర్మాపూర్ రైతుల భూముల్ని బలవంతంగా లాక్కునే పనుల్ని ఆపాలి. అక్కడి భూములకు రిజిస్ట్రేషన్ వాల్యూ రూ.6 లక్షలు మాత్రమే ఉంది. కానీ..! మార్కెట్ ధర ఎకరం రూ.6 కోట్లుంది. ఎకరాకు రూ.18 లక్షలే ఇస్తే భూమిని నష్టపోయిన రైతులకు 50 గజాల స్థలం కూడా రాదు. భూమికి భూమి ఇవ్వాలి. ఇంటికో ఉద్యోగం, 600 గజాల కమర్షియల్ ప్లాట్ ఇవ్వాలి. లేని పక్షంలో రైతుల పోరాటం మరింత ఉధృతం చేస్తాం.
>
> -జయరాజ్, సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి

సినీ హీరో రాజ్ తరుణ్‌కు బెయిల్

నవతెలంగాణ-హైదరాబాద్

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో సినీ హీరో రాజ్‌తరుణ్‌కు హైకోర్టులో గురువారం ఊరట లభించింది. లావణ్య ఫిర్యాదుపై నమోదైన కేసులో ఆయన ముందస్తు బెయిల్ ఇచ్చింది. రూ.20 వేల సొంత బాండ్‌తో పాటు ఇద్దరి పూచికత్తు సమర్పించాలని షరతు విధించింది. ఈ కేసులో లావణ్య తనను రాజ్‌తరుణ్ మోసం చేశాడని పేర్కొన్నారు. మరోపక్క ముందస్తు బెయిల్ ఇవ్వాలని రాజ్‌తరుణ్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ శ్రీదేవి గురువారం విచారించారు. తనను 2014లో వివాహం చేసుకున్న రాజ్‌తరుణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదని లావణ్య ఫిర్యాదులో పేర్కొన్నారనీ, అయితే గత ఏడాది మరో వ్యక్తి పెళ్లి చేసుకుంటానని మోసం చేసినట్టుగా ఏపీలో ఆమె ఫిర్యాదు చేశారని తరుణ్ లాయర్ చెప్పారు. వాదనల తర్వాత న్యాయమూర్తి ముందస్తు బెయిల్ ఇచ్చారు.

చట్ట ప్రకారమే భూదాన్ యజ్ఞ బోర్డు రద్దు

'భూదాన్ యజ్ఞ బోర్డును రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్టబద్ధమేనని హైకోర్టు తీర్పు చెప్పింది. 2015, మే 13న జారీ చేసిన జీవో 59 సమర్ధనీయమేనని పేర్కొంది.చట్టంలోని నిబంధనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సింగిల్ జడ్జి తీర్పు చెప్పారనీ, అందులో జోక్యం చేసుకునేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. అప్పీల్ పిటిషన్లను కొట్టివేసింది. బోర్డు రద్దును ప్రశ్నించే చట్టపరమైన హక్కు బోర్డు చైర్మెన్ సభ్యులకు లేదని చీఫ్‌జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. బోర్డు చైర్మెన్‌గా, సభ్యులుగా చేసిన వాళ్లు అప్పీల్ దాఖలు చేశారనీ, వారిపై బోర్డుకు చెందిన భూముల అన్యాక్రాంతం వ్యవహారంపై క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయని గుర్తు చేసింది. రాష్ట్ర విభజన తర్వాత భూదాన్ ట్రస్ట్ బోర్డును రద్దు చేయడాన్ని గత బోర్డు చైర్మెన్ రాజేందర్‌రెడ్డి, సభ్యులు సవాల్ చేస్తే దానిని 2017, జనవరి 6న సింగిల్ జడ్జి కొట్టేశారు. దీనిపై వారు అప్పీల్ దాఖలు చేయగా సీజే బెంచ్ ఇప్పుడు కొట్టేసింది. సింగిల్ జడ్జి తీర్పులో జోక్యానికి ఆస్కారం లేదని వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్ భూదాన్ అండ్ గ్రామదాన్ చట్టం 1965 ప్రకారం 2012, డిసెంబర్‌లో ఏపీ భూదాన్ యజ్ఞ బోర్డు చైర్మెన్‌గా జి.రాజేందర్‌రెడ్డి, సభ్యుడిగా సుబ్రహ్మణ్యం ఇతరులు నియమితుల య్యారు. ఈ మేరకు ఉమ్మడి ఏపీలో జీవో వెలువడింది. తెలంగాణ ఏర్పడ్డాక 2014లో బోర్డు కార్యకలాపాలు చూసేందుకు రెవెన్యూ ముఖ్య కార్యదర్శిని నియమిస్తూ జీవో వెలువరించింది. ఆ జీవోను రద్దు చేస్తూ 2015లో ఉత్తర్వులు జారీ చేసింది. తర్వాత బోర్డును ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ప్రభుత్వం బోర్డు చైర్మెన్ ఇతరులకు షోకాజ్ నోటీసు ఇచ్చి ఆ తర్వాత బోర్డును రద్దు చేసింది. ఈ చర్యను సింగిల్ జడ్జి గతంలో, ఇప్పుడు డివిజన్ బెంచ్ సమర్థించింది. రాజేందర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం అప్పీళ్లను డిస్మిస్ చేసింది.

క్రికెట్ లీగ్‌మ్యాచ్‌లు నిర్వహించొద్దన్న హైకోర్టు

క్రికెట్ లీగ్ నిర్వహణకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ రాసిన లేఖ ఆధారంగా క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించరాదని హైకోర్టు మధ్యంతర స్టే ఆదేశాలు జారీ చేసింది. ఆటగాళ్ల ఎంపిక నిమిత్తం లీగ్ మ్యాచ్‌లను నిర్వహించేందుకు హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ రాసిన లేఖను హైదరాబాద్ చార్మినార్ క్రికెట్ క్లబ్ సవాలు చేసింది. దీనిని విచారించిన జస్టిస్ నగేష్ భీమపాక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. లేఖ ఆధారంగా లీగ్ మ్యాచ్‌లను నిర్వహించరాదని హెచ్‌సీఏను ఆదేశించారు. విచారణను సెప్టెంబర్ 5కి వాయిదా వేశారు.

ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఐఎస్ఓ 9001-2015 గుర్తింపు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కళాశాలకు ఐఎస్ఓ 9001-2015 గుర్తింపు దక్కింది. ఈ మేరకు గురువారం ఆ సంస్థ ప్రతినిధి శివయ్య గుర్తింపు పత్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండోసారి కూడా ఐఎస్ఓ గుర్తింపు తమ కళాశాలకు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో అందిస్తున్న నాణ్యమైన విద్యా ప్రమాణాలు, భద్రత సామర్థ్యం, గ్రీన్ ఎన్విరాన్‌మెంట్, అన్ని స్థాయిల ఉద్యోగుల కృషి వల్ల ఇంతటి గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ శంకర్, డాక్టర్ పద్మావతి, ఏడీ డాక్టర్ శ్రీధర్‌చారి, మాజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టక్యుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో నిరాటంకంగా సేవలు

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో రోగుల సంరక్షణ సేవలు నిరాటకంగా కొనసాగుతున్నాయని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆస్పత్రుల పనితీరుకు ఆటంకం కలగకుండా పారదర్శకంగా బదిలీలు చేపట్టడంతో ఇది సాధ్యమైందని చెప్పారు. ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జీవో నెంబర్ 80 ప్రకారం సూపర్ స్పెషాలిటీ సేవలను పరిగణనలోకి తీసుకుని స్పెషాలిటీ డాక్టర్లకు మినహాయింపు ఇచ్చినట్టు తెలిపారు. ఉస్మానియా ఆస్పత్రులో డాక్టర్లు, జూనియర్ రెసిడెంట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, నర్సింగ్ ఆఫీసర్లు గతేడాది 2,123 మంది ఉండగా ఈ ఏడాది 2,385 మంది ఉన్నారని తెలిపారు.

27, 28 తేదీల్లో పీజీఈసెట్ వెబ్‌ఆప్షన్ల నమోదు

- సవరణ షెడ్యూల్ విడుదల
- ఫార్మసీ కాలేజీలకు పీసీఐ ఆమోదం ఆలస్యమే కారణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ/ఎంటెక్‌తోపాటు ఎంఫార్మసీ, ఎంఆర్క్, ఫార్మా-డీ(పీబీ) కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల నిర్వహించిన పీజీఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో మార్పులు జరిగాయి. ఈ మేరకు పీజీఈసెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు సవరణ షెడ్యూల్‌ను గురువారం విడుదల చేశారు. ఫార్మసీ కాలేజీలకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఆమోదం ఆలస్యం కావడం వల్లే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సవరించామని పేర్కొన్నారు. ఈనెల 24 వరకు ధ్రువపత్రాల పరిశీలన ఆన్‌లైన్‌లో కొనసాగుతుందని తెలిపారు. ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల (ఎన్‌సీసీ, సీఏపీ, వికలాంగులు, స్పోర్ట్స్)కు ఈనెల ఒకటి నుంచి మూడో తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టామని వివరించారు. ఈనెల 25న అర్హులైన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈనెల 27,28 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. 29న ఆప్షన్ల సవరణకు అవకాశముందని పేర్కొన్నారు.

అమెరికాలో శాంతియుత అధికార మార్పిడి జరిగేనా?

విశ్వాసం లేదన్న బైడెన్



అమెరికా : డెమోక్రాట్స్ లేదా రిపబ్లికన్స్‌లలో ఎవరు గెలిచినా నవంబర్ అధ్యక్ష ఎన్నికల తర్వాత 2025 జనవరిలో అధికారం శాంతియుతంగా బదిలీ అవుతుందనే నమ్మకం తనకు లేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నాడు. జూలైలో అధ్యక్ష ఎన్నిక రేసు నుంచి తప్పుకున్న తర్వాత బైడెన్ బుధవారం సీబీఎస్ న్యూస్‌కి ఇచ్చిన తన మొదటి ఇంటర్వ్యూలో ఈ ప్రకటన చేశాడు. శాంతియుతంగా అధికారమార్పిడి జరుగుతుందని భావిస్తున్నారా అనే విలేకరి ప్రశ్నకు ఆయన ఇలా సమాధానం ఇచ్చాడు: "ట్రంప్ గెలిచినా, ఓడినా నాకు అస్సలు నమ్మకం లేదు" అని ఆయన బదులిచ్చాడు. "రక్తపాతం" గురించి ట్రంప్ గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశాడు.

రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మార్చిలో జరిగిన ఓహియో ర్యాలీలో ప్రచారంలో ఉన్నప్పుడు చేసిన ప్రసంగాన్ని బైడెన్ అప్రస్తావించాడు. "బ్లడ్ బాత్" అనే పదం అమెరికా మీడియాలో వివాదానికి కారణమైంది. అనేక మీడియా సంస్థలు ట్రంప్‌ను సందర్భోచితంగా ఉటంకించాయి. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి ఆ తరువాత అతను ఈ పదాన్ని ఉపయోగించినప్పుడు చైనీస్ పోటీ అమెరికన్ ఆటోమోటివ్ తయారీ పరిశ్రమకు ఎదురయ్యే నష్టాలను సూచిస్తున్నట్లు పేర్కొన్నాడు. తాను ఎన్నికల్లో గెలిస్తే చైనీస్ కార్లపై వికలాంగ సుంకాలు విధిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఓడిపోతే అమెరికా ఆటోమోటివ్ పరిశ్రమకు "రక్తపాతం" అని హెచ్చరించాడు. ట్రంప్‌పై హత్యాప్రయత్నం విఫలమైన తర్వాత గత నెలలో బైడెన్ "మా రాజకీయాల్లో ఉష్ణోగ్రతను తగ్గించాల్సిన అవసరం ఉంది" అని అన్నాడు.

ప్రపంచ గమనం

రాబోయే రోజుల్లో హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై దాడి చేయవచ్చు

సీఎన్ఎన్





ఇరాన్ చేయకముందే హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై స్వతంత్రంగా దాడి చేయవచ్చని సీఎన్ఎన్ రాసింది. లెబనాన్ స్థావరంగా వున్న ఇస్లామిస్ట్ ఉద్యమం ఇరాన్‌లో సీనియర్ నాయకులను చంపిన తర్వాత ఇజ్రాయెల్ పైన పగ తీర్చుకుంటామని హిజ్బుల్లా పదేపదే ప్రకటిస్తోంది. హిజ్బుల్లా తన ప్రణాళికలో ఇరాన్ కంటే వేగంగా కదులుతోంది. రాబోయే రోజుల్లో ఇజ్రాయెల్‌పై దాడి చేయవచ్చని తనకు అందుతున్న సమాచారం ఆధారంగా సీఎన్ఎన్ పేర్కొంది. అదే సమయంలో ఇరాన్ ఎలా స్పందించాలో ఇంకా కసరత్తు చేస్తున్నట్టు కనిపిస్తోందని సీఎన్ఎన్ పేర్కొంది.


లెబనీస్ రాజధాని బీరూట్‌పై జరిగిన దాడిలో హిజ్బుల్లా టాప్ మిలిటరీ కమాండర్ ఫుయాద్ షక్ర్‌ను చంపినట్టు జూలై చివరలో ఇజ్రాయెల్ తెలిపింది. గత వారం టెహ్రాన్‌లో హమాస్ రాజకీయ నాయకుడు ఇస్మాయిల్ హనియెహ్ హత్య వెనుక ఇజ్రాయెల్ ఉందని భావిస్తున్నారు. హనీయా మరణానికి ఇజ్రాయెల్ బాధ్యత వహించలేదు కానీ పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ నాయకత్వాన్ని నిర్మూలిస్తామని గతంలో బెదిరించింది. వాషింగ్టన్ పోస్టు కథనం ప్రకారం ఇజ్రాయెల్ హమాస్ చీఫ్‌ను చంపినట్టు అమెరికాకు తెలియజేసింది. ఉత్తరాన ఇజ్రాయెల్ కు లెబనాన్ పొరుగు దేశం కావడం వల్ల హిజ్బుల్లా ఎటువంటి నోటీసు లేకుండా దాడి చేయగలదని సీఎన్ఎన్ ఊహం దాని ప్రతీకారంలో భాగంగా ఇజ్రాయెల్ పౌరులకు హాని చేస్తే, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రతిస్పందన అసమానంగా ఉంటుందని పశ్చిమ జెరూసలేం హెచ్చరించిందని ఇజ్రాయెల్ అధికారులను ఉటంకిస్తూ ఆక్సియోస్ బుధవారం రిపోర్ట్ చేసింది. ఒక పొలిటికో వార్తా సంస్థ నివేదిక ప్రకారం, ఇరాన్ ఇజ్రాయెల్‌పై పెద్ద ఎత్తున దాడి చేయడంపై పునరాలోచనలో ఉండవచ్చు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగే ప్రమాదాన్ని ఎత్తిచూపుతూ టెహ్రాన్‌ను బహుముఖ దాడి నుంచి నిరుత్సాహ పరిచేందుకు బైడెన్ ప్రభుత్వం దౌత్య మార్గాల ద్వారా ప్రయత్నిస్తోందని సీనియర్ అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ పొలిటికో గురువారం రాసింది. ఇరాన్ సోమవారం ఇజ్రాయెల్‌పై దాడి చేస్తుందని గతంలో అనుకున్నారు.

ఇస్మాయిల్ హనియెహ్ హత్యను రష్యా తీవ్రంగా ఖండించింది. అతని మరణం హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ చర్చలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని హెచ్చరించింది. ఈ ప్రాంతంలో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని ప్రకటించింది. ఏప్రిల్‌లో, ఇరాన్ సిరియాలోని తన కాన్సులేట్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌పై వందల కొద్దీ క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. అనేక క్షిపణులు తమ లక్ష్యాలను చేరుకోవటం వల్ల ఇజ్రాయెల్ మిలిటరీ ఇన్‌స్టాలేషన్‌లకు నష్టం జరిగింది.

అక్టోబరు 7న యూదు రాజ్యంపై హమాస్ ఆకస్మిక దాడిని ప్రారంభించిన తర్వాత ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. దీనికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్ గాజాలో దాడిని ప్రారంభించింది. అలా జరిగిన దాడిలో గాజా సర్వనాశనం అయింది. అలా అప్పటి నుంచి ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇప్పటివరకు 40,000 మందికి పైగా పాలస్తీనియన్లు, 1,400 ఇజ్రాయిలీలు హతులయ్యారు.

తొమ్మిదో'సారీ' వడ్డీ రేట్లు యథాతథం

- అధిక ధరల ఎఫెక్ట్
- 2024-25లో జీడీపీ 7.2 శాతం : ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి
- ద్రవ్య పరపతి సమీక్షా వివరాలు వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో అధిక ధరలు నెలకొన్న నేపథ్యంలో హెచ్చు వడ్డీ రేట్లను కొనసాగించాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరోమారు నిర్ణయించింది. దీంతో హెచ్చు వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశించిన రుణ గ్రహీతలకు మళ్లీ నిరాశనే మిగిలింది. వరుసగా తొమ్మిదో సారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. గతంలో 2023 ఫిబ్రవరిలో చివరిసారి రెపో రేటును మార్చింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బీఐ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ గురువారంతో ముగిసింది. అనంతరం ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడుతూ.. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక రేట్లను యధాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపిసి సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఓటు వేశారన్నారు. మిగితా ఇద్దరు సభ్యులు 0.25 శాతం తగ్గించాలని కోరారు. 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య రిజర్వు బ్యాంక్ వరుసగా వడ్డీ రేట్లను పెంచింది. ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ఆశించిన ప్రతీ సారి వారికి భంగపాటే జరుగుతోంది. గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపిన మరిన్ని వివరాలు..

అసమతుల్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విస్తరణ అసమతుల్యంగా ఉంది. కొన్ని కేంద్ర బ్యాంకులు ఇంకా కఠిన విధానాలను కొనసాగిస్తున్నాయి. పెరుగుతున్న అప్పులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రధాన సవాల్‌గా మారాయి. బ్యాంకులు, కార్పొరేట్ల బ్యాలెన్స్ షీట్లు ఆరోగ్యకరంగా ఉన్నాయి. పెట్టుబడి అవకాశాలు ఆశాజనకంగానే ఉన్నాయి. ఆగస్టు రెండు నాటికి భారత విదేశీ మారక నిల్వలు 675 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి.

బ్యాంక్‌ల్లో తగ్గుతున్న డిపాజిట్లు


బ్యాంక్‌ల్లో డిపాజిట్లు తగ్గుతున్నాయని ఆర్‌బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుతున్నాయి. దీంతో బ్యాంకులు రుణ డిమాండ్‌ను అందుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కుటుంబాల పొదుపు, డిపాజిట్లను ఆకర్షించడంపై బ్యాంకులు దృష్టి సారించాలి. వ్యక్తిగత రుణాల జారీలో భారీగా పెరుగుదల చోటు చేసుకుంటుంది. దీన్ని జాగ్రత్తగా పర్యవేక్షించాలి. బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు కొన్నిసార్లు టాపప్ రుణాలు, బంగారంపై అప్పులు ఇవ్వడంలో నిబంధనలను పాటించడం లేదు. దీనిపై విత్త సంస్థలు దృష్టి సారించాలి. యుపిఐ ద్వారా పన్ను చెల్లింపులకు ప్రస్తుతం ఉన్న పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం చెక్కుల క్లియరెన్సుకు ప్రస్తుతం ఒక్కటి, రెండు రోజులు పడుతోంది. దీన్ని కొన్ని గంటలకు తగ్గించాలనుకుంటున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

ఇతర ప్రధానాంశాలు..

ద్రవ్యోల్బణం పోకడలు, ఆహార ద్రవ్యోల్బణం ఆందోళనలపై చర్చలు జరిగాయి. స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ (ఎస్‌డీఎఫ్) రేటు 6.25 శాతంగా కొనసాగింపు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ జిడిపి 7.2 శాతం పెరగొచ్చని అంచనా. ద్రవ్యోల్బణం 4.5 శాతం నమోదయ్యే అవకాశాలున్నాయి. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమైనా ఆశించిన వర్షపాతం నమోదవుతుంది. దాంతో ఆహార ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంటుంది. యూపీఐ ద్వారా చేసే పన్ను చెల్లింపుల పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు ఆర్‌బీఐ పెంచింది. ఏప్రిల్ - మేలో స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం. జూన్‌లో మళ్లీ పెరిగింది. ఆహార పదార్థాల ధరలు పెరగడమే దీనికి కారణమని ఆర్‌బీఐ పేర్కొంది.

త్వరలో జన్మభూమి-2

- టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశంలో చంద్రబాబు



అమరావతి : రాష్ట్రంలో త్వరలో జన్మభూమి -2 కార్యక్రమాన్ని ప్రారంభించాలని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చంద్రబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని మరలా నిర్వహించాల్సిఉందని చెప్పారు. అప్పట్లో ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. నాడు చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికీ కనిపిస్తున్నాయని వివరించారు. ప్రజలందరి సహకారంతో జన్మభూమి-2 కింద అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సకాలంలో వర్షాలు పడి రిజర్వాయర్లు నిండటం శుభపరిణామం అని, దీంతో వ్యవసాయ అనుకూల వాతావరణం ఏర్పడిందని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. ఈ నెల 15 నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. నీతి ఆయోగ్ సహకారంతో రాష్ట్రాభివృద్ధికి సమగ్రప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. అమరావతి నిర్మాణానికి, పోలవరం పూర్తిచేయడానికి, వెనుకబడ్డ ఎనిమిది జిల్లాల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం వెంటనే అంగీకరించడం శుభపరిణామన్నారు. పోలవరం డయాంఫ్రంవాల్ మూడుచోట్ల దెబ్బతిన్నదని, దీనిపై ఏం చేయాలనేదానిపై కేంద్ర నిర్ణయం తీసుకుంటుం దన్నారు. నిబద్ధతతో కష్టపడిన పనిచేసిన వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. సిఫార్సులతో సంబంధం లేకుండా పనిచేసిన వారిని గుర్తించి దశలవారీగా భర్తీ చేస్తామ న్నారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్ష్యాలు తారుతారు చేసిన్నట్లే మదనపల్లెలో భూ కుంభకోణాలకు సంబంధించిన సాక్షాలను కూడా తారుమారు చేసేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వైసిపి అంటేనే నేరస్తులు, అరాచకవాదులని వ్యాఖ్యానించారు..

అర్జీల పరిష్కారానికి యంత్రాంగం

ప్రజావేదిక, ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి యంత్రాంగం ఏర్పాటు చేయాలని పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని పార్టీ రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసయాదవ్, పొలిట్ బ్యూరోసభ్యులు కాల్వ శ్రీనివాసులు వెల్లడించారు. సమావేశ నిర్ణయాలను మీడియాకు వారు వివరించారు.

బోర్డులో ముస్లిమేతరులు

జిల్లా కలెక్టర్ దే తుది నిర్ణయం వక్ఫ్ బిల్లులో సవరణలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లులో ప్రభుత్వం పలు సవరణలను ప్రతిపాదించింది. క్లుప్తంగా చెప్పాలంటే వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులను నిర్వహించే అధికారాన్ని పరిమితం చేయడం, మరింత ప్రభుత్వ నియంత్రణకు వీలు కల్పించడం ఈ బిల్లు లక్ష్యం. ఏదైనా వక్ఫ్ ఆస్తికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని, తద్వారా ఆస్తిని మదింపు చేయవచ్చని బిల్లులో ప్రతిపాదించారు. ఈ చట్టం అమల్లోకి రాకముందు లేదా తర్వాత వక్ఫ్ ఆస్తిగా గుర్తించిన లేదా ప్రకటించిన ప్రభుత్వ ఆస్తులను వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదని పేర్కొంది. ఒక ప్రాపర్టీ వక్ఫ్ ఆస్తినా?, లేక ప్రభుత్వ భూమినా? అనేది జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారని, ఆయన నిర్ణయమే అంతిమమని బిల్లులో ప్రతిపాదించారు. కలెక్టర్ నిర్ణయం తీసుకున్న తర్వాత రెవెన్యూ రికార్డుల్లో అవసరమైన మార్పులు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించవచ్చు. కలెక్టర్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించే వరకు ఆ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదని బిల్లులో పేర్కొన్నారు. అలాగే వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర వ్యక్తులు ఉంటారు. ఇప్పటి వరకు అది లేదు.

వక్ఫ్ బోర్డు నిర్ణయంతో వివాదం తలెత్తితే ఇకపై సంబంధిత హైకోర్టుల్లో అప్పీల్ చేసుకోవచ్చు. అంతేతప్ప స్థానిక కోర్టులకు పరిధిలో లేదు. దీంతో హైకోర్టు వరకు వెళ్లడం సామాన్యులకు చాలా కష్టం అవుతోంది. ప్రస్తుతం, ఒక ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించడానికి పెద్దగా నిబంధనలు లేవు. ఆ ప్రాపర్టీ అసలు డిక్లరేషన్ అనుమానాస్పదంగా లేదా వివాదాస్పదంగా ఉన్నప్పటికీ. ఇస్లామిక్ చట్టం ప్రకారం, డాక్యుమెంటేషన్ (వక్ఫ్ నామా) ప్రామాణికంగా మారే వరకు, ఒక ఆస్తిని వక్ఫ్‌గా నిర్ధారించవచ్చు. ఈ బిల్లు అటువంటి నిబంధనలను తొలగించడానికి ప్రయత్నిస్తుంది. అందువల్ల చెల్లుబాటయ్యే వక్ఫ్ నామా లేనప్పుడు వక్ఫ్ ఆస్తిని అనుమానాస్పద లేదా వివాదాస్పద ఆస్తిగా పరిగణించవచ్చు. జిల్లా కలెక్టర్ తుది నిర్ణయం తీసుకునే వరకు ఈ ఆస్తిని



ఉపయోగించడానికి వీల్లేదు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నియమించిన ఆడిటర్ లేదా ఆ ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏ అధికారైనా ఏ సమయంలోనైనా వక్ఫ్ ఆడిట్‌ను పరిశీలించే అధికారాలు ఉంటాయని ప్రతిపాదిత బిల్లులో పేర్కొన్నారు. అలాగే, కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర బోర్డుల్లో మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని బిల్లులో ప్రతిపాదించారు.

వక్ఫ్ ప్రాపర్టీ అంటే ఏమిటి?

ముస్లింలు తమ దేవుని పేరుపై ధార్మిక ప్రయోజనాల కోసం అంకితం చేసిన చరాస్తులు, లేదా స్థిరాస్తులను వక్ఫ్ ఆస్తులు అంటారు. డాక్యుమెంటేషన్ ప్రారంభం కాకముందు నుంచే ఈ విధానం ఉనికిలో ఉంది. అందువల్ల చాలాకాలంగా వక్ఫ్ ప్రయోజనాల కోసం వాడుకలో ఉన్న ఆస్తులను కూడా వక్ఫ్ ప్రాపర్టీలుగా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తి ధార్మిక ప్రయోజనాల కోసం ఉండవచ్చు లేదా ఒక వ్యక్తి వారసులకు ప్రయోజనం చేకూర్చడానికి ప్రయివేట్‌గా కూడా ఉండవచ్చు. వక్ఫ్ ఆస్తిని ట్రాన్స్‌ఫర్ చేయడం కుదరదు. ఇది దేవుని పేరుపై శాశ్వతంగా ఉంటుంది. వక్ఫ్ నుంచి వచ్చే ఆదాయం సాధారణంగా విద్యా సంస్థలు, శ్మశాన వాటికలు, మసీదులు, షెల్టర్ హోమ్‌ల నిర్వహణకు ఉపయోగిస్తారు. ఇది పెద్ద సంఖ్యలో ముస్లింలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

వక్ఫ్ బోర్డు అంటే..?

వక్ఫ్ బోర్డు అనేది వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు నామినేటెడ్ సభ్యులతో కూడిన చట్టబద్ధమైన సంస్థ. బోర్డు ప్రతి ఆస్తికి ఒక కస్టోడియన్‌ను నియమిస్తుంది. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని ఉద్దేశిత ప్రయోజనాలకు ఉపయోగించేలా చూసుకుంటుంది. 1964లో స్థాపించబడిన సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (సీడబ్ల్యూసీ) భారతదేశం అంతటా రాష్ట్ర స్థాయి వక్ఫ్ బోర్డులను పర్యవేక్షిస్తుంది. సలహాలు, సూచనలు అందిస్తుంది. అలాగే, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, వక్ఫ్ బోర్డులకు ఆస్తుల నిర్వహణపై సలహాలిస్తుంది. రాష్ట్ర స్థాయి బోర్డులు తమ పనితీరు, ముఖ్యంగా ఆర్థిక పనితీరు, సర్వే, రెవెన్యూ రికార్డులు, వక్ఫ్ ఆస్తుల ఆక్రమణ, వార్షిక, ఆడిట్ నివేదికలు మొదలైన వాటిపై సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌కు సమాచారం అందించాలని వక్ఫ్ చట్టం 1954లోని సెక్షన్ 9(4) ఆదేశించింది.

1995లో కొత్త చట్టం

వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించి 1995లో కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకు వచ్చారు. తరువాత, ఈ చట్టాన్ని 2013లో సవరించారు. ఈ చట్టం ప్రకారం.. ఒక ఆస్తిని 'వక్ఫ్ ప్రాపర్టీ'గా గుర్తించే అధికారాన్ని వక్ఫ్ బోర్డుకు కల్పించారు. ఒక ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించవచ్చా అనే వివాదం తలెత్తినప్పుడు, 1995 చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం అటువంటి విషయంలో ట్రిబ్యునల్ నిర్ణయమే అంతిమంగా ఉంటుంది.

నిధుల్లేక అభివృద్ధికి దూరంగా గ్రామాలు

మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిధుల్లేక గ్రామ పంచాయతీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. వాస్తవాలు చెబుతుంటే పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారని ఆరోపించారు. ఎనిమిది నెలలుగా గ్రామాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయనీ, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ సైతం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఉపాధిహామీ, హెల్త్ మిషన్ వంటి పథకాలకు కేంద్రం నుంచి వచ్చిన రూ. 2,100 కోట్లు, 15 ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా దారి మళ్ళించింది అబద్ధమా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వకపోగా, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా, సమస్యలపై నిలదీస్తున్న ప్రతిపక్షాల గొంతునొక్కాలని చూస్తున్నదని ఆరోపించారు. సర్కార్ మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

వినేశ్ ఫోగట్ అనర్హతపై ప్రతిపక్షాలు వాకౌట్

అలిగి రాజ్యసభ చైర్మెన్ వాకౌట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఒలింపిక్స్‌లో వినేశ్ ఫోగట్ అనర్హత అంశాన్ని లేవనెత్తడానికి రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ అనుమతించకపోవడంతో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. అలాగే ప్రతిపక్షాలపై అలిగి రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ వాకౌట్ చేశారు. పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లర్ వినేశ్ ఫోగట్‌ను అనర్హురాలిగా ప్రకటించిన అంశంలో రాజకీయ కుట్ర ఉన్నదని, దానిపై చర్చ చేపట్టాలని గురువారం రాజ్యసభలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ప్రతిపక్ష సభ్యులను ఓదార్చే క్రమంలో చైర్మెన్ జగదీప్ కొంత అసహనానికి గురయ్యారు. ఆ సమయంలో ఆయన తన చైర్ నుంచి లేచి.. సభ్యులకు దండం పెట్టి, సభ నుంచి వాకౌట్ అయ్యారు. సాధారణంగా ప్రతిపక్షాలు వాకౌట్ చేస్తుంటే, చైర్‌లో కూర్చొనే చైర్మెన్ జగదీప్.. గురువారం విన్నూత రీతిలో ప్రతిపక్ష సభ్యులపై తన ఆక్రోశాన్ని చూపించారు. కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ నవ్వుతున్న తీరును తప్పుబట్టారు. మీ ప్రవర్తన నాకు తెలుసన్నారు. చైర్ పట్ల గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తనను కాదు.. చైర్‌పర్సన్ పోస్టును ఛాలెంజ్ చేస్తున్నారని, చైర్‌లో కూర్చున్న వ్యక్తి సమర్థుడు కాడన్న ఉద్దేశంతో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్నట్టు చైర్మెన్ ధన్కర్ ఆరోపించారు. జైరాం రమేష్ వైపు చూస్తూ.. ఇప్పుడు తనకు ఆప్షన్ లేదని, ఈ రోజు జరుగుతున్న పరిణామాలను గమనిస్తుంటే, ఇక్కడ కూర్చునే పొజిషన్‌లో తాను లేనట్లు అనిపిస్తోందని జగదీప్ తెలిపారు. ఆ తరువాత లేచి నిలబడ్డ ఆయన, చేతులు జోడించి దండం పెట్టి, సభ నుంచి వాకౌట్ చేశారు. మళ్లీ కాసేపయ్యాక వచ్చిన ధన్కర్.. సభలో వాతావరణం ఆమోదయోగ్యంగా లేదన్నారు. తనకు తాను ఆత్మపరిశీలన చేసుకున్నానని, ఆ తరువాతే ఫ్లోర్ లీడర్ల భేటీకి పిలుపునిచ్చినట్లు చెప్పారు. అయితే ఫోగట్‌పై వేటు పడడానికి కారణం ఏంటో తెలియాలని ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ "దేశం మొత్తం వినేష్ ఫోగట్‌కు అండగా నిలుస్తోంది. దురదృష్టవశాత్తూ దీనిని అధికార, ప్రతిపక్షాల మధ్య విభజిస్తున్నారు" అని అన్నారు.

ఉల్లి ధరల పెరుగుదలపై ఆందోళన

దేశంలో ఉల్లి, కూరగాయల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వివిధ పార్టీలకు చెందిన ప్రతిపక్ష ఎంపీలు గురువారం పార్లమెంటు వెలుపల నిరసన చేపట్టారు. ఉల్లిపాయల దండలు మెడలో వేసుకుని వినూత్న నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉల్లిధర తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ 'ప్రభుత్వం మద్దతు ధరపై చట్టపరమైన హామీ ఇవ్వడం పెద్ద సమస్య. మరోవైపు పార్లమెంటులో క్రీడాకారుల(అథ్లెట్లు)పై చేసిన ఖర్చుల లెక్కలు చెప్పేటప్పుడు మాత్రం ప్రభుత్వం సిగ్గుపడదు. కానీ ప్రధానమంత్రి, క్యాబినెట్ మంత్రు ల కోసం పన్ను చెల్లింపుదారుల డబ్బు ఎంత ఖర్చవుతుందో ప్రభుత్వం వివరించాలి' అని ఆయన అన్నారు. శివసేన (ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ 'రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ వారి ఆదాయం సంగతి పక్కనబెడితే, వారు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మహారాష్ట్రలో ఉల్లి రైతులు తమ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి అనుమతించకుండా, గుజరాత్ రైతులకు అనుమతిస్తారు. అందుకే మేము నిరసన తెలుపుతున్నాం' అని అన్నారు.

అల్లర్లను నియంత్రించడానికిఅన్ని చర్యలు

- బ్రిటన్ ప్రధాని

సోలిహుల్ : ముస్లింలు, వలసదారులను లక్ష్యంగా చేసుకుని దేశంలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న అల్లర్లను నియంత్రించడానికి ఏ అవకాశాన్ని వదులుకోమని, అల్లర్లను నియంత్రించడానికి అన్ని చర్యలూ తీసుకుంటామని బ్రిటన్ ప్రధానమంత్రి కైర్ స్టార్మర్ గురువారం స్పష్టం చేశారు. ఇంగ్లండ్‌లోని సోలిహుల్ పట్టణంలోని ఒక మసీదును ప్రధానమంత్రి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. దాడులకు పాల్పడ్డవారిని ఉపేక్షించమని చెప్పారు. కాగా, జూలై 29న ఇంగ్లండ్‌లోని సౌత్‌పోర్ట్‌లో ఒక కత్తిదాడిలో ముగ్గురు యువతులు మరణించిన తరువాత దేశంలో వరుస అల్లర్లు ప్రారంభమయ్యాయి. దాడికి పాల్పడింది ఒక ముస్లిం యువకుడని ఒక నకిలీ వార్త ఈ అల్లర్లకు కారణమయింది. అయితే ప్రజలు ఐక్యంగా ఉండి ఈ అల్లర్లను అడ్డుకున్నారని లండన్ మెట్రోపాలిటన్ పోలీస్ కమిషనర్ మార్క్ రౌలీ తెలిపారు. పోలీసు శక్తి, వివిధ కమ్యూనిటీల మధ్య ఐక్యతే సమస్యలను ఓడించిందని తాను భావిస్తున్నట్లు రౌలీ చెప్పారు.

ప్రజాస్వామ్యం పునరుద్ధరిస్తే

హసీనా తిరిగి వస్తారు : సాజీబ్

దాకా : బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడితే తన తల్లి హసీనా తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తారని ఆమె కుమారుడు సాజీబ్ వజీద్ జోయ్ తెలిపారు. అయితే ఒకవేళ వచ్చినా రాజకీయాల నుండి రిటైరవుతారా?లేక క్రియాశీలంగా పనిచేస్తారా? అనేది ఇంకా నిర్ణయం కాలేదన్నారు. బంగ్లాదేశంలో ప్రస్తుతం సాగుతున్న అనిశ్చితికి పాక్ ఐఎస్ఐ ఆజ్యం పోస్తోందని ఆయన విమర్శించారు. తన తల్లికి రక్షణ కల్పించిన భారత్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడి, తాజాగాఎన్నికలు నిర్వహించినప్పుడు తాత్కాలిక ప్రభుత్వం అందుకు అనుకూలమైన వాతావరణం సృష్టించగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు. తన దేశంలో నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే హృదయం ద్రవిస్తోందని హసీనా కుమార్తె సైమా వజీద్ వ్యాఖ్యానించారు. ఈ కష్ట కాలంలో అమ్మను ఇలా చూడలేకపోతున్నానని అన్నారు.

అవామీ లీగ్ నేతల నిర్బంధం

అవామీ లీగ్‌కి చెందిన ఇద్దరు నేతలు దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా సరిహద్దు బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. బుధవారం ఉదయం వీరు భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (బిజిబి) బలగాలు పట్టుకున్నాయి.

మూడు రోజుల్లో 232 మంది మృతి

ఈ నెల 5న హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత జరిగిన హింస, అల్లర్లలో 232 మంది మరణించారని మీడియా నివేదిక పేర్కొంది. దీంతో ఇప్పటివరకు బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న నిరసనలు, ఆందోళనల్లో మరణించిన వారి సంఖ్య 560కి చేరింది. దొంగలు, దోపిడీదారులు





రెచ్చిపోతుండడంతో యువత బృందాలుగా ఏర్పడి వీధుల్లో గస్తీ తిరుగుతున్నారు.

బంగ్లా దేశీయులు సరిహద్దు పొడవునా వేచివున్నారు : బిఎస్ఎఫ్

వందలాదిమంది బంగ్లాదేశ్ జాతీయులు భారత్ సరిహద్దు పొడవునా వేచి వున్నారని, వారిలో ఎక్కువమంది హిందువులేనని బిఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అమిత్ కుమార్ త్యాగి తెలిపారు. అవకాశం లభిస్తే సరిహద్దులు దాటి దేశంలోకి రావాలనుకుంటున్నారని అన్నారు.

సరిహద్దు వాణిజ్య కార్యకలాపాలను ఆపేసిన మేఘాలయ

బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షుభిత పరిస్థితుల నేపథ్యంలో ఆ దేశంతో గల అంతర్జాతీయ సరిహద్దు పొడవునా గల ట్రేడింగ్ పోస్ట్‌ల కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు మేఘాలయ ప్రభుత్వం తెలిపింది. బంగ్లా జాతీయులు, నిషిద్ధ మిలిటెంట్ గ్రూపులు, స్మగ్లర్లు సరిహద్దులు దాటే అవకాశం వుందని, ఇతర అనధికార కార్యకలాపాలు జరగవచ్చని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో సరిహద్దు భద్రతా బలగాలు, రాష్ట్ర పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

సామాజిక కార్యకర్త నుండి ప్రభుత్వ సారధిగా...

సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థికవేత్త అయిన మహ్మద్ యూనస్ 1940లో చిట్టగాంగ్‌లో జన్మించారు. ఆయన చిట్టగాంగ్ యూనివర్శిటీలో ఎకానమీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. మైక్రో ఫైనాన్స్ బ్యాంక్ ద్వారా లక్షలాదిమంది ప్రజలను పేదరికం నుండి బయటపడవేసేందుకు కృషి చేశారు. దీనిపైనే 2006లో ఆయన నోబెల్ శాంతి బహుమతిని, అనేక ప్రతిష్టాత్మక అవార్డులను పొందారు.

రాష్ట్రానికి సరిపడా

కందిపప్పు కేటాయించండి

- రూ.1,187 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయండి
- పీఎంయూవై కింద 60 లక్షల దీపం కనెక్షన్లను మార్చండి : కేంద్ర మంత్రులకు ఏపీ మంత్రి నాదెండ్ల వినతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రానికి సరిపడా కందిపప్పు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. ఈ మేరకు గురువారం కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కలిశారు. ఈ మేరకు ఆయన వివిధ అంశాలపై కేంద్ర మంత్రులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రానికి కందిపప్పు కేటాయింపులు చేయాలని కోరినట్టు తెలిపారు. ఏపీలో ప్రస్తుతం ఉన్న ఎన్ఎఫ్ఎస్ఏ కవరేజీ కాకుండా లబ్ధిదారుల కవరేజీని మరింత పెంచాలని కోరినట్టు చెప్పారు. రాష్ట్రంలో మరో ఎనిమిది ప్రెస్ రిపోర్టింగ్ కేంద్రాలను పెంచేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ధరల స్థిరీకరణకు రూ.532 కోట్ల నిధులను కేటాయించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన రూ.1,187 కోట్ల పెండింగ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో 11 సిలో గోడౌన్ల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తరువాత ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఈ అంశాలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని మంత్రి మనోహర్ తెలిపారు. ఏపిలో ప్రస్తుతం ఉన్న 60 లక్షల దీపం కనెక్షన్లను పీఎంయూవై పథకం కింద వచ్చే విధంగా మార్చాలని కేంద్ర పెట్రోలియం మంత్రిని కోరినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు రాసిన లేఖను కేంద్రమంత్రికి అందజేశానని అన్నారు. ఈ అంశాన్ని పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని మంత్రి మనోహర్ పేర్కొన్నారు.

గాజాలో పాఠశాలలపై దాడులు

- 15 మంది మృతి,30 మందికి గాయాలు



గాజా : పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం గాజాలోని రెండు పాఠశాలలపై ఇజ్రాయిల్ చేసిన బాంబుదాడుల్లో 15 మంది మరణించారు. 30 మందికిపైగా గాయపడ్డారు. అల్-జహ్రా పాఠశాల, అబ్దెల్ ఫతాహ్ హమౌద్ పాఠశాలలపై ఈ దాడులు జరిగినట్లు గాజా అధికారులు తెలిపారు. ఈ దాడి గురించి గాజా పౌర రక్షణ శాఖ అధికార ప్రతినిధి మహమౌద్ బసల్ మాట్లాడుతూ మృతులంతా చిన్నారులు, మహిళలే అని చెప్పారు. ఇజ్రాయిల్ సైన్యం ఆరోపిస్తున్నట్లుగా ఒక సాయుధుడు కూడా ఈ దాడుల్లో మరణించలేదని చెప్పారు. గాజాలో ఒక్క సురక్షిత ప్రాంతం కూడా లేదని సందేశం ఇవ్వడమే ఇజ్రాయిల్ లక్ష్యమని విమర్శించారు.

20 వరకూ కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీకు సంబంధించి సిబిఐ అరెస్టు చేసిన కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు జ్యూడిషియల్ కస్టడీని ఈ నెల 20 వరకూ రోస్ అవెన్యూ కోర్టు గురువారం పొడిగించింది. తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు ప్రవేశపెట్టారు. కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని పొడిగించాలని సిబిఐ కోర్టుకు విజ్ఞప్తి చేసింది. సిబిఐ ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఈ నెల 20 వరకూ కేజ్రీవాల్ జ్యూడిషియల్ కస్టడిని పొడిగించారు. ఈ కేసులో సిబిఐ ఇప్పటికే జులై 29న కేజ్రీవాల్‌పై ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సిబిఐ జూన్ 26న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఇడి మార్చిలో కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. ఈ కేసులో జూలై 12న సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే సిబిఐ కేసు, అరెస్టు కారణంగా కేజ్రీవాల్ ఇప్పటికీ తీహార్ జైలులో ఉన్నారు.

అలాగే, మరోవైపు కేజ్రీవాల్‌కు మనీలాండరింగ్ కేసులో బెయిల్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ హైకోర్టులో ఇడి పిటిషన్ వేసింది. ఈ విచారణను సెప్టెంబరు 5కి హైకోర్టు వాయిదా వేసింది.అయితే బుధవారం విచారణలో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను మరోసారి అరెస్టు చేస్తారా అని ఇడిని ఢిల్లీ హైకోర్టు బుధవారం ప్రశ్నించింది. 'నాకు అంతా అయోమయంగా ఉంది. మీరు ఏమి చేయాలనుకుంటున్నారు? మీరు మళ్లీ కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తారా?' అని విచారణలో జస్టిస్ నీనా బన్సల్ ప్రశ్నించింది.